
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 16, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు





# విద్యా సంస్థలంటే.. జీవన వ్యవస్థ

## రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త సెప్టెంబర్ 15
విద్యా సంస్థలంటే కేవలం ఇటుకలు ,నిర్మాణాలు కాదని, దార్శనికత, విలువలు శ్రేష్ఠత కోసం నిరంతర ప్రయత్నాల ద్వారా రూపొందించబడిన జీవన వ్యవస్థ అని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం లో ఉన్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ నాల్గవ వార్షికోత్సవానికి అధ్యక్షత వహించారు అనంతరం రాష్ట్ర గవర్నర్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన నాలుగవ స్నాతకోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇండోర్ స్టేడియం వద్ద మొక్కలు నాటారు. అనంతరం 22 మందికి పీహెచ్ డి అవార్డులను, 57 మందికి గోల్డ్ మెడల్స్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఛాన్స్లర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ విద్యారంగం,

2 లో..



2 లో..


# బస్తా కోసం.. కుస్తీ



ప్రభాతవార్త, నడిగూడెం ,(సూర్యాపేట)

వానాకాలం సీజన్లో రైతులు అదునులో వరి నాట్లు వేశారు. వర్షాలు బాగా పడడంతో ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు, బావులు నిండాయి. భూగర్భ నీటిమట్టం పెరిగింది. సాగర్ ఎడమ కాలువ నీరు కూడా ఈ వానాకాలం సీజన్ కు ముందుగానే విడుదల చేశారు. రైతులు అనుకున్న సమయంలో వరి నాట్లు వేశారు. ఆశించిన స్థాయిలో పంట దిగుబడి వస్తుందని ఎంతో సంతోషపడ్డారు. ఈ సంవత్సరం రెండు పంటలు పుష్కలంగా పండుతాయి అని అధిక దిగుబడి సాధించవచ్చని అనుకున్నారు. కానీ ఒకవైపు వాతావరణంలో మార్పు మరోవైపు యూరియా కొరత కారణంగా వరి పైర్లు ఎర్ర బారాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

- ఎర్రబారుతున్న వరి పైర్లు
- వాతావరణంలో మార్పే కారణమంటున్న అధికారులు
- అదునులో యూరియా చల్లకే సమస్య అంటున్న రైతులు
- యూరియా కోసం కొనసాగుతున్న ఆందోళనలు
- పోలీస్ పహారాలో యూరియా పంపిణీ



2వ పేజీలో..

- అర్ధాకలితో అలమటిస్తున్న చిరుద్యోగులు
- అవుట్ సోర్సింగ్ సిబ్బందికి ఆగిన 5 నెలల వేతనాలు
- రోడ్డున పడుతున్న బాధితుల కుటుంబాలు
- ఆదర్శ పాఠశాలలో పేరుకుపోయిన రూ.1.24 కోట్ల బకాయి వేతనాలు

# వేతనాలందక.. వేతలు

భువనగిరి, ప్రభాతవార్త:
వేతనాల కోసం వెతికే దుస్థితి.. అర్థ ఆకలితో అలమటించే కుటుంబాలు.. ఇది ప్రస్తుతం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అవుట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న చిరు ఉద్యోగుల వాస్తవ పరిస్థితి.గత ఐదు నెలలుగా వేతనాలు అందక సతమతమవుతున్న వీరు, ఒకపక్క ప్రతిరోజూ విధులు నిర్వర్తించాల్సి ఉండగా, మరోపక్క ఇంట్లో చిల్లిగవ్వ లేక కుటుంబాలను పోషించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెక్క ఆడితే డొక్కాడని స్థితి వీరి గృహాల్లో తారసపడుతోంది.వైద్య సేవల్లో ఆగిపోయిన

అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు

# మానుకోవాలి

నల్గొండ టౌన్ సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానంలో భాగంగా

ప్రీ ప్రైమరీ అంగన్వాడీలకే ఇవ్వాలి
మంత్రి క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా



2వ పేజీలో..

# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

కలెక్టర్ ఎం. హనుమంతరావు

భువనగిరి ,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త
ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు .సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన



2వ పేజీలో..

# విద్యా సంస్థలంటే జీవన వ్యవస్థ

## (మొదటి పేజీ తరువాయి..)

పరిశోధన, ఆవిష్కరణలు మరియు సేవా కార్యకలాపాలలో అద్భుతమైన పురోగతి సాధిస్తున్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం గ్రామీణ వాతావరణంలో ఉంటూ తెలంగాణ అంతటా గ్రామాల నుండి ఎక్కువ మంది విద్యార్థులను ఆకర్షిస్తున్నదని అన్నారు. చాలామంది మొదటి తరం అభ్యాసకులు, వారు సహజమైన ప్రతిబంధకాలతో ఇక్కడికి వచ్చి అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని అయినప్పటికీ, మహాత్మా గాంధీ విశ్వవిద్యాల యం వారికి ఎదగడానికి ఒక పోషణ వేదికను నిరంతరం అందిస్తున్నదన్నారు. అడ్డంకులను అధిగమించి, బాధ్యతాయుతమైన, ఉత్పాదక మరియు విజయవంతమైన పౌరులుగా తమను తాము మార్చుకుంటున్నారని తెలిపారు. విద్యార్థుల హాజరును బలోపేతం చేయడం, హాస్టల్ మరియు క్యాంపస్ సౌకర్యాలను మెరుగుపరచడం, సమ్మిళిత అభ్యాస వాతావరణాన్ని పెంపొందించడంపై మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం విశ్వవిద్యాలయం చూపుతున్న దృష్టి లోతైన ప్రశంసలకు ,గ్రామీణ యువతను ఉద్ధరించడంలో మరియు సమా జంలో అర్థవంతమైన భాగస్వామ్యం కోసం వారిని సిద్ధం చేయడంలో యూనివర్సిటీ పాత్ర నిజంగా ప్రశంసనీయమని కొనియాడారు. ఒక దశాబ్దానికి పైగా, మహాత్మా గాంధీ విశ్వవిద్యాల యం జాతి నిర్మాణానికి గణనీయంగా దోహదపడిన గ్రాడ్యుయేట్లను తయారు చేస్తున్నదని, విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయి విద్యా సంస్థగా తీర్చిదిద్దడంలో బలమైన పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌లను పెంపొందించడం కొనసాగించాలని మరియు వారి మద్దతును ఉపయోగించుకోవాలని అన్నారు. న్యాక్ అక్రెడిటేషన్ గుర్తింపులు యునివర్సిటీకి గౌరవాన్ని తీసుకురావడమే కాకుండా సంస్థ పెరుగుతున్న ప్రభావాన్ని కూడా ప్రతిబింబిస్తాయని అన్నారు. దేశ పురోగతి దాని గొప్ప వనరు దాని మానవ ప్రతిభ యొక్క స్థిరమైన ఉపయోగంపై ఆధారపడి ఉంటుందని పరిశోధన, అభివృద్ధి మరియు ఆవిష్కరణలు దీనికి కీలకమని అన్నారు. కోవిడ్19 మహమ్మారి సవాలుతో కూడిన సమయంలో, ముఖ్యంగా వ్యాక్సిన్ అభివృద్ధి మరియు ప్రపంచ ఆరోగ్య మద్దతులో భారతదేశం సాధించిన విజయాలు మన బలాన్ని ప్రదర్శించాయని, ప్రస్తుతం భారతదేశం బహుళ రంగాలలో రాణిస్తోందని, గ్రామీణ ప్రాంతాలతో సహా విశ్వవిద్యాలయాలు యువ మనస్సులను సృజనాత్మకత మరియు ఆవిష్కరణలతో పెంపొందిస్తాయి కాబట్టి ఇటువంటి విజయాలు సాధ్యమవుతాయని చెప్పారు. భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి ఐదు ట్రిలియన్ డాలర్ల మైలురాయి వైపు క్రమంగా ముందుకు సాగుతోందని త్వరలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిం చడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అభివృద్ధి సమాజంలోని ప్రతి వర్గానికి చేరినప్పుడే ఈ పెరుగుదల అర్థవంతంగా ఉంటుందని, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వంటి విశ్వవిద్యాల యాలు సమ్మిళిత వృద్ధికి కీలకంగా మారుతుందని, గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో భారతదేశం ర్యాంక్ 2015లో 81వ స్థానంలో ఉండగా ఇటీవలి సంవత్సరాలలో 39వ స్థానానికి మెరుగుపడిందని గమనించడం సంతోషంగా ఉందని, ఈ పురోగతి పెరుగుతున్న ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను ప్రతిబింబిస్తు ందన్నారు. ఈ విశ్వవిద్యాలయం వంటి సంస్థలు విద్యార్థులను కొత్త సాంకేతికతలకు, ముఖ్యంగా పరిశ్రమలు, విద్య మరియు ఉపాధిని పునర్నిర్మించడానికి సిద్ధంగా ఉన్న కృత్రిమ మేధస్సుకు సిద్ధం చేయాలని కోరారు. డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం చెప్పినట్లుగా: "కలలు కనండి, కలలు ఆలోచనలుగా రూపాంతరం చెందుతాయి మరియు ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయన్నారు."ప్రతి ఒక్కరు వీటిని పాటించాలని సూచించారు.

హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ బిఎస్ మూర్తి మాట్లాడుతూ దేశంలోని ప్రతి విశ్వవిద్యాలయం పరిశోధనలను ప్రోత్సహించాలని ఇంజనీరింగ్ విభాగంలో చేయూతనివ్వాలని అన్నారు ప్రతి విద్యార్థి చదివే సబ్జెక్టులో డిగ్రీ తనకి ఇష్టమైన అంశంలో సైతం మరో డిగ్రీ సాధించాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని అన్నారు. ఇంజనీరింగ్ విద్య విద్యార్థులను ఉత్పాదకతవైపు అభివృద్ధి చేయడమే కాకుండా దేశ అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు నీకోసం మీరు పని చేయకుండా ప్రజల కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యా లయం ఉపకులపతి ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ అల్వాల రవి మాట్లాడారు. గవర్నర్ ఏ డి సి భవాని ప్రసాద్, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి దేవసేన, యూనివర్సిటీ అధ్యాపక బృందం, తదితరులు, ఈ కార్యక్రమానికి హాజరు కాగా, నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తదితరులు ఉన్నారు.

# వేతనాలందక వెతలు

## (మొదటి పేజీ తరువాయి..)

ఆశలు..గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్యసేవలు అందించాలనే బృహత్ లక్ష్యంతో 15 ఏళ్ల క్రితం ప్రారంభమైన 108 అంబులెన్స్ వ్యవస్థకు అప్పటి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది .ఇందులో అనేకమంది యువకులకు ఉపాధి అవకాశాలు లభించాయి. కానీ పాలకులు మారిన కొద్దీ ఈ చిరుద్యోగుల దయనీయంగా మారింది .వేతనాలు ఆలస్యమవడం, కాంట్రాక్టర్లపై ఆధారపడాల్సి రావడం వల్ల జీవనోపాధి గండికొట్టింది. 2008లో ప్రారంభమైన 104 అంబులెన్స్ వ్యవస్థకు పూరుడుపోసుకున్నప్పటికీ 13 ఏళ్ల తర్వాత 2021లో వ్యవస్థను రద్దు చేశారు ఇందులో పని చేసే సిబ్బందిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సర్దుబాటు చేశారు. ఇలా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 104 అంబులెన్స్ వ్యవస్థలో పనిచేసే సుమారుగా 157 మందిని పిహెచ్ సి ల్లో సర్దుబాటు చేశారు. అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 32 మంది ఔట్సోర్సింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ వ్యవస్థలో ఒక ఫార్మాసిస్టు ,లాబ్ టెక్నీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ,డ్రైవర్, వాచ్మెన్ తో పాటు ప్రతి 14 వాహనంలో ఐదుగురు చొప్పున సిబ్బందిని నియమించింది. ఆదర్శ పాఠశాలల్లోనూ ఇదే గతి..ప్రతిష్టాత్మకంగా ఏర్పాటైన ఆదర్శ పాఠశాలల్లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఆధారంగా పనిచేస్తున్న నిరుద్యోగులు కూడాఇదేసమస్యనుఎదుర్కొంటున్నారు. ఐదు నెలలుగా వేతనాలు రాకపోవడంతో పాఠశాలల భద్రతా సిబ్బంది, వంట కార్మికులు, ఇతర సహాయక సిబ్బంది బకాయిలతో అలమటిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 33 ఆదర్శ పాఠశాలలు ఉండగా వాటి పరిధిలో పొరుగు సేవల్లో 132 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో నల్గొండ జిల్లాలో 17 ఆదర్శ పాఠశాలలో 68 మంది, సూర్యాపేట జిల్లాలో 9 ఆదర్శ పాఠశాలలో 36 మంది ,యాదాద్రి భువనగిరి జిల్లాలో 7 ఆదర్శ పాఠశాలలో 28 మంది సిబ్బంది పొరుగు సేవల్లో విధులు నిర్వహిస్తున్నారు గత 6 మాసాలకు సంబంధించిన సుమారుగా ఒక కోటి 24 లక్షల 70 వేల రూపాయల వేతనాలు ఔట్సోర్సింగ్ సిబ్బంది కి చెల్లింపులు జరగాల్సి ఉన్నట్లు తెలుస్తుంది. కుటుంబాల పరిస్థితి దయనీయమేరోజూ పనిచేస్తేనే పూట గడిచే పరిస్థితిలో ఉన్న కుటుంబాలు వేతనాలు అందక అప్పులపాలు అవుతున్నారు.

మాసం చివర్లోనైనా కొద్దిపాటి వేతనం వస్తుందని భావించి ఉద్యోగాల్లో చేరిన నిరుపేదలు ఇప్పుడు వేతనం రాకపోతే పనిచేసేది ఎందుకు అన్న స్థితికి చేరుకున్నారు. అనారోగ్యానికి మందులు కొనలేని పరిస్థితి, పిల్లల చదువుల ఖర్చులు భరించలేక చదువు మానిపించే స్థాయికి చేరిన కుటుంబాలు ఉన్నాయి. ప్రభుత్వం స్పందించాలన్న డిమాండ్‌పనివేళలో చెమటోడ్చి, వేతనం కోసం తలుపులు తట్టుకోవాల్సి రావడం మాకు అవమానం" అని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే బకాయి వేతనాలను విడుదల చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా నియమిత వేతన చెల్లింపులకు శాశ్వత విధానం తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే సేవలో ఉన్న 108 ఉద్యోగులకైనా, పేద పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దే ఆదర్శ పాఠశాలల సిబ్బందికైనా వేతనాలు అందకపోవడం పాలకుల నిరక్ష్యానికి నిదర్శనం అని స్థానికంగా చర్చనీయాంశమవుతోంది.

# అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలి

## (మొదటి పేజీ తరువాయి..)

ప్రీ ప్రైమరీ స్కూలును ప్రవేశపెట్టి అంగన్వాడీ వ్యవస్థను పరోక్షంగా నిర్వీర్యం చేసే కుట్రను తిప్పి కొట్టాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి.. డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడీ టీచర్స్ !! హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ పెద్ద గడియారం సెంటర్లో మంత్రి క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ.. ప్రీ ప్రైమరీ, పి.ఎం.శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించాలని, బోధనా బాధ్యత అంగన్వాడీ ఉద్యోగులకు కల్పించాలని, ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేస్తూ ఒకే ఆన్లైన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, 5 జి నెట్వర్క్ కలిగిన మొబైల్ ఫోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మానిఫెస్టో లో పెట్టిన అంగన్వాడీల వేతనం 18 వేలు, పి.ఎఫ్.అమలు చేయాలని, ఐసిడిఎస్ మంత్రి హామీ ప్రకారం 24 రోజుల సమ్మె కాలం వేతనాలు ఇవ్వాలని, రిటైర్మెంట్ జి ఓ 8 ను సవరించి పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ తక్షణమే అమలు చేయాలని కోరారు 3 నెలల పీఆర్సీ, మినీ టీచర్స్ కు 11 నెలల ఏరియర్స్ చెల్లించాలని విజ్ఞప్తి చేశారు రిటైర్మెంట్ అయిన వాళ్ళకు 10 నెలల సిబిఈ బకాయిలు వెంటనే చెల్లించాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. అంగన్వాడీ వ్యవస్థను పరోక్షంగా నిర్వీర్యం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. అంగన్వాడి లా సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అందులో భాగంగా సెప్టెంబర్ 25 న చలో సెక్రటేరియట్ జరుగుతుందని ఎన్ని నిర్బంధాలు ఎదురైనా హైదరాబాద్ కు వెళ్లాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 8 న రాష్ట్ర వ్యాప్త సమ్మె, జిల్లా కేంద్రాలలో 5 కిలోమీటర్లు పాదయాత్రలు చేయాలని, 17 నుండి ఫోన్లు అధికారులకు ఇచ్చేసి రిజిస్టర్స్ లో రాస్తూ ఆన్లైన్ సమ్మె నిర్వహించాలని రాష్ట్ర కమిటి నిర్ణయించినదాని అంగన్వాడీలంతా ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పొడిసెట్టి నాగమణి కార్యదర్శి బొందు పార్వతి, వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి త్రి, భువనగిరి జిల్లా కార్యదర్శి రమ, ఉపాధ్యక్షులు మణెమ్మ వివిధ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు సునంద, సైదమ్మ, ఫాతిమా, సరితా, స్వప్న, స్వరాజ్యం, సముద్రమ్మ, సుభాషిని, సునంద, ఎల్లమ్మ, జానమ్మ, సంధ్య, సిఐటియు నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, అవుట రవీందర్, లకపాక రాజు పాల్గొన్నారు.

# బస్తా కోసం కుస్తీ

## (మొదటి పేజీ తరువాయి..)

పంట దిగుబడి తగ్గుతుందని పెట్టిన పెట్టుబడి చూడని పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సాగర్ ఎడమ కాలువ పరిధిలో తొమ్మిది లక్షలకు పైగా ఎకరాలలో వివిధ పంటలు సాగు చేశారు. సూర్యాపేట జిల్లాలో 4 లక్షల పైగా ఎకరాలలో వరి సాగు చేశారు. ప్రస్తుతం వరి పైరులు ఎర్రబారుతున్నాయని రైతులు అంటున్నారు. అధిక వర్షాలు కురవడం ఆ తర్వాత విపరీతమైన ఎండలు, ఉక్కపోతతో వాతావరణంలో మార్పు రావడంతోనే వరి పైర్లు ఎర్రబారుతున్నాయని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు. మరోవైపు యూరియా అదునులో చల్లకపోవడం వల్లనే సమస్య ఏర్పడిందని రైతులు పేర్కొంటున్నారు. నాట్లు వేసిన తర్వాత రెండుసార్లు వానాకాలం సీజన్లో రైతులు యూరియా చల్లుతారు. నాట్లు వేసిన నెల రోజులకు ఒకసారి, చిరు పొట్ట దశలో ఉన్నప్పుడు మరోసారి యూరియా చల్లుతారు. సరిపడా సరఫరా కాకపోవడంతోనే యూరియా చల్లగా వరి పైరులన్నీ ఎర్రబారుతున్నాయని రైతులు అంటున్నారు. కొన్నిచోట్ల తీవ్రమైన యూరియా కొరత కారణంగా వరి పైర్లకు సకాలంలో చల్లగా ఎదుగుదల తగ్గింది. ఆ తర్వాత ఎర్రబారుతున్నాయి. కొన్నిచోట్ల పరిస్థితి అదుపులోనే ఉంది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 109 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు ఉన్నాయి. ప్రతిరోజు కొన్నిచోట్ల రైతులు యూరియా కోసం ఆందోళనలు చేస్తున్నారు. రాస్తారోకోలు నిర్వహిస్తున్నారు. ఉదయం నుండే సహకార సంఘాల ముందు క్యూ కడుతున్నారు. లోడు వచ్చిన రెండు గంటల్లోపే అయిపోతుంది.

తిరిగి మరల యూరియా లోడ్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. పోలీస్ బందోబస్తు నడుమ యూరియా సరఫరా చేస్తున్నారు. ఒకవైపు లైసెన్స్ డీలర్ల వద్ద మరోవైపు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల నుండి వచ్చిన యూరియా వచ్చినట్లు రైతులు తీసుకెళుతున్నారు. ఎందుకు కొరత ఏర్పడుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. అధికారులు రైతులకు సరఫరా చేసే విషయంలో కొన్ని లోపాలు చోటు చేసుకున్నట్లు తెలుస్తుంది. అధికారులు టోకెన్లు ఇచ్చిన రైతులకు మాత్రమే యూరియా ఇస్తున్నారు. ఇక్కడే కొంత పొరపాటు జరుగుతుండడంతో యూరియా కొరత సమస్య ఏర్పడుతుందని అర్థమవుతుంది. ఈ విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉంటే సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలుస్తుంది. ఒక బస్తా యూరియా కోసం పొద్దస్తమానం కుస్తీ పడుతున్నారు. గంటల తరబడి క్యూలో నిలబడి తీసుకుంటున్నారు. ప్రతిరోజు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పలు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ముందు, ఆగ్రో సెంటర్ల ముందు రైతులు ఆందోళనలు చేస్తున్నారు. సోమవారము సూర్యాపేట జిల్లాలోని మోతే మండలం మామిళ్లగూడెం వద్ద ప్రధాన రహదారిపై యూరియా కోసం రైతులు రాస్తారోకో చేశారు. వాహనాల రాకపోకలకు అంతరాయము ఏర్పడింది.

పోలీస్ శాఖ అధికారులు రైతులకు నచ్చజెప్పి ఆందోళన విరమింప చేశారు. అదేవిధంగా నూతనకల్ మండలం సూర్యాపేట, దంతాలపల్లి ప్రధాన రహదారిపై యూరియా కోసం రైతులు రాస్తారోకో చేశారు. నినాదాలు చేశారు. సరిపడా యూరియా అందించాలని ఆందోళనకు దిగారు. సంబంధిత శాఖ అధికారులు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి ఆందోళన విరమింప చేశారు. ఈ రకంగా ప్రతిరోజు ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. బస్తా యూరియా వచ్చిన చాలు అంటూ రైతులు గంటలు తరబడి క్యూలో నిలబడుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో యూరియా కొరత నివారణకు అధికారులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ సమస్యలు మాత్రం తగ్గడం లేదు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో, నల్గొండ జిల్లాలోని 33 మండలాల్లో, యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాల్లో ప్రతిరోజు పలు మండలాల్లో ఆందోళనలో మిన్నంటుతున్నాయి. ఎక్కడ కూడా సాగునీటి సమస్య లేదు.

ఎడమ కాలువ నీరు పుష్కలంగా వస్తుంది. చెరువులన్నీ జలకలను సంతరించుకున్నాయి. బావులు నిండాయి. భూగర్భ నీటిమట్టం పెరిగింది. కానీ వాతావరణంలో మార్పు, యూరియా కొరత కారణంగా వరి పొలాలు ఎర్రబారుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. అధిక వర్షపాతం నమోదైనప్పటికీ ఎండలు తీవ్రంగానే ఉన్నాయి. ఉక్కపోతతో జనం అల్లాడుతు న్నారు. ఈ క్రమంలో వాతావరణము మార్పు చెంది వరి పైర్లు ఎర్రబారేందుకు మరో కారణం అవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం రైతులకు ఏదో ఒక ప్రతిభంధకం ఏర్పడడంతో ఆశించిన దిగుబడి సాధించలేకపోతున్నారు. పరిస్థితులన్నీ మొదటి నుంచి అనుకూలంగా ఉండి తీరా పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాలు, తుఫానులు రావడంతో పంట దెబ్బతిని ఆశించిన దిగుబడి రాక గిట్టుబాటు ధర లభించక రైతులు నష్టపోతున్నారు. తిరిగి కోల్కొనేందుకు సమయం పడుతుంది. ఈ సంవత్సరం వానాకాలంలో మాత్రం పరిస్థితులన్నీ అనుకూలంగా ఉన్నప్పటికీ ఒకవైపు వాతావరణంలో మార్పు మరోవైపు యూరియా కొరత రైతులను వెంటాడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రైతులకు సరిపడా యూరియా తెప్పించేందుకు సర్వశక్తులు వడ్డుతుంది. అయినప్పటికీ సమస్య మాత్రం జటిలంగానే ఉన్నట్లు జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ఏది ఏమైనాప్పటికీ సరిపడా యూరియా రైతులకు అందించాలని పలు పార్టీల నాయకులు కోరుతున్నారు.

# ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

దరఖాస్తులను సంబంధిత అధికారుల సమక్షంలో స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కార నిమిత్తం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 54 అర్జీల ను ప్రజల నుంచి కలెక్టర్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ భాస్కర్ రావు కుడా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా సమయానికి పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖలో 41, జిల్లా పరిషత్ లో 4, మున్సిపాలిటీ లో 3, రోడ్లు భవనాలలో 2, జిల్లా శిశు సంక్షేమ శాఖ లో 1, సర్వే ల్యాండ్ శాఖ లో 1, లీడ్ బ్యాంక్ లో 1, హౌసింగ్ శాఖ లో 1 చొప్పున అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీ.డి విజయసింగ్ పాల్గొన్నారు.

# దొంగగా మారిన గ్రామపంచాయతీ వర్కర్

### అప్పులు తీర్చలేక దొంగతనాలకు అలవాటు పడి సొంత గ్రామంలో పలు ఇళ్లల్లో చోరీలు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు

**అనంతగిరి సెప్టెంబర్ 15 ప్రభాత వార్త:** ఖానాపురం గ్రామంలో పలు ఇండ్లల్లో చోరీలకు పాల్పడిన వ్యక్తిని ఎట్టకేలకు పోలీసులు సోమవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.అతని నుంచి వెండి ఆభరణాలు,బంగారం స్వాధీనం చేసుకున్నారు.కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి,రూరల్ సీఐ లింగా ప్రతాప్,ఎస్సై నవీన్ కుమార్ తో కలిసి సోమవారం విలేకరులకు కేసు వివరాలు వెల్లడించారు.మండల పరిధిలోని ఖానపురం గ్రామానికి చెందిన బండ్ల భాస్కర్ గ్రామ పంచాయితీ వర్కర్ గా పని చేస్తున్నాడు.ఇటీవల తల్లితండ్రులు మరణించడం తోపాటు కుటుంబ పోషణ భారమై అప్పుల ఉబిలో కూరుకుపోయాడు.కుటుంబ పోషణ, ఈఎంఐకు డబ్బులు సరిపోక నేర ప్రవృత్తికి తెరలేపాడు.రోజువారి గ్రామపంచాయతీ వర్కర్ గా పని చేస్తూనే ఇళ్లల్లో ఎవరు లేని సమయాల్లో చోరీలకు పాల్పడ్డాడు.ఈ క్రమంలో గత 18 నెలల క్రితం ఓ ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డాడు తిరిగి మూడు నెలల క్రితం వరుసగా గ్రామంలోని నాలుగు ఇండ్లల్లో దొంగతనాలకు పాల్పడ్డాడు.దొంగతనం చేసిన బంగారు ఆభరణాలలో కొంత కోదాడ పట్టణంలో గల ఎస్బిఎఫ్సి గోల్డ్ ఫైనాన్స్ లో తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులు తన ఖర్చులకు వాడుకున్నాడు.తన వద్ద మిగిలిన దొంగ బంగారాన్ని సోమవారం తిరిగి తాకట్టు పెడదామని కోదాడకు వెళ్లే క్రమంలో ఖానాపురం గ్రామంలో గల రామాలయం ముందు నిలబడి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులను చూసి పారిపోతుండగా పోలీస్ వారికి అనుమానం వచ్చి పోలీసులు అతని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు భాస్కర్ వద్దనుండి 30.94 గ్రాముల బంగారు ఆభరణాలను,180.06 గ్రాముల వెండి ఆభరణాలను అదేవిధంగా ఎస్బిఎఫ్సి గోల్డ్ ఫైనాన్స్ లో పెట్టిన 28.21 గ్రాముల బంగారు ఆభరణాలను,నిందితుడి మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు.18 నెలల క్రితం ఓ ఇంట్లో దొంగతనం చేసిన రూ.3వేలు నగదు మినహా నాలుగు ఇండ్లలో దొంగతనానికి గురైన బంగారం,వెండి ఆభరణాలను, ఆభరణాలు సుమారు రూ.6,18,000వేలు ఉంటుందన్నారు. దొంగను పట్టుకోవడంలో రూరల్ సీఐ ప్రతాప్ లింగం ఆధ్వర్యంలో అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్,సిబ్బంది మాదాసు రామారావు, ఏ.నిరంజన్,పి.ఏడు కొండలు,సి.హెచ్. నరసింహరావు చాకచక్యంగా వ్యవహరించడం పట్ల ఆయన అభినందన తెలుపుతూ త్వరలో రివార్డులను ప్రకటిస్తామని తెలిపారు.

## మాజీ సర్పంచ్ ఎరుకల జానయ్య గౌడ్ సతీమణి దుర్గమ్మకు ఘన నివాళులు


కట్టంగూర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త,



మండల కేంద్రానికి చెందిన దివంగత మాజీ సర్పంచ్ ఎరుకల జానయ్య గౌడ్ సతీమణి ఎరుకల దుర్గమ్మ ఇటీవల మరణించిన విషయం విధితమే. సోమవారం జరిగిన దశదినకర్మల్లో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ తోపాటు పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులైన యర్కల రవిగౌడ్ (టీచర్), యర్కల శ్రీనివాస్ గౌడ్, అటవీశాఖ (డీఎఫ్ఓ) అధికారిలను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, మాజీ ఎంపీపీ రెడ్డిపెల్లి వెంకటమ్మ సాగర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, హైకోర్టు న్యాయవాది డాక్టర్ శేరి ఛత్రపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింగ్ దుర్గయ్య గౌడ్, కానుగు లింగయ్య, నరసింహ, జానయ్య, సతీష్, రాజశేఖర్, గిరి, యూసుఫ్, మహేష్, నాగరాజు, అంతటి శ్రీను, నోముల వెంకటేశ్వర్లు, రాచకొండ యాదయ్య, పోగుల అంజయ్య పాల్గొన్నారు.

## ఆర్టీఐ మండల అధ్యక్షులుగా రమేష్ నాయక్

### నియామక పత్రం అందించిన రాష్ట్ర అధ్యక్షులు రాజునాయక్



**డిండి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త,** సమాచార హక్కు ప్రచార్ సమితి (ఆర్టిఐ) డిండి మండల అధ్యక్షు లుగా ఇస్లావత్ రమేష్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర అధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ సమాచారం హక్కు ప్రచార్ సమితి (ఆర్టిఐ) విభాగంలో నాపై నమ్మకంతో మండల అధ్యక్షులుగా నియమించినందుకు ధన్యవాదములు తెలిపారు. రాష్ట్ర, జిల్లా కమిటీల సూచన మేరకు పని చేయనున్నట్లు తెలిపారు. సమాచార చట్టంపై అందరికి అవగాహనా కల్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సరికొండ జనార్దన్ రాజ్, కొండ్రంపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రవాణా పట్టుబడిన లారీ ధాన్యం అక్రమ రవాణా ...

### కేసు నమోదు

**గరిడేపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గరిడేపల్లి ఆదివారం అక్రమంగా ధాన్యం రవాణా చేస్తుండగా గరిడేపల్లి పోలీసులు పట్టుకున్నారు. లారీలో తరలిస్తున్న ధాన్యం వివరాలను పోలీసులు అడిగి తెలుసుకున్నారు విషయం సివిల్ సప్లై అధికారులకు పోలీసులు సమాచారం అందించారు. సివిల్ సప్లై అధికారులు గరిడేపల్లి కి చేరుకుని లారీలో ఉన్న ధాన్యం బస్తాలు పరిశీలించారు వాటిలో ప్రభుత్వ సంచులలో ధాన్యాన్ని కొల్హాపూర్ నుంచి ఆంధ్ర ప్రదేశ్ లోని మండపేటకు తరలిస్తున్నట్టుగా గుర్తించి పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. అక్రమ ధాన్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ చలి కంటి నరేష్ తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్

**ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 15** ఈరోజు కేతపల్లి మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయ వేడుకను మండల విద్యాధికారి ఆకవరం రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గుప్తా మంజుల మాధవ రెడ్డి, ఉత్తమ ఉపాధ్యాయు లందరిని సన్మానించి, వారిని ఉద్దేశించి మాట్లాడుతూ మండలం లోని ప్రభుత్వ పాఠశాలను విద్యార్థుల సంఖ్యనీ పెంచి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. అన్ని వృత్తులలో కెల్లాఉపాధ్యాయుడి చాలా గొప్పదని కొనియాడారు. అందరూ తమ వంతుగా విద్యార్థులలో నైపుణ్యం పెంపొందించేలా కృషి చేయాలని, డ్రగ్స్ మీద విద్యార్థులలో అవగాహన కల్పిస్తూ వాటికి దూరంగా ఉండేలా ప్రోత్సహించాలని కోరారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ ఉమాదేవి, కేతేపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వంటేపాక రఘు, గెజిటెడ్ ఉపాధ్యాయులు ముషం వెంకటేశ్వర్లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మమత, ఓసి గురుకుల ప్రిన్సిపాల్ సుధాకర్, వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పి విజయసాగర్, యాకూబ్ అలీ, శంకరయ్య, కోటయ్య, ఉపాధ్యాయులు ఎమ్మార్సీ సిబ్బంది, హరికుమార్, సిఆర్పి మల్లయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి.. ఆర్థిక సాయం అందజేసి

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన ఏర్పుల అంజమ్మ ఇటీవల మృతి చెందగా సోమవారం ఆమె నివాసంలో నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహా గౌడ్ పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా అంజమ్మ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చీమల వీరేశం, టేకుల అంజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కాటం సత్తయ్య, అంతటి శోభావెంకటేష్, నాయకులు మేడబోయిన సత్తయ్య, దేశబోయిన మల్లేష్, అంశల శ్రవణ్ కుమార్, గోలి నరేష్, ఉంగరాల పటేల్, మారగోని అశోక్, ఏర్పుల రామలింగయ్య, తాటికొండ రాజు, గోలి సురేష్, గోలి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.




## పోక్సో కేసులో నిందితుడికి 21 ఏళ్ల జైలు

### నల్గొండ పోక్సో న్యాయస్థానం సంచలన తీర్పు!!

### నిందితుడికి 21ఏళ్ల కారాగార శిక్ష, 30వేలు జరిమానా!!

### బాలికకు రూ.10 లక్షల పరిహారం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** ఎనిమిదేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడు దోమల రాములుకు 21 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.30 వేల జరిమానా విధిస్తూ నల్గొండ జిల్లా పోక్సో కోర్టు న్యాయమూర్తి రోజా రమణి సోమవారం తీర్పు చెప్పారు. పరిహారం కింద బాలికకు రూ.10 లక్షలు చెల్లించా లంటూ న్యాయమూర్తి తన తీర్పులో ఆదేశించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు కేసు వివరాలు ఇలా ఉన్నాయి.. నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన దోమల రాములు 2018 ఫిబ్రవరి 1న మద్యం మత్తులో ఆగ్రామంలోని ఓ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించాడు. ఇంట్లో ఒంటరిగా ఉండి టీవీ చూస్తున్న ఎనిమిదేళ్ల బాలికను బెదిరించి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని బాలిక తన తల్లిదండ్రులకు చెప్పగా తండ్రి ఫిబ్రవరి 11న చిట్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రాములుపై పోక్సో కేసు నమోదు చేసి కె. భాస్కర్ రెడ్డి, డి. సైదాబాబు, కె. పాండురంగారెడ్డి దర్యాప్తు చేపట్టి న్యాయస్థానంలో నేరారోపణ పత్రాన్ని దాఖలు చేశారు. ఈకేసు ఎనిమిదేళ్లుగా నల్గొండ జిల్లా పోక్సో న్యాయస్థానంలో విచారణ కొనసాగింది. సుదీర్ఘ విచారణ అనంతరం 2025 సెప్టెంబర్ 15న (నేడు సోమవారం) నేరం రుజువు కావడంతో న్యాయస్థానం నిందితుడికి పైవిధంగా శిక్ష విధించింది. ప్రాసిక్యూషన్ తరఫున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్ వాదించారు. న్యాయ సలహాదారుగా భరోసా కేంద్రం లీగల్ ఆఫీసర్ మామిడి కల్పన వ్యవహరించారు.

## కృష్ణా నదిలో పడి మహిళ మృతి

చింతలపాలెం (ప్రభాత వార్త) సెప్టెంబర్ 15:

కృష్ణా నదిలో ప్రమాదవశాత్తు ఈత రాక జారి పడి మహిళ మృతి చెందిన విషాద సంఘటన మండలంలోని చింత్రియాల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మండలంలోని చింత్రియాల గ్రామానికి చెందిన బడుగుల సైదమ్మ (54) ఆదివారం రోజు మాదిరిగానే గేదెలను మేపుటకు తోలుకొని పాత చింత్రియాల కృష్ణా నది ఒడ్డున గల వాళ్ళ బీడు భూమికి వెళ్ళిందని తెలిపారు. సాయంత్రం సమయంలో గేదెలు నీటిలోనికి వెళ్ళగా వాటిని అల్లిస్తున్న క్రమంలో నీటిలోకి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయిందన్నారు. సాయంకాలం అయినప్పటికీ ఇంకా ఇంటికి రాలేదని కుటుంబ సభ్యులు అనుమానంతో వెళ్ళి చూడగా అక్కడ ఒడ్డున ఉన్నటువంటి చెప్పులను చూసి నదిలో పడవల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారని, ఈ క్రమంలో సోమవారం రోజు ఉదయం 6.00 గంటలకు మృతదేహం లభ్యమైంది అని తెలిపారు. మృత దేహం దొరకడంతో ఒక్క సారిగా గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతురాలి కుమారుడు బడుగుల గోపి రాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతలపాలెం ఠీబీవీ బి వెంకయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## సూది మందు వికటించి బాలిక మృతి

చిలుకూరు సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో సూది మందు వికటించి విద్యార్థిని సుహాన (14)మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ హాస్టల్లో 8వ తరగతి చదువుతున్న సహనా మూడు రోజుల నుండి జ్వరం రావడంతో గ్రామంలో ఆర్ఎంపి వద్ద చికిత్స పొందింది అపమార్క స్థితిలోకి వెళ్లిన సహానాను బేతవోలు నుండి ప్రభుత్వ ఆస్పటల్ తరలించారు అప్పటికే విద్యార్థిని మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత


హుజూర్ నగర్ క్రైమ్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :

ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను హుజూర్ నగర్ పోలీసులు సోమవారం పట్టుకున్నారు . మండలంలోని వేపల సింగారం గ్రామం నుండి హుజూర్ నగర్ కు ఇసుక తో వస్తున్న ట్రాక్టర్ ను పెట్రోలింగ్ విదులలో ఉన్న పోలీసులు తనిఖీ చేయగా అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్ ను పోలీసు స్టేషన్ కు తరలించి వాహనాన్ని సీజ్ చేసి యజమాని సయ్యద్ బాబా పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ మోహన్ బాబు తెలిపారు . ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కేసు నమోదు చేసి కటిన చర్యలు తీసుకొనున్నట్లు ఎస్ ఐ హెచ్చరించారు .

## నైపుణ్య విద్య కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి

**కోదాడ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**

విద్యార్థులకు నైపుణ్యమైన విద్యను అందించడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ లు పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించి వారు మాట్లాడారు.విద్యార్థులకు నైపుణ్యమైన విద్యను అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.పాఠ్యాంశాల బోధనలో ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్)విద్య అనుసంధానం చేయాలని, నేటి పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులకు సాంకేతికత డిజిటల్ ఎడ్యుకేషన్ అవసరమన్నారు.సాంకేతికత, నైపుణ్యమైన విద్య కోసం డి ఎం ఎఫ్‌టి(డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ట్రస్ట్) నిధుల ద్వారా పాఠశాలలో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థితికి ఎదగాలని కోరారు.ప్రతి విద్యార్థికి కంప్యూటర్ బేసిక్ లెర్నింగ్ కోసం మాస్టర్ ట్రైనీస్ ద్వారా హ్యాండ్‌బుక్ ను అందించనున్నట్లు తెలిపారు. పాఠశాలలో సాంకేతికత విద్యాభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి జిల్లా కలెక్టర్ చేస్తున్న



కృషికి కోదాడ మండల విద్యాధికారి ఎండి.సలీం షరీఫ్ కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఉపాధ్యాయుల సమిష్టి కృషి తో పాఠశాల విద్య అభివృద్ధి కోసం మరింతగా కృషి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, ఎమ్మార్వో వాజిద్‌అలీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పీసీసీ డెలిగేట్ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని గుడిబండ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి డిజిటల్ ల్యాబ్ ను ప్రారంభించారు.

## తెలంగాణ దేశానికే ధాన్యభాండాగారం

**కోదాడ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం పది సంవత్సరాల కాలంలో రికార్డ్ స్థాయిలో వరి ఉత్పత్తి పెరిగి దేశంలోనే ధాన్యాగారంగా మారిందని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కోదాడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు రేపాల ప్రసాదరావు సంతాప సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో వరి ఉత్పత్తిలో సూర్యాపేట జిల్లా అగ్రస్థానంలో ఉందన్నారు. దేశంలో లక్ష బిలియన్ టన్నుల వరిపంట పండితే తెలంగాణలో ఒక కోటి యాభై లక్షల టన్నుల పంట ఉత్పత్తితో అగ్రస్థానంలో ఉందన్నారు. దీంతోపాటు ఆసియా ఖండంలోని అత్యధిక పార్ బాయిల్డ్ రైస్ మిల్లులు ఉమ్మడి జిల్లాలో ఉన్నాయన్నారు. ఉమ్మడి జిల్లాలో రైసు మిల్లుల ద్వారా 4వేల కోట్ల రూపాయల వ్యాపారం జరిగితే ఒక కోదాడలోనే 1000 కోట్ల వ్యాపారం జరుగుతుందన్నారు. ఈపరిశ్రమ 4000 మంది కి జీవనోపాధి కల్పిస్తుందన్నారు. తెలంగాణలో 3400 రైస్ మిల్లులు ఉంటే ఉమ్మడి జిల్లాలో 250 ఉన్నాయన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల పరిశ్రమల అభివృద్ధి కోసం కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలలో వ్యవసాయ డిగ్రీ కళాశాల




తో పాటు వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కృషి చేయాలని కోరారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో రైస్ మిల్లు వ్యవస్థను అగ్రగామిగా నిలిపిన ఘనత రేపాల ప్రసాదరావుకు దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో విశ్రాంత తెలుగు అధ్యాపకులు శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు, డాక్టర్ రామారావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బాధ్యులు చక్కెర చిన్నపరెడ్డి, చల్లా రామ్మూర్తి, పైడిమర్రి వెంకటనారాయణ. తెల్లాకుల వెంకటేశ్వర్లు, రామినేని శ్రీనివాస్, ఆవుల రామారావు, చెన్నకేశవరావు, గంధం బంగారు,రేపాల ప్రసాదరావు కుటుంబ సభ్యులు, బంధువులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## వికలాంగులకు 6000 పింఛను అందించాలి

**చిలుకూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**



వికలాంగులకు 6000 చొప్పున ఇతర పింఛన్దారులకు 4000 చొప్పున నూతన పింఛన్లు అందించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి తాసిల్దార్ ధ్రువ కుమార్ కు వినతి పత్రం అందించారు .ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లె పాగు సూరిబాబు, మైనార్టీ నాయకులు మోలానా, కందుకూరి వీరబాబు, బోయిల్లా పాపయ్య, ఎల్లయ్య, గజ్జి ఆదిలక్ష్మి, నూక పొంగు తులసమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఇంజనీర్ల దినోత్సవం

**నడిగూడెం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**



స్థానిక కొల్లు లక్ష్మీనరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ అధ్యక్షతన జాతీయ సేవా పథకం ఆధ్వర్యం లో జాతీయ ఇంజనీర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగు,తాగు నీటి ప్రాజెక్టులతో భారత నిర్మాణానికి కృషిచేసిన నవభారత నిర్మాత మోక్షగుండం విశ్వేశ్వరయ్య పుట్టినరోజును జాతీయ ఇంజనీర్ల దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ షేక్.జాన్ పాషా,కర్నాటి శ్రీధర్.విద్యార్థులు,అధ్యాపకులు, నగేష్,ఈశ్వర్, ఉపేందర్, తేజశ్రీ శైలజ,మణి,సుజాత, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ చెల్లింపులో నిర్లక్ష్యం

**నడిగూడెం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**

ఫీజు రియంబర్స్మెంట్ చెల్లింపులో ప్రభుత్వము నిర్లక్ష్యం చేస్తుందని నాలుగు సంవత్సరాలుగా పెంచకపోవడంతో ప్రైవేటు కళాశాలలు మూసి వేయాల్సిన పరిస్థితి నెలకొందని జిల్లా డివైఎఫ్ఐ అధ్యక్షుడు కాసాని కిషోర్ అన్నారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు కళాశాలలు బంద్ ప్రకటించారన్నారు.గత ప్రభుత్వంలో రెండు సంవత్సరాలు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్కసారి కూడా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించలేదు అన్నారు.దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కళాశాల లయాజమాన్యాలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో పై చదువులకు వెళ్లాలన్న ఉద్యోగాలు పొందాలన్నా ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ప్రభుత్వము చర్చలు జరిపి వదిలేస్తుంది తప్ప సమస్య పరిష్కారానికి చొరవ చూపడం లేదన్నారు. వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు

**నడిగూడెం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ గృహాన్ని సోమవారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి ప్రారంభించారు.ప్రభుత్వం ఇందిరమ్మగృహాల నిర్మాణం ప్రతిష్టాత్మకంగా చేపట్టినందున అర్హులందరికీ గృహాలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. నడిగూడెంలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ గృహం మంచిగా ఉందని అభినందించారు. గృహాల నిర్మాణం వేగవంతంగా జరుగుతుందని అన్నారు.పేదలందరికీ గృహాలు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమం లో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకట్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,ఎంపీడీవో మైసూర్, ఎంపీ ఓ విజయ కుమారి, కాంగ్రెస్ నాయకులు వల్లపు రెడ్డి సురేందర్ రెడ్డి, బాణాల కవిత నాగరాజు,విజయవర్ధన్ రెడ్డి,వినయ్ వర్ధన్, గుండు శ్రీనివాస్, పందిరి వెంకటరెడ్డి, పల్లపు శ్రీను, చలంచర్ల సత్యనారాయణ, దున్న శ్రీనివాస్, వల్లెపు శ్రీను, గృహ నిర్మాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నిధుల మంజూరుకు హామీ

**నడిగూడెం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**



మండలంలోని బృందావనపురం గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏళ్ల తరబడి పని చేయకపోవడంతో మరమ్మత్తుల నిమిత్తం నిధులు మంజూరు చేయాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ సోమవారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డికి విన్నవించారు.నిధులు మంజూరుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.వాటర్ ప్లాంట్ పరిస్థితిని సత్యనారాయణ ఎమ్మెల్యేకు వివరించిన మీదట నిధులు మంజూరు చేయించి ప్లాంట్ పనిచేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## సాయిప్రియ అకాల మరణం బాధాకరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**మునగాల, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తాడ్వాయి శివారులోని ఎస్ఎంపేట గ్రామానికి చెందిన దాసోజు సాయి ప్రియ ఇటీవల విద్యుత్ షాక్ కు గురై మరణించగా ఆమె కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సోమవారం పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా సాయిప్రియ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ చిన్నతనంలోనే సాయి ప్రియ అనుకోని ప్రమాదంలో విద్యుత్ షాకుకు గురై మరణించడం అత్యంత బాధాకరమని,ఆమె కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా ఉంటామన్నారు.కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లాగ్రంథాలయ కమిటీ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి డెలిగేట్ మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల. కోటేశ్వరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, ఉప్పుల జానకి రెడ్డి, ఎలక నరేందర్ రెడ్డి వేనేపల్లి. వీరబాబు, తోగంటి .వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల శారీరక మానసిక ఎదుగుదలకు కృషి చేయాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

అంగన్ వా డీ కేంద్రాలకు వచ్చే ప్రతి విద్యార్థి శారీరక,మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన పౌష్టికారాన్నిందించాలని దామరచర్ల సిడిపిఓ నూనె చంద్రకళ అన్నారు. "పోషణ్ బి పడాయి బి" అనే అంశంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వేములపల్లి, మాడుగులపల్లి, త్రిపురారం మండలాలకు చెందిన అంగన్ వా డీ కార్యకర్తలకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ "పోషణ్ బి పడాయి బి" లో భాగంగా బాల్యారంభ అభివృద్ధితోపాటు విద్యారంభాభివృద్ధి జరగాలని అందుకు అందరూ కృషి చేయాలన్నారు. అంగన్ వా డి కార్యకర్తలు భవిష్యత్తు సమాజానికి మంచి పౌరుల అందించేందుకు బాల్య దశలోనే వారికి నాణ్యమైన ఆహారం అందించి సమాజంలో ఆరోగ్యవంతమైన పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. అంగన్ వా డీ కార్యకర్తలు గ్రామస్థాయిలో ఉండే చిన్నారుల నుండి గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలకు నాణ్యమైన మెరుగైన పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు అంగన్ వా డీ కేంద్రాల ద్వారా ప్రభుత్వ అందిస్తున్న అన్ని రకాల సదుపాయాలను లబ్ధిదారులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఐసిడిఎస్ సూపర్ వై జర్లు గోపిశెట్టి మల్లీశ్వరి, వెంకటమ్మ,విజయలక్ష్మి శ్రీ, రజిని, నాగమణి, అంగన్ వా డి కార్యకర్తలు తదితరులున్నారు.



## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ రఘువీర్ రెడ్డి

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15:

హాలియా మున్సిపాలిటీకి చెందిన బత్తుల తిరుపతయ్య దశదిన కార్యక్రమానికి నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయకులు సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుపతయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ఎంపీ రఘువీర్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, పొదిల వెంకన్న , వెంపటి శ్రీను, కోట నాగిరెడ్డి,



రావుల శ్రీనివాస్ ,బూడిద గోవిందు యాదవ్ , తొడిందల రాజశేఖర్, జంపాలా అరవింద్, వసంత్ కుమార్, గోవిందు యాదవ్, ముత్తు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సైదులు యాదవ్ పార్ధీవ దేహానికి నివాళులర్పించిన బుసిరెడ్డి



హాలియా, ప్రభాత వార్తా, సెప్టెంబర్ 15:

అనుముల మండలం చింతగూడెం గ్రామానికి చెందిన కురాకుల సైదులు యాదవ్ మృతి చెందడంతో పార్ధీవ దేహానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, కురాకుల రాములు యాదవ్, బుసిరెడ్డి మట్టా రెడ్డి, కోడుమూరు వెంకటరెడ్డి, కురాకుల శ్రీను యాదవ్, వెంకులు యాదవ్, కోటిరెడ్డి, గజ్జల శివారెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, ఇస్రం లింగస్వామి, షేక్ అబ్దుల్ కరీం, పసుపులేటి నితిన్ పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా



హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15:

అనుముల మండల తహసిల్దార్ కార్యాలయం ముందు వి హెచ్ పి ఎస్, ఎమ్మార్పీఎస్ మరియు చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే వికలాంగులకు 6000 రూపాయలు పెంచాలని, అలాగే వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికుల పెన్షన్లు రూ 4000 పెంచాలని, ఇప్పటికే దరఖాస్తు చేసుకొని ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పోలేని యాదయ్య మాదిగ లీలీశి ఉపాధ్యక్షులు, మరియు హలియ మండల ఇంచార్జ్ ఉపాధ్యక్షులు గార్లపాటి ప్రసాద్ మాదిగ, జిల్లా ప్రచార కార్యదర్శి పిల్లి బాలకృష్ణ, వడిత్య వాలి, పేరూరి రమణయ్య, కొప్పుల రాజు, తక్కెళ్ళపల్లి ఇద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి



హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15:

బత్తుల తిరుపతయ్య దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ కోటిరెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట వడ్డే సతీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు, పెద్దబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ముఖ్య సలహాదారుడు గౌని రాజరమేష్ యాదవ్, మిర్యాలగూడ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ముఖ్య సలహాదారుడు పొదిల వెంకన్న యాదవ్, చింతల వెంకటేశ్వర్లు, పంగా లక్ష్మణ్ యాదవ్, మనాది పురుషోత్తం యాదవ్, చల్లా కోటేష్ యాదవ్, బూడిద గోవింద్ యాదవ్, కుంటిగోర్ల లింగయ్య యాదవ్, జానపాటి కోటేష్ యాదవ్, వసంత కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమోషన్ పొందిన ఎం ఏ హమీద్, పోషం లోకేష్ రెడ్డి లకు సన్మానం



హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15:

పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న లైవ్ స్టాక్ అసిస్టెంట్ నుండి జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ గా ప్రమోషన్ పొందిన ఎం. ఏ. హమీద్ ను మరియు వెటర్నరీ అసిస్టెంట్ నుండి లైవ్ స్టాక్ అసిస్టెంట్ గా ప్రమోషన్ పొందిన పి. లోకేష్ రెడ్డి ని హాలియా మండల పశువైద్యాధికారి సి.హెచ్ మహిపాల్ రెడ్డి సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఎండి చాంద్ , గోపాలమిత్రలు జానపాటి కోటేష్ పసునూరు అనిల్ కుమార్ చిట్యాల రాంబాబు, వెటర్నరీ మెడికల్ షాప్ యజమానులు తెలకపల్లి శీను, కత్తి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ వార్త

## బడి మానివేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెద్దవూర సెప్టెంబర్ 15 ప్రభాతవార



బడి మధ్యలో మానివేసిన విద్యార్థులకు పదవ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేయుటకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో ఉమాదేవి తెలంగాణ ఓపెన్ స్కూల్ అడ్మిషనలకై జెడ్ పి హెచ్ ఎస్ వెల్మగూడెం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పనులు చేసుకుంటూ కూడా చదువును కొనసాగించవచ్చున్నారు. ఎంతోమంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పలు రంగాల్లో రాణించాలన్నారు. అడ్మిషన్లు పొందుటకు చివరి తేదీ 18. 09.2025 ఉన్నందున ఆసక్తిగలవారు సెల్ నెంబర్ 8919350463 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీ హె చ్.శ్రీనివాస్, ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ జి. హిమవంత రెడ్డి, హరీష్, మండల పంచాయతీ అధికారి మంగతాయార్ , సూపరింటెండెంట్ హజీఫ్, పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్ల పెంపుపై పోరు ఉధృతం చేస్తాం



. త్రిపురారం. ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేయూత పెన్షన్ల పెంపు అమలు చేయకుంటే పోరు ఉధృతం చేస్తామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి( ఎమ్మార్పీఎస్) జిల్లా అధికార ప్రతినిధి మదుపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం పెన్షన్ దారులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీ ల్దార్ గాజుల ప్రమీలకు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో పెన్షన్ల పెంపుపై ఇచ్చిన హామీని అమలు పరచడంలో తాత్సారం చేస్తుందని అధికారంలోకి వచ్చి22 నెలలు అయినప్పటికీ పెన్షన్ల పెంపు హామీని నెరవేర్చలేదన్నారు. పెన్షన్ల పెంపు పట్ల మందకృష్ణ నేతృత్వంలో ప్రజా, కుల సంఘాలను కలుపుకొని ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కేతేపల్లి కళ్యాణ్, ఖలీల్, జానయ్య, నారాయణరెడ్డి, సైదులు, కోటేశ్వరి, కృష్ణవేణి,మల్లమ్మ తదితరులున్నారు.

## అప్పారావు కుటుంబ సభ్యులకు పరామర్శించిన ఎమ్మెల్యే

హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 16, ప్రభాత వార్త :



హుజూర్ నగర్ పట్టణానికి చెందిన రైస్ మిల్లర్స్ అసోసి యేషన్ మాజీ అధ్యక్షులు, లయన్స్, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు దివంగత గెల్లి అప్పారావు గెల్లి అరుణ ల దంపతుల చిత్ర పటాలకు సోమవారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం వారి కుటుంబ సభ్యులైన కుమారుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్య దర్శి గెల్లి రవి, కోడలు మాజీ మున్సి పల్ చైర్మన్ గెల్లి అర్చనల తో పాటు ఇతర కుటుంబ సభ్యులను, బంధువులను ఆమె పరా మర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున రావు, అదేర్ల శ్రీనివాసరెడ్డి, వీర్లపాటి భాస్కర్, ఇతర నాయకులు పాల్గొన్నారు

# జర్నలిస్టులపై అక్రమకేసులు వెంటనే ఉపసంహరించుకోవాలి

**చండూరు,15సెప్టెంబర్,(ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులపై పెడుతున్న అక్రమ కేసులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని చండూరు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం ఉమ్మడి జిల్లా టీన్యూస్ బ్యూరో చీఫ్ సాంబశివరావుపై ఖమ్మం పోలీసులు అక్రమ కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ, సోమవారం చండూరు మండల కేంద్రంలో వివిధ జర్నలిస్టు సంఘాల



నాయకులతో కలిసి చండూరు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులంతా నల్లబ్యాడ్జీలు ధరించి రాస్తారోకో, నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బొమ్మరబోయిన వెంకన్న, కేసారి శ్రీధర్‌రెడ్డి, బొడ్డు సతీష్‌గౌడ్, రాపోలు ప్రభాకర్, గంట శ్రీనివాస్, మాదగోని ఆంజనేయులు, బోయపల్లి రమేష్, ,మాదగోని శ్రీనివాసులు, బరిగెల శ్రీనివాస్, ఆవుల శేఖర్, పిట్టల రాంబాబు, నల్ల స్వామి, వరికుప్పల సురేష్, నాగిళ్ల శంకర్, ఆడెపు పరమేష్, ఆడెపు శంకర్, అన్నపర్తి మల్లేష్, కళ్లెం సురేందర్‌రెడ్డి, సంగేపు మల్లికార్జున్, సంగేపు మల్లేష్, జయకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పెంపు కోరుతూ ఆసరా లబ్దిదారులు తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

**మర్రిగూడ,15సెప్టెంబర్,(ప్రభాతవార్త):** పద్మశ్రీ మంద కృష్ణమాదిగ పిలుపుమేరకు మర్రిగూడ ఎమ్మార్వో కార్యాలయాన్ని చేయూత పెన్షన్ లబ్దిదారులు భారీ ఎత్తున సోమవారం ముట్టడి చేశారు. అంతకుముందు మర్రిగూడ చౌరస్తా నుండి భారీ ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు రూ. 6వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలతోపాటు ఇతర గీత, నేత, బీడి కార్మిక పెన్షన్‌దారులకు



రూ. 4వేలు, కండరాల క్షీణత కలిగినవారికి 15వేల రూపాయలను, అలాగే పెన్షన్‌కోసం దరఖాస్తు చేసుకున్నవారికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్వో జక్కర్తి శ్రీనివాసులుకు వినతి ప్రతం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి నల్లగొండజిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా తిరుమలేష్‌మాదిగ, విహెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు మేతరి రాములు, విహెచ్‌పిఎస్ ఉపాధ్యక్షుడు మునుకుంట్ల రమేష్, మహిళా అధ్యక్షురాలు పోలె కావేరి, ఎమ్మెస్పి మండల అధ్యక్షుడు మైలారపు రాజుమాదిగ, ఎమ్మార్పిఎస్ మండల నాయకులు యాచారం శివకుమార్ మాదిగ, ఎడ్ల ఒగయ్య, పెంటయ్య, సత్తయ్య, నిర్మల, యాదమ్మ, పర్వతాలు, నాగలక్ష్మి, శ్రీకాంత్, నగేష్, చేయూత పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

# విద్యార్థిలోకం ఉద్యమించాలి




**చండూరు,15సెప్టెంబర్,(ప్రభాతవార్త):** భారత విద్యార్థి ఫెడరేషన్ నల్లగొండ జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు 2వరోజు సోమవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్‌లు పాల్గొని మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటినుండి విద్యారంగంలో మతోన్మాద కాషాయీకరణ బీజాలు నాటుతూ విద్యార్థిలోకానికి మూఢ విశ్వాసాలు, మూఢ నమ్మకాలు బోధిస్తూ అశాస్త్రీయమైన అలవాటును, సమాజానికి ఉపయోగపడని విషయాలను బోధిస్తుందని అన్నారు. విద్యారంగాన్ని 20సంవత్సరాలు వెనక్కి తీసుకెళుతూ నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలు చేయడంకోసం కంకణం కట్టుకుందని, దానికి వ్యతిరేకంగా విద్యార్థులందరూ సంఘటితమై పోరాడాల్సిన బాధ్యత ఉందని, అన్నారు. పాలక ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేట్ కార్పోరేట్ చేతుల్లోకి అప్పగించడంకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమయ్యాయని అన్నారు. పేద మధ్యతరగతివారికి విద్య అందని ద్రాక్షలా మారుస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బిజెపి బాటలో నడుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై ఎస్ఎఫ్ఐ విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించడంకోసం సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, తలుచుకుంటే కాంగ్రెస్‌ప్రభుత్వాన్ని గద్దె దింపడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదానాయక్, కుంచం కావ్య, స్పందన, బుడిగ వెంకటేష్, కోరె రమేష్, ముస్కురవీందర్, మారుపాక కిరణ్, నవదీప్, జగన్‌నాయక్, జగదీష్, వీరన్న, ప్రసన్న, ప్రణీత్, రమేష్, శంకర్, పాల్గొన్నారు.

## తాగునీరు పైపులైన్ మరమ్మత్తులు

**మర్రిగూడ,15సెప్టెంబర్,(ప్రభాతవార్త):**



యరుగండ్లపల్లి గ్రామం పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ 9వ వార్డులో కలుష్య నివారణకోసం భగీరథ త్రాగునీరు పైపులైన్ మరమ్మత్తులను చేపట్టేందుకు సోమవారం పంచాయతీ సెక్రటరీ ఐ. శ్రవణ్‌కుమార్ పనులను పరిశీలించారు. కనీసం 100 మీటర్ల పొడవునా ఈ పైపులైన్ పనులను గ్రామపంచాయతీ నిధులతో మరమ్మత్తులను చేపట్టనున్నట్లు పంచాయతీ సెక్రటరీ తెలిపారు. గతంలో ఈ కాలనీలో భగీరథ నీటి పైపులైన్‌ను మురికి కాల్వలనీరు. అదేవిదంగా గ్రామపంచాయతీ సంబంధించిన పైపులతో కలుష్యం కావడంతో తీవ్ర ఇబ్బందులకు గురైనట్లు కాలనీవాసులు తెలిపారు. ఇందుకోసం త్రాగునీటి కలుష్య నివారణ, సైడ్ డ్రైనేజీ సపరేటు చేయడంకోసం తక్షణ మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## పోషణ్‌బీ, పడాయి బీ పై అంగన్వాడీలకు శిక్షణ

**మర్రిగూడ,15సెప్టెంబర్,(ప్రభాతవార్త):** మర్రిగూడ, నాంపల్లి, చింతపల్లి అంగన్వాడీ టీచర్లకు మర్రిగూడ ఎంపిడివో కార్యాలయంలో మూడు రోజులపాటు జరిగే పోషణ్‌బీ, పడాయి బీ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి సక్కుబాయి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 6సంవత్సరాలలోపు పిల్లల అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు యశోద, పార్వతి, శ్రీలత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సిఐటియు మండల కన్వీనర్‌గా కర్నాటి సుధాకర్

**గట్టుప్పల్,15సెప్టెంబర్,(ప్రభాతవార్త):** సిఐటియు గట్టుప్పల్ మండల కన్వీనర్‌గా కర్నాటి సుధాకర్ ఎన్నికైనట్లు సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ తెలిపారు. .కమిటీ సభ్యులుగా కక్కునూరి రాము, బొబ్బల చాంద్రయ్య, కక్కునూరి నరసింహ, విడం లలిత, నీళ్ల జ్యోతి, భీమగాని భవాని, దుబ్బాక శంకరయ్య, వీరమళ్ల భిక్షం, ఏర్పుల సైదులు, చిన్నమల్ల ముత్తయ్య, దోటి సుమిత్ర, వసుపుల చెన్నయ్య, బండారు నరేష్, పగడాల రాజు, భీమగాని రవి, పెదగాని నగేష్‌ను లక్ష్మీనారాయణ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల మత్యాలు, ఏర్పుల యాదయ్య, మునుకు బుచ్చిరెడ్డి, నరసింహ, పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి ఐకమత్యంతో కృషి చేయాలి

**చింతపల్లి,15సెప్టెంబర్,(ప్రభాతవార్త):** మండలపరిధిలోని ప్రశాంతపురితండాలో ఆలయ అభివృద్ధికి భక్తులంతా ఐకమత్యంతో కృషి చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ కేతావత్ గోవర్ధన్ నాయక్ అన్నారు. సోమవారందేవరగట్టుపై కొలువైఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ ప్రశాంతపురితండా పరిధిలోని నాగార్జునసాగర్-హైదాబాద్ హైవే వద్దగల దేవరగట్టుపై కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి దిశగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయానికి దారిపొడవునా వీధిలైట్ల ఏర్పాటు, రహదారి సౌకర్యాల మెరుగుదలతోపాటు ఆలయ నిర్మాణానికి అవసరమైన పనులు భక్తుల సహకారంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఎంతో పురాతనమైన ఈ ఆలయాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యతఅని, భక్తులు తమవంతు సహకారం అందించి ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేతావత్ నారాయణ, కేతావత్ జగన్‌నాయక్, కేతావత్ శ్రీని వాస్, కేతావత్ సేవ్యానాయక్, కేతావత్ పూర్యనాయక్, కేతావత్ జైపాల్ నాయక్, వాకిటి రాములు, కేతావత్ లచ్చిరామ్, బాణావత్ ప్రవీణ్, పూజారి లచ్చునాయక్, పాల్గొన్నారు.




## నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

**చింతపల్లి,15సెప్టెంబర్,(ప్రభాతవార్త):**



దేవరకొండ నియోజకవర్గ స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంఈవో నీరుడు అంజయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 69వ ఎస్‌జిఎఫ్ టోర్నమెంట్ సెలక్షన్లు, క్రీడలు స్థానిక శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ సౌజన్యంతో గురువారం దేవరకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాగణంలో ఘనంగా ప్రారంభం కానున్నట్లు ఎంఈవో తెలిపారు. ఈ క్రీడల్లో చింతపల్లి మండలంనుండి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాంశాలలో 12జట్లు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన జట్టును జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికలు జరుగుతాయన్నారు. మండల పిడి, పిఈటీలు క్రీడాకారులతో సకాలంలో క్రీడాప్రాంగణానికి చేరుకుని క్రీడలను విజయవంతం చేయాలని తెలిపారు.

## తహసీల్దార్‌కు వినతి..

**చండూరు,15సెప్టెంబర్,(ప్రభాతవార్త):**



ఆసరా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహసీల్దార్ చంద్రశేఖర్‌కు ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు ఆకారపు యేసు మాదిగ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వికలాంగుల పెన్షన్ రూ. 4వేలనుండి 6వేల రూపాయలకు పెంచాలని, నేత, గీత, బీడి కార్మికులు, వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు రూ. 2వేల నుండి 4వేల రూపాయలకు పెంచాలని, కండరాల క్షణత కలిగినవారికి 15వేల రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసుకున్నవారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా కార్యదర్శి నల్లగంటి రమేష్, ఎమ్మార్పిఎస్ చండూరు పట్టణ అధ్యక్షుడు ఇరిగి చరణ్, గంటెకంపు ఆదాము, ఎమ్మార్పిఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆకారపు గణేష్, పార్వతమ్మ, లక్ష్మమ్మ, రాములమ్మ, బరిగెల మారెమ్మ, పద్మమ్మ, దాసరి సువర్ణ, లక్ష్మయ్య, దండు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## పిపిసిలో యునాని వైద్య సేవలు

**చండూరు,15సెప్టెంబర్,(ప్రభాతవార్త):** చండూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఉన్న ప్రత్యేక నిర్మాణంలో యునాని వైద్య సేవలను ఇటీవల కాలంలో ముమ్మరంగా అందిస్తున్నారు. షుగర్, కిడ్నీలలో రాళ్లు, జాయింట్ పెయిన్స్, ఇతర సాధారణ వ్యాధులకు మందులను అందజేస్తున్నారు. యునాని వైద్యం అనేది ప్రకృతి మెడిసిన్. వీటితో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్, వైద్యం వికటించడం వంటి ఎలాంటి ప్రమాదం ఉండదు. దీర్ఘకాలిక వ్యాధులకు ఈ యునాని గోలీలు ఉపయోగిస్తారు. యునాని మెడిసిన్ అంటే ఆదేదో వేరేగా మెడిసిన్ ఉంటుందని అంతా భావిస్తారు. యునాని గోలీలు కూడా ఇంగ్లీష్ మందులమాదిరిగా ఉంటాయి. షుగర్, కిడ్నీలలో రాళ్లు, జాయింట్ పెయిన్స్ ఇక్కడికి వచ్చిన ఇప్పటికే పలువురు రోగులు మందులు తీసుకెళుతున్నారని, అవి ప్రభావితంగా ఉండటంతో తిరిగి ఆసుపత్రికి వచ్చి మళ్లీ మందులు తీసుకెళుతున్నారని మెడికల్ ఆఫీసర్ సౌజన్య తెలిపారు. రాష్ట్రంలో చాలా తక్కువచోట్ల ఈ యునాని వైద్యం అందుబాటులో ఉంటుందని, అలాంటిది చండూరులో ఉన్న యునాని వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. యునాని వైద్యం ఎక్కువగా కర్ణాటకలో ప్రాముఖ్యత పొందిందని తెలిపారు. ఆదివారం, సెలవుదినాల్లో తప్ప మిగిలిన రోజుల్లో సేవలు అందుబాటులో ఉంటాయని ఆమె తెలిపారు.

# సామాజిక సేవతోనే సంతృప్తికరమైన జీవితం

లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్

**కట్టంగూర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**, సామాజిక సేవతోనే జీవితానికి సంతృప్తి లభిస్తుందని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాలమదన్ మోహన్ అన్నారు. ఆదివారం రాత్రి మండల కేంద్రంలోని ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్ జరిగిన లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకా రం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లయన్స్ క్లబ్ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సేవా సంస్థని 210 దేశాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు చిక్కు శేఖర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములు, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి బసవోజు వినోద్ కుమార్, జీఎస్టీ ఆకవరపు బ్రహ్మాచారి, జీఎంటీ కక్కిరేణి నవీన్, జీఈటీ తవిడబోయిన నర్సింహ్మా, ఎల్సీఐఎఫ్ బొల్లోజు వెంకటాచారి, ప్రచారకర్త చెరుకు శ్రీనివాస్, గౌరవ సలహాదారుడు వున్న సుందరయ్యలతో పాటు క్లబ్ కార్యవర్గ సభ్యులతో పీఎంసీసీ గోలి అమరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన కార్యవర్గానికి శాలువాలు, పూలమాలలు కప్పి



సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో కే.వీ.ప్రసాద్, కోడె సతీష్ కుమార్, గట్టుపల్లి అశోక్ రెడ్డి, కొండ సంతోష్, మాజీ ఎమ్మెల్యే దోనపాటి గోపాల్, జోన్ చైర్మన్లు బుడిగ శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, ఎర్ర శంభులింగారెడ్డి, సత్యనారాయణ, దేవరశెట్టి శ్రీనివాస్, కందాల పాపిరెడ్డి, నెమరుగొమ్ముల రాంమోహన్, ఎదుళ్ల అంజిరెడ్డి, రేపాల సతీష్, కందాల ప్రేమ్ నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా క్లబ్ జిఎంటి కోఆర్డినేటర్ నవీన్ కక్కిరేణి కట్టంగూర్ కు బాడీ ఫ్రీజర్, స్కూల్ విద్యార్థులకు ఆరు సైకిళ్ల అందజేస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఉచితంగా ఫంక్షన్ హాలును అందజేసిన మంగదుడ్ల స్వాతి శ్రీనివాస్ యాదవ్ దంపతులను జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ రేపాల మదన్మోహన్, పిఎంసిసి గోలి అమరేందర్ రెడ్డిలు అభినందించారు.

# సేవా కార్యక్రమాలు చేపట్టాలి

చిట్యాల, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను చేపట్టాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మైల నరసింహ తెలిపారు. సోమవారం స్థానిక మార్కెట్ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17న రక్తదాన శిబిరం ఏర్పాటు చేయాలని 27న దివ్యాంగుల సన్మానం చేయాలని ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రతి బూత్ లో మొక్కలు నాటాలని తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించాలని 18 స్వచ్ఛభారత్ కార్యక్రమంలో నిర్వహించాలని అక్టోబర్ 2న మాత్మ గాంధీ లాల్ బహదూర్ల జయంతి సందర్భంగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో సేవా పక్ష పట్టణ కన్వీనర్ గా చికిలంమెట్ల అశోక్, కో కన్వీనర్ గా జయ్యారపు రామకృష్ణ లను నియమించారు. కూనూరు సంజయ్ దాస్ గౌడ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర మాస శ్రీనివాస్, కన్న బోయిన మహాలింగం, బొడిగె అశోక్, పల్లె వెంకన్న, కందాటి చంద్రారెడ్డి, సుంచు శ్రీను, ఈదుదుల మల్లేష్, కన్నెబోయిన మురళి, దామరోజు నాగరాజు, రాహుల్, బెల్లి నరేష్ తదితరులు ఉన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం ముట్టడి



నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 15

వికలాంగుల కు,చేయూత పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలని కోరారు వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు నక్క అశోక్. సోమవారం పెన్షన్లను పెంచాలని డిమాండ్ చేస్తూ నార్కెట్పల్లి తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేశారు అనంతరం మండల న్యాయ తహసిల్దార్ మహమ్మద్ అజీముల్లా షరీఫ్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో వికలాంగులకు 4000 రూపాయల పెన్షన్ ఇస్తానని వాగ్దానం చేసి ఇప్పటివరకు దానిని నిలబెట్టుకోకుండా పెన్షన్ దారులను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.పెన్షన్ దారులతో నా ర్కెట్ పల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించి తమ సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6000/ మరియు చేయుత పెన్షన్ దారులకు 4000/ వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు 4000 /నుండి 6000,/మరియు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత కార్మికులు గీతా కార్మికులు బీడీ కార్మికులు చేయూత పెన్షన్ దారులకు 2000/ నుండి 4000 /ఇస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పటికి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారం లోకి వచ్చి 22 నెలలు గడిచిపోయిన ఇప్పటివరకు వారికి పెన్షన్ పెంచలేదని నూతనంగా పెన్షన్ దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని విమర్శించారు. అదేవిధంగా కండరాల క్షీ ణత కలిగిన వారికి 15000 ఇవ్వాలని డిమాండ్ చేశారు .పెన్షన్ పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగ వికలాంగుల హక్కుల పోరాట సమితి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ముందు పెన్షన్ దారులతో మహాధర్నా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెన్షన్ పెంచాలని అనేక రకాలుగా పోరాటం చేస్తూనే ఉన్నామని,పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని మండల డిప్యూటీ తహసీల్దార్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు నక్క అశోక్ , ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీను, విహెచ్పిఎస్ మండల ఉపాధ్యక్షులు గ్గడ్డ ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి చిక్కుల వెంకన్న, అచ్చిరెడ్డి, లింగస్వామి, సురేష, నరసింహ, రాము, ఐలయ్య, వృద్ధులు, వితం తువులు, ఒంటరి మహిళలు,చేయూత లక్ష మ్మ, లింగమ్మ,మారమ్మ, దుర్గయ్య, మారయ్య, బిక్షమయ్య,పోశయ్య, కమలమ్మ, వజ్రమ్మ, ఈశ్వరమ్మ, ఎమ్మార్పీఎస్ మాంధ్ర గ్రామ శాఖ అధ్యక్షుడు పెరిక శ్రీకాంత్, చౌడంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకుపల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.నార్కెట్ పల్లి తాసిల్దార్ కార్యాలయం ముట్టడి అనంతరం మండల నాయబ్ తహసిల్దార్ మమ్మద్ అజీముల్లా షరీఫ్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు నక్క అశోక్ ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము శీను మాదిగ విహెచ్పిఎస్ ఉపాధ్యక్షులు గడ్డం ఉపేందర్మండల ప్రధాన కార్యదర్శి చిక్కుల వెంకన్న విహెచ్పిఎస్ నాయకులు అచ్చిరెడ్డి సురేష్ లింగస్వామి నరసింహ వృద్ధులు వితంతువులు చేయూత పెన్షన్ దారులు లక్ష్మమ్మ అండాలు నరసమ్మ లింగమ్మ వజ్రమ్మ కమలమ్మ మారమ్మ రాములు నర్సి రెడ్డి మారయ్యమ్మార్పీఎస్ మాంధ్ర గ్రామ శాఖ అధ్యక్షులు పెరిక శ్రీకాంత్ మాదిగ చౌడంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకుపల్లి వేణు మాదిగ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 15** అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని సిపిఐ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న అన్నారు. సోమవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీకి గవర్నర్ వస్తున్న సందర్భంగా ఆయనను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకో బోమని అన్నారు. ప్రశ్నించే గొంతులు ఆపడానికి చేస్తున్న ముందస్తు అరెస్టులను ఆయన ఖండించారు.






# నిరుపేదల ఆరోగ్యానికి ఆసరా సీఎం సహాయనిధి!!

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆవుల సుందర్ యాదవ్



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** నిరుపేద కుటుంబాల ఆరోగ్యానికి ఆసరాగా నిలిచేది సీఎం సహాయనిధి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆవుల సుందర్ యాదవ్ పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన ఈరమళ్ళ చంద్రకళ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ఓ ఆసుపత్రిలో చికిత్స పొందారు. అధిక వైద్య ఖర్చులు భరించలేకపోవడంతో కుటుంబ సభ్యులు సంబంధిత పత్రాలతో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వద్ద సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఆమెకు ప్రభుత్వం నుండి రూ.60 వేల ఆర్థిక సాయం మంజూరైంది. ఈ. మంజూరైన చెక్కును సోమవారం బాధితురాలి ఇంటికే వెళ్లి ఆయన అందజేసి మాట్లాడారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ప్రభుత్వం కార్పోరేట్ వైద్యం అందించేందుకు కృషి చేస్తుందన్నారు. వివిధ అనారోగ్య కారణాల కారణంగా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులను ఆదుకునేందుకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం చేస్తూ అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రతిఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వలిగొండ సోమయ్య, మెట్టు నాగశంకర్, మెట్టు నరసింహ, దేశపాక మధు, రూపని గణేష్, పొలిమేర శంకర్, ఆకుల నరసింహ, అన్నెపు కార్తీక్, ఆవుల పెద్దులు, బొడ్డు రామలింగం, దేవరకొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ నాయకుడు కొలను వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని పేరేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు కొలను వెంకటేష్ గౌడ్ తన జన్మదిన వేడుకలను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో నార్కట్ పల్లిలోని చిరుమర్తి నివాసంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుమర్తి ఆయనను శాలువాతో సత్కరించి, తనతో కేక్ కట్ చేయించారు. మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిరుమర్తి మాట్లాడుతూ వెంకటేష్ గౌడ్ పార్టీ పట్ల అంకితభావంతో పని చేస్తున్నారని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వేడుకకు హాజరైన పలువురు పార్టీ శ్రేణులు వెంకటేష్కు శాలువాలు కప్పి, కేకు తినిపిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆరూరి స్వామి, మారగోని శివశంకర్ గౌడ్, ఆనగంటి కిరణ్, అంతటి శివకుమార్, సింగె ఆంజనేయులు, అంతటి వెంకటేష్, కందుల కిరణ్ కుమార్, రూపని రాంబాబు, కొలను శ్రీను, కత్తుల శ్రీను, బొడిగె శ్రీనివాస్, మేడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాను టీబి రహిత, మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

*ల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త సెప్టెంబర్ 15*

ఒకరోజు నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం అయన మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవంలో పాల్గొన్న అనంతరం, నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదీత్య భవన్లో జిల్లా అధికారులు, ప్రముఖ వ్యక్తులతో లతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ముందుగా రాష్ట్ర గవర్నర్ కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ...... నల్గొండ జిల్లాలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని, జిల్లాలో వైటిపిఎస్, నీటిపారుదల, వైద్య ఆరోగ్య, విద్య ,జల్ జీవన్, ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ పథకం, సమగ్ర శిక్ష అభియాన్, భవిత కేంద్రాలు గ్రామ సడక్ యోజన, టి బి ముక్త్ భారత్, ఆయుష్మాన్ భారత్ ,గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, గృహ నిర్మాణం, ఇందిరమ్మ ఇండ్లు, ఆబ జన జాతీయ యోజన, ఆది కర్మయోగి అభియాన్, తదితర పథకాలపై లెక్కలతో సహా వివరించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ జిల్లాలో శాంతి భద్రతల పై వివరాలను తెలియజేశారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు లయన్ డిస్టిక్ గవర్నర్ మదన్ మోహన్, ఇండియన్ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ పుల్లారావు, వైద్యులు జయప్రకాశ్ రెడ్డి,సామాజిక కార్యకర్త సురేష్ గుప్తా, కవి సగర్ల సత్తయ్య,దుశ్చర్ల సత్యనారాయణ, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కృష్ణ కాంత్ నాయక్, రైతు రాంరెడ్డి,పదవతరగతి జిల్లా టాపర్ విద్యార్థిని అమూల్య, హెచ్ఐవి పై పనిచేస్తున్న సంఘసంస్కర్త మేరీ తదితరులు వారు చేస్తున్న రంగాలకు సంబంధించిన వివరాలను రాష్ట్ర గవర్నర్ కు వివరించారు. జిల్లా అధికారులతో ముఖాముఖి సందర్భంగా జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాసులు జిల్లాలో టీబీ వ్యాధి నివారణకు తీసుకుంటున్న చర్యలు, చికిత్స, తదితర అంశాలను వివరించారు. అనంతరం రాష్ట్ర



గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ క్షయ వ్యాధిని జిల్లాలో సమూలంగా నిర్మూలించేందుకు ఉన్న అడ్డంకులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల్లో టీబీ పట్ల అవగాహన కల్పించాలని, క్షయ వ్యాధి నివారణకు సొసైటీలో అందరినీ భాగస్వామ్యం చేయాలని అన్నారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో కవులు, కళాకారులు , రచయితలు వివిధ రంగాలలోని ప్రముఖులను టీబి ముక్త్ భారత్ లో భాగస్వాములను చేసి వారితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి టీబిని పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలని నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డికి సూచించారు. టి బి నివారణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న టీబి ముక్త్ భారత్ కార్యక్రమానికి భారత ప్రధాని సైతం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం పై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని, గ్రామాలలో సర్పంచ్ లను చురుకుగా పాల్గొనే విధంగా చూడాలని ,కవులు, కళాకారులు, రచయితల ద్వారా సాంఘిక నాటకాలు, నాటికలు ,పద్యాలు,పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించాలని ,టీబికి వ్యతిరేకంగా అందర్నీ భాగస్వాములు చేయాలని సూచించారు. అలాగే నల్గొండ జిల్లాలో గాంజా ఎక్కువ మొత్తంలో ఉందని తెలుసుకొని గాంజా నిర్మూలనలో సైతం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈ రెండు అంశాలపై తో పాటు, మహిళా సాధికారతకు కృషి చేయాలని, ఈ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలని చెప్పారు. కళాకారులు, కవులు, పర్యావరణవేత్తలు సైతం టీబీ ముక్తభారత్ లో పనిచేయాలని కోరారు. విశ్వవిద్యాలయ వీసీలు మొదలుకొని కింది స్థాయి వరకు అందరూ భాగస్వాములు అయితే టీబి, మాదకద్రవ్యాలను పూర్తిగా నివారించవచ్చని, అప్పుడు నల్గొండ జిల్లాను టీబి, మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్ద వచ్చనిఅన్నారు. ముఖ్యమైన పథకాల అమలులో గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకించి మారుమూల గిరిజన ప్రాంతాలపై ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. క్షేత్రస్థాయిలో చివరి మనిషి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ రంగాలలో పని చేస్తున్న ప్రముఖులు వారు సొసైటీకి ఏం చేయగలమో ఆలోచించాలని, ఈ విషయంపై ఎంపీ ప్రత్యేక శ్రద్ధ వహించాలని పునరుద్ఘాటించారు. నల్గొండ జిల్లాలో వైద్యం, ఆరోగ్యం, విద్య పథకాల అమలు పట్ల ఆయన జిల్లా యంత్రాంగాన్ని ప్రశంసించారు. అలాగే పోషణ అభియాన్ తో పాటు, ఇతర పథకాలు బాగా అమలు చేస్తుండడం పట్ల కితాబునిచ్చారు. పౌష్టికాహారం టి బి నివారణ, మాదకద్రవ్య నివారణ, తదితర పథకాలలో సమాజంలోని ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎంపీ రఘువీర్రెడ్డిలు రాష్ట్ర గవర్నర్ ను శాలువా,మేమేంటోతో సత్క రించారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ సూచనల మేరకు నల్గొండ జిల్లాలో టీబి నివారణకు ముఖ్యుల సలహాలు తీసుకోవడమే కాకుండా, జిల్లా యంత్రాంగంతో కలిసి పని చేస్తామని అన్నారు. మిర్యాలగూడ ప్రాంతంలో ఆసియాలోనే అతి పెద్ద రైస్ మిల్లు ఇండస్ట్రీ ఉందని, దీనివల్ల వాతావరణ కాలుష్యం ,టీబి వంటి వ్యాధులు సోకడానికి ఆస్కారం ఉందని ,ఆ ప్రాంతంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించి టీబి నివారణకు కృషి చేస్తామన్నారు. అలాగే పట్టణాలలో గాంజా వాడకం ఎక్కువగా ఉందని, దీనిని నివారించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఏసీపీ మోనిక, డిఎఫ్ఓ రాజశేఖర్ ,రాష్ట్ర గవర్నర్ జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్, జిల్లా అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు , తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులు ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి

**నల్గొండ రూరల్ సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** చేయూత పెన్షన్లన్నీ పెంచుతామని ఎన్నికల సందర్భంలో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ... ఈరోజు నల్లగొండ ఎమ్మార్వో కార్యాలయం పెద్ద ఎత్తున పెన్షన్ దారులతో ముట్టడించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఎస్పి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, విహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పెరిక శ్రీనివాసులు మాదిగ మాట్లాడుతూ... ఎన్నికల సందర్భంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6 వేలు, చేయూత పెన్షన్ దారులకు 4 వేలు పెన్షన్ పెంచే ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ పెన్షన్లు తీసుకుంటున్న పెన్షన్ దారులను మోసం చేసిన రేవంత్ రెడ్డి ఇరవై నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఒక్కమాట కూడా మాట్లాడకుండా 60 లక్షల మంది పెన్షన్ దారులను మరియు కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న పది లక్షల మందిని రేవంత్ రెడ్డి మోసం చేశారని అన్నారు. మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని ఆయన ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి అర్హుడు కాదని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఒక మాట, ఎన్నిక అయిన తర్వాత ఒక మాటగా అబద్ధాల ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచిపోతారని గుర్తు చేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు ఇచ్చిన కార్యచరణతో భాగంగా ఈరోజు వికలాంగులు మరియు చేయూత పెన్షన్ తీసుకునే పెన్షన్ దారులతో ఎమ్మార్వో కార్యాలయం ముట్టడించామని ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. వేలాదిమంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న కూడా రేవంత్ రెడ్డి గారు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఈనెల 20వ తారీఖున గ్రామ గ్రామాన నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రానున్న స్థానిక ఎన్నికలలో పెన్షన్దారులు ఓటుతో తిరగబడతారని ఒక్క పెన్షన్ దారుడు కూడా కాంగ్రెస్ కు అనుకూలంగా ఓటు వేయరని హెచ్చరించారు. ఇప్పటికైన ముఖ్యమంత్రి మొండి వైఖరి విడిచిపెట్టి 60 లక్షల మంది చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని మరియు కొత్తగా పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నా పది లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నల్గొండ ఎమ్మార్వో కార్యాలయ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కురుపాటి కమలమ్మ,ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు మాసారం వెంకన్న మాదిగ, జిల్లా నాయకులు చిలుముల జెలంధర్, జిల్లా అధ్యక్షులు మచ్చ గిరి, బుర్ర నాగయ్య, నరేష్ చారి, నగేష్, విజయ్, నర్సింహా, ఇదయ్య, రమేష్, లక్ష్మి ్మ, రేణుక, బక్కమ్మ, రాములమ్మ, జనమ్మ తదితరులు పాల్గొన్నారు.






## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవానికి" అన్ని ఏర్పాట్లు చేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ



**నల్గొండ ప్రభాతవార్త సెప్టెంబర్ 15** ప్రజాపాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సోమవారం సాయంత్రం ఆమె జిల్లా అది .కారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఈ నెల 17న ఉదయం 10 గంటలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, అనంతరం మంత్రి జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తారని తెలిపారు. ఆయా శాఖల అధికారులు వారి శాఖల ప్రగతికి సంబంధించిన వివరాలను తక్షణమే సిపిఒకు పంపించాలని చెప్పారు. వేడుకలు నిర్వహించే పరేడ్ గ్రౌండ్లో డయాస్, తాగునీరు, టెంట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, లైటింగ్, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, సీటింగ్, వేడుకలకు ప్రముఖులను ఆహ్వానించడం, ఇన్విటేషన్ కార్డ్స్, తదితర అన్ని పనులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే ప్రారంభించాలన్నారు. సమయం తక్కువగా ఉన్నందున మంగళవారం నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. జిల్లా అధికారులందరూ వారి సిబ్బందితో సహా వేడుకలకు హాజరు కావాలన్నారు. సంక్షేమ శాఖల అధికారులు విద్యార్థులను వేడుకలకు తీసుకురావాలని చెప్పారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ పలు సూచనలు చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా అధికారులు, నల్గొండ ఆర్ డి ఓ , మున్సిపల్ కమిషనర్, తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలి

**నల్గొండ టౌన్ సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానంలో భాగంగా ప్రీ ప్రైమరీ స్కూలును ప్రవేశపెట్టి అంగన్వాడీ వ్యవస్థను పరోక్షంగా నిర్వీర్యం చేసే కుట్రను తిప్పి కొట్టాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి.. డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడీ టీచర్స్ !! హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ పెద్ద గడియారం సెంటర్లో మంత్రి క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ.. ప్రీ ప్రైమరీ, పి.ఎం.శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించాలని, బోధనా బాధ్యత అంగన్వాడీ ఉద్యోగులకు కల్పించాలని, ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేస్తూ ఒకే ఆన్లైన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, 5 జి నెట్వర్క్ కలిగిన మొబైల్ ఫోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మానిఫెస్టో లో పెట్టిన అంగన్వాడీల వేతనం 18 వేలు, పి.ఎఫ్.అమలు చేయాలని, ఐసిడిఎస్ మంత్రి హామీ ప్రకారం 24 రోజుల సమ్మె కాలం వేతనాలు ఇవ్వాలని, రిటైర్మెంట్ జి ఓ 8 ను సవరించి పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ తక్షణమే అమలు చేయాలని కోరారు 3 నెలల పీఆర్సీ, మినీ టీచర్స్ కు 11 నెలల ఏరియర్స్ చెల్లించాలని విజ్ఞప్తి చేశారుఅక్టోబర్ 8 న రాష్ట్ర వ్యాప్త సమ్మె, జిల్లా కేంద్రాలలో 5 కిలోమీటర్లు పాదయాత్రలు చేయాలని, 17 నుండి ఫోన్లు అధికారులకు ఇచ్చేసి రిజిస్టర్స్ లో రాస్తూ ఆన్లైన్ సమ్మె నిర్వహించాలని రాష్ట్ర కమిటి నిర్ణయించినదాని అంగన్వాడీలంతా ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పొడిసెట్టి నాగమణి కార్యదర్శి బొందు పార్వతి, వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి ్మ, భువనగిరి జిల్లా కార్యదర్శి రమ, ఉపాధ్యక్షులు మణెమ్మ వివిధ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు సునంద, సైదమ్మ, ఫాతిమా, సరితా, స్వప్న, స్వరాజ్యం, సముద్రమ్మ, సుభాషిని, సునంద, ఎల్లమ్మ, జానమ్మ, సంధ్య, సిఐటియు నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, అవుట రవీందర్, లకపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలు ఇండ్లపై జాతీయ జెండాను ఎగరేయాలి

**మాజీ ఎమ్మెల్యే, ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ కొమ్మిడి నర్సింహారెడ్డి పిలుపు.**

*బీబీనగర్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు తమ తమ ఇండ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ కొమ్మిడి నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 అనేది ఒక తేదీ కాదని తెలంగాణ కు నిజమైన స్వతంత్రం సిద్ధించిన రోజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన తెలిపారు. పరాయి ఆధిపత్య శక్తులను ఖండించే క్రమంలో కొందరు రాజకీయ నాయకులు సెప్టెంబర్ 17 ను రాజకీయాలకు వాడుకుంటున్నారన్నారని పేర్కొన్నారు. ఒకరిని ఖండించడంకోసం మం ొకరిని ఎత్తుకోవడం చేస్తున్నారన్నారు. ఎవరు అవునన్నా కాదన్నా తెలంగాణ ప్రజలకు సెప్టెంబరు 17 ఒక ప్రత్యేకమైన రోజని, తెలంగాణ స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న ఆ రోజును విద్రోహ దినమని కొందరు, విలీనదినమని మరికొందరు వాదిస్తున్నారని పేర్కొన్నారు. కానీ ఈ అవకాశవాద రాజకీయ నాయకులు ఒక మౌలిక అంశాన్ని విస్మరిస్తున్నారు. పార్టీలు, వారి రాజకీయ సిద్ధాంతాలు, వాదోపవాదాలతో నిమిత్తం లేకుండా ఆరోజు తెలంగాణ ప్రజలు సంబరాలు జరుపుకున్నారని గుర్తు చేశారు. భూస్వామ్య, రాచరిక ప్రభువు ప్రజాస్వామిక ప్రభువు ఎలా అవుతాడో ఈ రాజకీయ నాయకులు చెప్పాలనిడిమాండ్ చేశారు. నిజాం హైదరాబాద్‌లో నిర్మించిన మహాసౌధాలు, విశ్వవిద్యాలయాలు ఎస్టాబ్లిష్‌మెంట్ కోసమే, సామాన్య జనంకోసం కాదన్నారు. అలాగే చెరువులు తవ్వించి, ప్రాజెక్టులు కట్టించినా అంతిమంగా అవి నైజాం, ఆయన తాబేదార్లకే ఉపయోపడ్డాయని తెలిపారు. తెలంగాణలో నిజాం పాలనలో ఉన్నది పచ్చి భూస్వామ్య సమాజం. అత్యంత హేయమైన వెట్టిచాకిరీ, దాస్యం, దోపిడీ, అప్రజాస్వామిక ధోరణులకు తెలంగాణ వేదికైందని అన్నారు. తెలంగాణ ప్రజలు బలయ్యారు. పటేల్, పట్వారీ, భూస్వామి ఏది చెప్పితే అదే చెలామణి అయ్యిందని అన్నారు. ఎన్నికలు లేవు, ప్రజాప్రతినిధులు లేరు.



దొరలు, భూస్వాములు, దేశ్‌ముఖులు జనాన్ని ఎంతగా పీడించుకుతిన్నారో, ఎంతగా పెత్తనం చెలాయించారో నేటి పాలకులు, రాజకీయ నాయకులు తెలుసుకోవాలని సూచించారు. భూస్వామ్య కుటుంబాల నుంచి వచ్చిన అతి కొద్దిమంది నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా గళమెత్తి గర్జించి ప్రజల పక్షాన నిలబడి పోరాడిన మాట వాస్తవం అని అన్నారు. నిజాం ప్రజాస్వామిక వాది కాదు ఆ రోజు అటు హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కానీ, ఇటు కమ్యూనిస్టు పార్టీగానీ పోరాడింది నిజాం నుంచి విముక్తి పొందడం కోసమే. అందుకే 1948 సెప్టెంబరు 17న కేంద్రం పంపిన సేనలు హైదరాబాద్‌ను స్వాధీనం చేసుకున్నప్పుడు తెలంగాణ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి తెలిపారు. సీమాంధ్రుల గుప్పిట్లో బందీ అయిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పుడు 2014 జూన్ 2న ఎంత సంబురపడ్డారో, నిజాం, అతని సైన్యం చేరవీడిన సెప్టెంబర్ 17వ తేదీన కూడా నాటి తెలంగాణ ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఇంత కంటే ఎక్కువగా సంతోషించారని కొమ్మిడి నర్సింహారెడ్డి తెలిపారు. భారత సైనిక చర్య వల్ల ఒక భూస్వామ్య ప్రభుత్వం అంతరించి, ఒక జాతీయ ప్రజాస్వామిక ప్రభుత్వానికి బీజం పడటానికి సెప్టెంబర్ 17న తెలంగాణ కు సిద్ధించిన స్వంతత్రమే కారణం అని తెలిపారు. తెలంగాణ అస్తిత్వం ప్రతీకలను పునరుద్ధరించేందుకు కృషిచేస్తామని చెప్తున్న పాలకులు, రాజకీయ నాయకులు రాష్ట్రానికి స్వాతంత్ర్యం వచ్చిన సెప్టెంబర్17వ రోజును ఎలా విస్మరిస్తారని ఆయన ప్రశ్నించారు. ఆగస్టు 15న తెలంగాణ కు స్వాతంత్రం రాలేదని, తెలంగాణకు స్వాతంత్ర్యం సెప్టెంబరు 17న వచ్చింది అనే నిజాన్ని నేటి పాలకులు గుర్తించి భవిష్యత్తు తరాలకు తెలిసేలా సెప్టెంబర్17న తెలంగాణ వ్యాప్తంగా తెలంగాణ స్వతంత్ర వేడుకలను నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని సూచించారు. లేదంటే తెలంగాణ పోరాట చరిత్రను అవమానించడం అవుతుందని కొమ్మిడి నర్సింహారెడ్డి తన ప్రకటన లో పేర్కొన్నారు.

## వికలాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచాలి

**వికలాంగుల హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కే. నాగరాజు**



*బీబీనగర్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచాలని, పెంచిన పింఛన్ ను 2024 జనవరి నుంచే అమలు చేయాలని వికలాంగుల హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రిష్ణ మాదిగ పిలుపు మేరకు వికలాంగులతో కలిసి సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయం ముట్టడి చేశారు. ఈ సందర్భంగాతెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు ముదిరాజ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మద్దూరి నర్సింగ రావు మాదిగ లు మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ రూ, 6 వేలకు పెంచాలని, నూతన పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలకు, నేత, గీత, బీడి కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారులకు రూ.4 వేల పెన్షన్ మంజూరు చేయాలి అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదికారంలోకి వచ్చిన నెలకే పింఛన్లు పెంచుతామని మ్యానిఫెస్టోలో పెట్టి వికలాంగుల ఓట్లతో గెలిచిన తరువాత పెన్షన్ దారుల ఉసే లేకుండా పెన్షన్ దారులను రెండేళ్లుగా మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని లేని యెడల మంద కష్ణమాదిగ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రభుత్వం పైన తిరగబడతమాని హెచ్చరించారు. అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి గొలనుకొండ లాలయ్య, దూసరి కొండల్ గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకులు పొట్ట నవీన్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి పొట్ట మహేష్, జిల్లా కార్యదర్శి మొగిలిపాక సత్తయ్య, పట్టణ అధ్యక్షులు గౌస్కొండ మహేష్,ఒగ్గు నాగరాజు, నాయకులు కాడిగల్ల బాబు రావు, నక్కిర్తి మహేష్, బక్కన్న శంకర్, దేవరకొండ రమేష్,చినగల్ల నరేందర్, మద్దూరి ధనరాజ్,నవీన్,తిక్క నరేష్,గుండె వంశి, బరిగెల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పెంచి హామీ నిలబెట్టుకోవాలి

*అడ్డగూడూరు, సెప్టెంబర్ 15 ప్రభాత వార్త:*



ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచి హామీ నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూరారం రాజు అన్నారు. ఎమ్మార్పీఎస్ పిలుపుమేరకు వికలాంగుల హక్కుల పోరాట సమితి, వృద్ధులతో కలిసి సోమవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టే రెండేళ్లు గడుస్తున్నా పెన్షన్లు పెంచలేదన్నారు. వికలాంగులకు రూ.6వేలు, వృద్ధులకు రూ.4 పెన్షన్ అందించి వారిని ఆదుకోవాలన్నారు. అనంతరం తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఉపాధ్యక్షులు బాలెంల నరేష్, రవి, బాలెంల పరశురాములు, విహెచ్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి పనుమటి సైదులు, చిన్నపాక వెంకటయ్య, వృద్ధులు తీపిరెడ్డి సోమిరెడ్డి మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## గుంతలతో ప్రయాణీకుల ఇక్కట్లు

*వలిగొండ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

మోకాల లోతు గుంతలతో పూర్తిగా పాడైపోయి చెరువును తలపిస్తున్న గోకారంనేలపట్ల బి టి రోడ్డుకు వెంటనే మరమత్తులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, గ్రామశాఖ కార్యదర్శి కవిడే సురేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలలోని గోకారం గ్రామంలో గుంతలమయమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోకారం గ్రామం నుండి రోజు వారీగా హైదరాబాద్ వెళ్లడానికి, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు వెళ్లడానికి, రెవిన్యూ డివిజన్ కేంద్రానికి వెళ్లడానికి ఇదే ప్రధానమైన రోడ్డు కావడం వలన వందలాది మంది ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సుమారు గత 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఈ ఆర్ అండ్ బి రోడ్డు కు ఇప్పటికీ ఎలాంటి మరమత్తు చేపట్టలేదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సొంత మండలం కాబట్టి వర్షా కాలంలో పాడైపోయిన రోడ్ల అన్నింటిని మరమత్తులు చేపట్టాలని లేదంటే ప్రజాక్షేత్రంలో ప్రజాహగ్రహానికి గురి కావాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సిరిపంగి శ్రీరాములు, దేశపాక బాబు, నారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.




## నిరుపేదకు సన్ రైజ్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

*బీబీనగర్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*



నిరుపేద కుటుంబానికి సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా నిలిచారు. మండలంలోని చిన్న రావులపల్లి గ్రామానికి చెందిన కార్పెంటర్ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్న మద్దోజు కృష్ణమాచారి కి రెండు నెలల క్రితం ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగింది. కృష్ణమాచార్యకి స్కూలుకు వెళ్లే బాబుతో పాటు స్కూలు ముందు బడ్డీ కొట్టు నడుపుకుంటూ అతని భార్య జీవనం సాగిస్తున్నారు. భర్త ఓపెన్ హార్ట్ సర్జరీ కావడంతో కార్పెంటర్ పనిచేయలేక భర్త, స్కూలుకు వెళ్లే చిన్న కుమారుడు, బడ్డీ కొట్టు నడుపుకునే భార్య మొత్తానికి ఆ కుటుంబం ఆర్థికంగా చిన్న భిన్నమైనది. ప్రతి నెల ఆసుపత్రికి వెళ్లి మందులు తెచ్చుకోవడానికి కూడా డబ్బులు లేక ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ట్రస్టు సభ్యులైన ఎన్. రామయ్యకు బాధితుడు తన బాధను తెలుపగా వెంటనే సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ 20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వై. సుందర రావు, ఎం. శ్రీకాంత్, ఆల్వ వీరారెడ్డి, ఎన్. రామయ్య, జే. రమేష్, బి. రాధిక, వి. వాసు రెడ్డి తదితరులు ఉన్నారు.

## సమాజ నిర్మాతలు గురువులే
## ఎం.పీ.డీ.వో రాములు రామన్నపేటలో ఘనంగా
## ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



*రామన్నపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

సమాజ నిర్మాతలు గురువులే అని స్థానిక ఎం.పీ.డీ.వో రాములు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను మండల విద్యాధికారి గవ్వజ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్య, నడవడిక నేర్పినపుడే వారు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని తద్వారా సమాజం మంచి మార్గంలో పయనిస్తుందని అన్నారు. గురువు నుంచి లభించే విద్య, మార్గదర్శనం ఎంతో అవసరమని, గురువులేని విద్య గుడ్డిదని, రేపటి రోజు విద్యార్థి ఎలా తయారవ్వాలో అది గురువు అందించే విద్య ద్వారానే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. అనంతరం సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సింగిల్ విండో చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి మాట్లాటుతూ గురువులు లేకుండా సరైన విద్యను పొందలేమని గురువే రేపటి సమాజ నిర్మాతలని అన్నారు. అనంతరం పురస్కార గ్రహీతలను మెమెంటో, ప్రశంసాపత్రం.శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, దొడ్డి స్వామి, శేఖర్, శేషాచారి, జి.హెచ్.ఎంలు విజయమాధవి, హనుమంతరావు, భవాని, వివిధ సంఘాల బాధ్యులు లింగాచారి, బాసరాజు యాదగిరి, పాల్వంచ హరికిషన్, వెంకట్ రెడ్డి, ఉయ్యావ భిక్షమయ్య, బొడ్డుపల్లి రాములు , రహీం, అనిల్ కుమార్, ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలు, విజయకుమార్, పిచ్చిరెడ్డి, మంగమ్మ, జ్యోతి, భూపాల్, రేణుక, శ్రీనివాస్ రెడ్డి, వరలక్షి ్మ, శ్రీలత, రాంమోహన్, శివపార్వతి, భద్రయ్య, శేఖరయ్య వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్లు పెంపు అమలుపై తహాశీల్దార్ కార్యాలయ ముట్టడి

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా అన్ని రకాల చేయుత పెన్షన్లను వెంటనే పెంచాలని కోరుతూ సోమవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయాన్ని పెన్షన్ దారులతో కలిసి ముట్టడించినట్లు మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ధైద సత్యం మాదిగ, విహెచ్ పి ఎస్ జిల్లా కార్యనిర్వాహా క అధ్యక్షులు అహ్మద్ ఖాన్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6000/ చేయూత పెన్షన్ ధరలకు 4000 రూపాయల పెన్షన్ పెంచుతామన్న హామీ ఇచ్చి 20 నెలలు గడిచినప్పటికీ ప్రభుత్వం మాట నిలుపుకోలేదన్నారు. వివిధ కేటగిరీలకు చెందిన 60 లక్షల మంది పెన్షన్ దారులు, కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న 10 లక్షల మందిని ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరు ఉధృతం చేస్తామన్నారు.



అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దారు శ్రీరాములు సురేష్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ జిల్లా ఇన్చార్జి మోహన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు రాజ్ కుమార్, వివిధ కుల, ప్రజా సంఘాల నాయకులు ధైద శ్రీనివాస్,ధైద వెంకట్, ధైద శరత్, మదన్ నాయక్, దర్శనం సైదులు, నరసింహ, శీను, అప్సర్, జా న కమ్మ, భద్రారెడ్డి, విజయ్, ఖలీల్ బాబా తదితరులున్నారు.

## భాస్కర్ కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తా

*మిర్యాలగూడ: ప్రభాతవార్త:*

గుండె పోటుకు గురై మరణించిన మిర్యాలగూడ టీవీ 5 రిపోర్టర్ దండ భాస్కర్ కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన ఉద్యోగం కల్పిస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఏ అర్సీ ఫంక్షన్ హాల్లో జరిగిన భాస్కర్ సంతాప సభలో నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లతో కలిసి భాస్కర్ చిత్ర పటం వద్ద నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భాస్కర్ కుటుంబ సభ్యులకు తనవంతు సహాయ సహకారం అందిస్తానన్నారు. సంతాప సభకు జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు హాజరై భాస్కర్ తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం



తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు స్కైలాబ్ నాయక్. పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి. గాయం ఉపేందర్ రెడ్డి.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు. పొదిల శ్రీనివాస్. తాజా మాజీ కౌన్సిలర్లు దేశి రెడ్డి శేఖర్ రెడ్డి. ముదిరెడ్డి నర్సిరెడ్డి. 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి. మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్. మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భార్గవ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ. ఎమ్మెల్యే

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*



మిర్యాలగూడ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ కుటుంబాన్ని సోమవారం నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ). ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి పరామర్శించారు. ఈనెల 10న భార్గవ్ తల్లి మల్లేశ్వరమ్మ మరణించడంతో వారి స్వగృహం వద్ద మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగిడి రామలింగ యాదవ్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తల కొప్పుల సైదులు. మండల అధ్యక్షులు బసవయ్య గౌడ్. నాయకులు మన్నెంలింగారెడ్డి నరసింహారెడ్డి. బొంగరాల కిరణ్. డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్. మలగం రమేష్. ఉదయ భాస్కర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

దామరచర్ల మండలం కొత్తపేట గ్రామానికి చెందిన ధనావత్ సాయిసిద్ధును అక్ర ంమంగా అరెస్ట్ చేసి వేదింపులకు గురి చేసిన వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ న్యాయవాది రవినాయక్, సాయిసిద్ధు కుటుంబ సభ్యులు సోమవారం హైద్రాబాద్లో ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిసిద్ధును ఒక కేసు విషయంలో పోలీసులు అత్యుత్సాహంతో అధికార పార్టీ నాయకుల మాటలు విని అతని భార్యను కులం పేరుతో దూషించి సాయిసిద్ధును పోలీసే స్టేషన్లో అర్ధేర్లోని చీకటి రూమ్లో కాళ్లను తాళ్లతో కట్టి అరికాళ్లపై విపరీతంగా కొట్టారన్నారు. సాయిసిద్ధును అక్రమంగా అరెస్ట్ చేసి విపరీతంగా కొట్టిన ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి. ముగ్గురు పోలీస్ సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి నిరోధక చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రకాష్ నాయక్. నాయకులు శ్రీనునాయక్ తదితరులు ఉన్నారు.



## యూరియా పక్కదారి పట్టలేదు

రైతులకు పంపిణీ చేశాం. ఇంచార్జి ఏ డి ఏ సైదా నాయక్.

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 15 ప్రభాతవార్త.*



మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్) గన్ మెన్ నాగు నాయక్ లారీ యూరియా లోడ్ లు పక్కదారి పట్టించినట్టు వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని, ఎలాంటి అవకతవకలు జరగలేదని యూరియాను రైతులకు అందించినట్లు మిర్యాలగూడ ఇన్చార్జి ఏ డి ఏ దీరావత్ సైదా నాయక్ తెలిపారు. సోమవారం స్థానికంగా ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ గత నెల 28న మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామంలో ఉన్న నాగార్జున జిల్లా సహకార కేంద్ర సొసైటీకి లారీ లోడ్ యూరియా కేటాయింపు జరిగిందని, ఆ యూరియా అదే సొసైటీ పరిధిలోని రైతులకు అందించామని తెలిపారు. మండలానికి కేటాయించిన యూరియా సక్రమంగానే రైతుల కందించామన్నారు. ప్రస్తుత వానాకాలం సీజన్ లో మాడుగుల పల్లి మండలం లో 44 వేల ఎకరాలలో పంట సాగుచేసినట్లు , 9 సొసైటీల ద్వారా ఇప్పటికీ 69. 93మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశామన్నారు. ఇంకా 200 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని.అందించేందు కు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కుక్కడం లో ఉన్న డీలర్ యూజ్ ఇవ్వడం లేదన్న ఫిర్యాదు మేరకు అధికారులు తనిఖీ చేసి యూరియా అందరికీ అందించేలా చర్యలు తీసుకున్న మన్నారు. మిర్యాలగూడ వ్యవసాయ డివిజన్ లో18,500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు 11,023 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారులు శివరాంకుమార్, కిషోర్ నాయక్, ఋ సేంద్రమణి, గుర్రం సరిత. ఏ ఈ ఓ లు అజ్మీర సైదులు నాయక్. రమేష్ నాయక్ తదితరులున్నారు.




## వికలాంగులు, వితుంతులు, వృద్ధుల పెంచన్లు పెంచాలి




*.మోతె..సెప్టెంబరు15 ప్రభాత వార్త..*

ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు సోమవారం మోతె మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు వికలాంగులు మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు బైరపంగు విజయ్ మాట్లాడుతు వృద్ధులకు, వితంతులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పించన్లు పెంచేంత వరకు ఎమ్మార్పిఎస్ పోరాటం ఆగదన్నారు. వికలాంగులకు 6వేలు,వితంతులకు,వృద్ధులకు, ఒంటరి మహిళలకు 2 వేల నుంచి నుంచి 4వేలు పెంచన్లు పెంచాలన్నారు.పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మోతె తహశీల్దార్ ఎం వెంకన్నకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గురిజాల వెంకన్న, బొల్లికొండ వెంకన్న, యాతకుల ప్రభాకర్, బొర్ర సునీల్, గుల్ల యల్లయ్య,ధైద శ్రవన్,తదితరులు పాల్గొన్నారు

## యూరియా కోసం రైతుల రాస్తారోకో.

*.మోతె, సెప్టెంబర్ 15 ప్రభాత వార్త..*



సర్వారం సొసైటీ పరిధిలోని ఉన్న మామిళ్లగూడెం కేంద్రంలో యూరియా కొరత పై మండల రైతులు సోమవారం సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. దీంతో రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.అవసరమైన యూరియా సమయానికి అందక తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపి, ప్రతి రైతుకు యూరియా అందిస్తాం అని హామీ ఇచ్చారు.పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చి, రహదారిపై నిలిచిన వాహనాలను క్లియర్ చేశారు. అధికారుల హామీ తర్వాత రైతులు ధర్నాను విరమించి వెళ్లిపోయారు.

## యూరియా అక్రమ దందా పై విచారణ జరపాలి

*మాడుగులపల్లి, సెప్టెంబర్ 15ప్రభాత వార్త*

యూరియా అక్రమదారి మల్లింపు పై విచారణ జరిపి, దోషులపై చర్యలు తీసుకోవాలని, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులపై, అధికారులపై వస్తున్న ఆరోపణలపై, విచారణ జరిపి నిజాలు రాబట్టాలని, నిధితులను గుర్తించి వారికీ శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని,బీజేపీ ప్రభుత్వం రైతుల పక్షానా యూరియాను అందిస్తుంటే, కాంగ్రెస్ నాయకులు, అధికారులు యూరియా కొరతను సృష్టిస్తూ కేంద్రాన్ని బద్నాం చేస్తున్నారని,బీజేపీ కిసాన్ మండల కేంద్రంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి ప్రశ్నించారు.అయన వెంట బీజేపీమండలపార్టీఅధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి, మొదలగువారున్నారు. .



# యూరియా సరఫరా లో ప్రభుత్వం విఫలం...

*నేరేడుచర్ల సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

రైతులకు యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు, సోమవారం నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘంఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం తాహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ, ఇంకెన్నాళ్లు ఈ యూరియా కష్టాలు అని ప్రశ్నించారు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యూరియా కోసం అన్నదాత రైతన్న గోస పడుతున్నా రాష్ట్రంలోని బిజెపి నేతలు చోద్యం చూస్తున్నారనీ కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి



యూరియా తెచ్చే పరిస్థితి కనిపించడం లేదని, ఇప్పటికైనా రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి యూరియా తేవడమా లేదా తమ పదవు లకు రాజీనామా చేయడమా అనేది తేల్చుకోవాలని ఆయన అన్నారు. పండించిన పంటకుగిట్టుబాటు ధరను చట్టబద్ధత చేయలేని అసమర్ధ ప్రభుత్వానికి.... రైత్నాగానికి సరిపడా యూరియా సరఫరా చేయలేని ప్రభుత్వానికి పాలించే హక్కుఉన్నదా అని ఆయన ప్రశ్నించారు, ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాస రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ౣ నేరేడుచర్ల పట్టణ మాజీ కార్యదర్శి ముత్యాల భాస్కర్ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, ఎస్.కె మదార్ బుద్ధా సంతోష్ లక్ష్ ౣణరావు బత్తుల నగేష్ వెంకటయ్య రామయ్య విజయలక్ష్మి ౣ పాల్గొన్నారు

# అంగన్వాడీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 16, ప్రభాత వార్త :*

రాష్ట్రంలో ప్రి ప్రైమరీ, పీఎం శ్రీవిద్య ను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించి అంగన్వాడీ ఉద్యోగుల, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు. శ్రామిక మహిళ కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి ౣ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హుజూర్ నగర్ పట్టణం లో సోమవారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కై మంత్రులఇళ్ళ ముందు ధర్నా కార్యక్రమంలో భాగంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇంటి ముందు ఆందోళన ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఐసిడిఎస్ తోపాటు ప్రభుత్వ విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీ ర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్య విధాన చట్టాన్ని తెచ్చిందని విమర్శించారు. గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత



కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు అనేక హామీ లు ఇచ్చి అమలు మరిచారని విమర్శించారు. మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అంగన్వాడీ టీచర్స్ కు 18 వేల రూపాయలు వెంటనే మంజూరు చేయాలన్నా రు. ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలో విద్యా బోధనల బాధ్యత అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కి ఇవ్వాలని ఒకే ఆన్లైన్ యాప్ ఉండే విధంగా వెంటనే నిర్ణయం చేసి 5 జి నెట్వర్క్ తో కూడిన మొబైల్ ఆండ్రాయిడ్ ఫోన్లను టీచర్స్ అందజేయాలని అన్నా రు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులనుభర్తీ చేసి సీనియారిటీకి ఇంక్రిమెంట్స్ సుప్రీంకోర్టు తీర్పు ఉద్యోగులకు గ్రాడ్యుటి చెల్లించి రిటైర్డ్ అయిన అంగన్వాడీ ఉద్యోగులకు ఎలాం టి శరతులు లేకుండా ఆసరా పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. అంగన్వాడీలకు తక్షణం బిఎల్ఓ డ్యూటీనీ రద్దు చేసి అదనపు పనివారాన్ని తగ్గించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల సమస్య లు పరిష్కరించని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక ఉద్యమాలకు పిలుపునిస్తామని వారన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం. శీను, ఎస్ రాధాకృష్ణ, వట్టెపు సైదులు మిట్టగనుపుల ముత్యాలు,, షేక్ యాకూబ్, అంగన్వాడి నాయకురాల్లు భాస్కరమ్మ స్వరూప, ధనలక్ష్మి ౣ, నాగలక్ష్మి ౣ లింగమ్మ, శారద, విజయలక్ష్మి ౣ నాగేశ్వరమ్మ, ప్రియాంక శ్రీలత తిరపయ్య తదితరులు పాల్గొ న్నారు

## మా గ్రామానికి రేషన్ షాప్ మంజూరు చేయండి

## గారకుంట తండా గ్రామస్తుల వినతి



*గరిడేపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :*

గరిడేపల్లి మండలంలోని గారకుంట తండా గ్రామానికి నూతన రేషన్ దుకాణాన్ని మంజూరు చేయాలంటూ సోమవారం హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. గార కుంట తండా గ్రామం ప్రత్యేక గ్రామపంచాయతీ అయినప్పటికీ ఇప్పటివరకు రేషన్ దుకాణం మంజూరు కాలేదని గ్రామానికి చెందిన బానోతు రమేష్ నాయక్ గుగులోతు బాలకృష్ణ లు తెలిపారు. గ్రామంలో 350కు పైగా రేషన్ కార్డులు ఉన్నాయని సుమారు 2000 మంది జనాభా కలిగి ఉన్న గ్రామపంచాయతీకి రేషన్ షాపు లేకపోవడం బాధాకరమని తెలిపారు. ప్రస్తుతం పరెడ్డిగూడెం గ్రామంలో ఉన్న రేషన్ షాపుకు వెళ్లి గ్రామస్తులు బియ్యం తెచ్చుకోవాల్సి న పరిస్థితి ఉందన్నారు. గారకుంట తండా గ్రామం నుంచి పర్ రెడ్డిగూడెం గ్రామానికి వెళ్లేందుకు ఎలాంటి రవాణా సౌకర్యం లేదని దీంతో రేషన్ సరుకుల కోసం గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, రేషన్ బియ్యం తెచ్చుకునేందుకు మూడు కిలోమీటర్లు నడిచి వెళ్లి తీసుకోవాల్సి న పరిస్థితి ఉందన్నారు. గిరిజనుల పరిస్థితులను అర్థం చేసుకొని అధికారులు వెంటనే రేషన్ షాప్ మంజూరు చేయాల్సిందిగా వారు కోరారు. కార్యక్రమంలోనవీన్, రామకోటి, జలంధర్, నెహ్రూ, సుధాకర్ పాల్గొన్నారు.

## అప్పారావు అరుణ ల మృతి బాధాకరం



*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 16, ప్రభాత వార్త*

:హుజూర్నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గెల్లి అర్చన రవి అత్తామామలు కాంగ్రెస్ నాయకులు గెల్లి రవి తల్లిదండ్రులు గెల్లి అప్పారావు అరుణ ల అకాల మృతి తీవ్ర మనో వేదనకు గురి చేసిందని బిజెపి పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం దివంగత గెల్లి అప్పారావు నివాసానికి వెళ్లి దంపతుల పూలమా లలు వేసి నివాళుల ర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ దివంగత అప్పా రావు రైస్ మిల్లర్ గా, వర్తక సంఘం, సామాజిక సేవకుడిగా గొప్ప మనసున్న వ్యక్తి అని కొనియాడారు గెల్లి రవి అర్చన దంపతులను ఈ సందర్భంగా పరామర్శించి చనిపోయిన అప్పారావు అరుణ దంపతుల ఆత్మల కు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. అనంతరం ఆయన అకస్మాత్తుగా మృతి చెందిన పట్టణానికి చెందిన దొంతిరెడ్డి రామిరెడ్డి నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల గుండె చికిత్స ఆపరే షన్ చేయించుకున్న బి ఆర్ ఎ స్ వి కార్మిక సంఘ నాయకుడు పచ్చిపాల ఉపేందర్ ను పరామ ర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## హుజూర్ నగర్ వార్త

## మేడవరం లో ఉచిత కంటి వైద్య శిబిరం



*నేరేడుచర్ల సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం మేడవరం గ్రామంలో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు, మేడవరం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో కంటి పరీక్షలు చేయించుకున్నారు, అవసరమైన వారికి లయన్స్ క్లబ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి వారి సహకారం తోఉచితంగా ఆపరేషన్ చేయించడానికి ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కీత కనకారావు, కోశాది కారి సరికొప్పుల నాగేశ్వర రావు, గ్రామకార్యదర్శి సత్యనారాయణ రెడ్డి సభ్యులు బాల వెంకటేశ్వర్లు ,పారేపల్లి సత్యనారాయణ,కట్టా కృష్ణా రావు,అరిబండి మధు,కర్ణం కొండయ్య రాకేష్, గిరి, బాలకృష్ణ, విజయలక్ష్మి ౣ గ్రామస్తులు పాల్గొన్నారు

## పెన్షన్లు పెంపు చేయాలని తహసిల్దార్ కార్యాలయం ముట్టడి

*నేరేడుచర్ల సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ల రూపాయల ను పెంపు చేయాలని సోమవారం నేరేడుచర్ల తాసిల్దార్ కార్యాలయాన్నిఎంఆర్ పి ఎస్ విహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో ముట్టడి చేసి తాసిల్దార్ సురగి సైదులుకు వినతి పత్రాన్ని అందజేశారు, వికలాంగుల, వృద్ధుల చేయూత పెన్షన్ దారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు 4000నుండి 6000 వృద్ధుల కు, చేయూత పెన్షన్ దారులకు 2000నుండి 4000ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ కుమార్ జిల్లా ఎం ఎస్ పి ప్రధాన కార్యదర్శియడవల్లి చంద్రయ్య ప్రధాన కార్యదర్శి మిడత పెళ్లి శ్రీను ఎం.ఎస్.పి మండల అధ్యక్షులు మచ్చ శ్రీను వింజమూరు పున్నయ్య లక్ష్ ౣణరావు గజగంటి రాము నాగేశ్వరావు వేణు శంకర్ గురవయ్య సతీష్ కీసర బూబు లక్ష్మి ౣ వెంకటరమణ పుష్ప తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ విమోచన దినోత్సవం



*నేరేడుచర్ల సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

ఈనెల 17న తెలంగాణ విమోచన దినోత్స వాన్ని నేరేడుచర్లలో బిజెపి ఆధ్వర్యంలోనిర్వహించనున్నట్లు పట్టణ బిజెపి అధ్యక్షుడు కొనటం నాగిరెడ్డి తెలిపారు, సోమవారం స్థాని బిజెపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్స వం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులను స్మరించుకోవాలని, అదే రోజు ప్రధానమంత్రి నరేం మోడీ పుట్టినరోజు సధర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 02 వరకు రక్తదాన శిబిరాలు ,స్వచ్ఛభారత్ లో భాగంగా గుడి, బడి శుభ్రత , పేదలకు పండ్ల పంపిణీ , మొక్కలు నాటి దీన్ దయాళ్ జీ కి నివాళులు అర్పించానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారుఈ సమావేశంలో నేరేడుచర్ల పట్టణ సేవాపక్ష టౌన్ కన్వీనర్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, ప్రోగ్రామ్ ఇన్ చార్జి తాళ్ళ నరేందర్ రెడ్డి, కో కన్వీనర్లు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, బుస్సా విమల, కృష్ణవేణి, ఆఫీస్ ఇంచార్జ్ దేవి రెడ్డి నాగిరెడ్డి,నాయకులు ఉరిమళ్ళ రామ్మూర్తి, నెమ్మోజు శ్రీరాములు, కాంపల్లి నారాయణ రెడ్డి, కె.నర్సిరెడ్డి

## కెనాల్ పునః ప్రారంభంతో ఆలేరు సస్యశ్యామలం

ఆలేరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:

కెనాల్ పునః ప్రారంభంతో ఆలేరు సస్యశ్యామలమవుతుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం ఆలేరు మండలం కంది గడ్డ తండా పరిధిలో భూ సమస్యల కారణంగా ఏండ్లుగా నిలిచిపోయిన కెనాల్ పనులను పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కెనాల్స్ పూర్తయితే అశ్వరావుపేట రిజర్వాయర్ నుండి వచ్చే నీరు ద్వారా మందనపల్లి,సాయిగూడెం,కందిగడ్డతండా, టంగుటూరు, శారాజిపేట,కొల్లూరు,గ్రామాల చెరువులో నిండుతాయని అన్నారు.బిక్కేరు వాగులో సాయిగూడెం చెక్కుడం వద్ద నీరు కలుసుకోవడం తో వేలాది ఎక్కువ హెక్టార్ల భూములకు సాగునీరు అందుతుందని అన్నారు. అశ్వరావుపేట నవాబుపేట రిజర్వాయర్లనుండి వచ్చే సాగునీటి కాలువలు ఆలేరు నియోజకవర్గంలో ఆగిపోయిన భాగాన్ని ఇటీవల ప్రారంభించగా ఇప్పుడు మందనపల్లి చెరువు నిండితే చుట్టుపక్కల గ్రామాల రైతుల పొలాలకు పంటలకు సాగు నీరు నిర్ధారణ కానున్నదనిఅన్నారు. ఈ



కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు,పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్,మాజీ ఎంపీపీ గందమాల అశోక్, మాజీ ఎంపిటీసీ ఆరె ప్రశాంత్,జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, తుంగ కుమార్,మల్లెల శ్రీకాంత్,ఉట్కూరి సురేష్,దుసరి మురళి, దంతురు స్వామి, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా స్థాయికి ఎంపికైన తుర్కపల్లి విద్యార్థిని


తుర్కపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:



వలిగొండ మండలం పులిగిల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అండర్ 14 కబడ్డీ బాలికల విభాగంలో తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన తలారి హెన్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్,ఉపాధ్యాయ బృందం,ఫిజికల్ డైరెక్టర్ మల్లం చంద్రమోళి ఆమెను అభినందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ మంచి క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని అన్నారు.

## కాంగ్రెస్ నూతన కోఆర్డినేటర్ల ఎన్నిక

ఆలేరు,సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :



ఆలేరు మండల కాంగ్రెస్ నూతన కోఆర్డినేటర్లను ఎన్నుకున్నారు. మండల కాంగ్రెస్ కోఆర్డినేటర్ గా సొంతం హరీష్ కు ఆర్డినేటర్ గా కో కో ఆర్డినేటర్ గా కొరుటూరు సతీష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు,కొంద్రాజ్ వెంకటేశ్వరరాజు,పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజజ్,మాజీ ఎంపీపీ గంధ మల్ల అశోక్, మాజీ ఎంపీటీసీ ఆరె ప్రశాంత్ గౌడ్, ఊట్కూరి సురేష్,కర్రె అజయ్,పత్రె రమేష్,ఆలేరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు,బండపల్లి మహేష్, ఉపాధ్యక్షులు, అందె అఖిల్,ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు గంధమల్ల నవీన్, చిలుకూరు సురేష్,చెరుకూరి పరమేష్, చిరబోయిన బాలకృష్ణ, కలకుంట్ల కరుణాకర్,గండికోట సంతోష్,ఉదయ్,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు,వృద్ధులకు పెన్షన్లు పెంచాలి

మోటకొండూర్ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:



కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఎన్నికల ముందుదివ్యాంగులకు 6వేలు, వృద్ధులకు 4 వేల రూపాయలు,పెన్షన్లు పెంచుతామని చెప్పి 2 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ అమలు చేయలేదని ఎంఆర్‌పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఎంఆర్‌పిఎస్ ఇంచార్జి లు బీరు మహేందర్,నల్ల చంద్రస్వామి లు ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ తహసీల్దార్ కార్యాలయంలో మహాధర్నా నిర్వహించి వివిధ డిమాండ్ లతో కూడిన వినతి పత్రం తహసీల్దార్ నాగదివ్య కు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వృద్ధులకు దివ్యాంగులకు పెన్షన్ విషయంలో మోసం చేసిందని ఓటు బ్యాంకుగా కాకుండా మానవతా దృక్పథంతో చూడాలని లేనిచో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు ఆడెపు శ్రీనివాస్ మాదిగ. గోసంగి పరమేశ మాదిగ, గంధమల్ల మధు మాదిగ, చిటికెల ఉప్పలయ్య మాదిగ, గంధమల శ్రీను మాదిగ ,గంధమల పాండు, బొడ్డుపల్లి వెంకన్న , వి హెచ్ పీ ఎస్ నాయకులు ఎండి ఉస్మాన్, గంజి సత్తిరెడ్డి ,రాములు, ధనమ్మ ,హంసయ్య ,ఐల శంకర్, పానుగంటి నరసింహా ,సకినాల రవి, ఆడెపు బిక్షపతి ,ఆడపు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

రాజపేట, సెప్టెంబర్ 15,ప్రభాతవార్త:



సెప్టెంబర్ 11 నుండి 17 వరకు వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని సి పి ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుర్ల లింగం కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సోమవారం మండలం లోని బేగంపేట గ్రామంలో అమరవీరుల స్థూపాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల శాఖ కార్యదర్శి ఇంజ హేమలత, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్, మండల సహాయ కార్యదర్శి మూలపోశయ్య, మండల రైతు సంఘం అధ్యక్షుడు ఒగ్గు కనకయ్య,బేగంపేట సిపిఐ సహాయ కార్యదర్శి దేవి సత్తయ్య, సిపిఐ కార్యకర్తలు నర్సింగ్ లింగం, మూల బుచ్చిబాబు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 6 పాల బిల్లులు పెండింగ్... దసరా కైనా ఇస్తారా?

రాజాపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:



మదర్ డైరీలో ప్రతి సెంటర్ కి సుమారు 6 బిల్లుల పెండింగ్ లో ఉన్నాయని రాజాపేట పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం చైర్మన్ సందిల భాస్కర్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పాల సెంటర్లో విలేకరులతో మాట్లాడారు. మదర్ డైరీ పాలకవర్గం రైతులకు బకాయి పడ్డ బిల్లులు ఇచ్చే విషయంలోపూర్తిగావిఫలం అయిందని,ప్రతి సెంటర్‌కి సుమారు 6 బిల్లుల పెండింగ్ ఎలా పెడతారని ప్రశ్నించారు. రైతులసొమ్మును వాడుకున్నారని,దసరా పండుగ సందర్భంగా వాడుకున్న డబ్బులకు మిత్తితో సహా రైతులకు డబ్బులు చెల్లించాలని, రైతులకు రావాల్సిన నాలుగురూపాయల ఇన్సెంటివ్ మంజూరు చేయాలని కోరారు.

## అంగన్వాడీ కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

రాజపేట సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:



రాజపేట మండల కేంద్రంలోని రాజాపేట అంగన్వాడికేంద్రంలో సోమవారం అంగన్వాడి టీచర్ రాపాక భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీ వైష్ణవ శ్రీ కృష్ణజన్మాష్టమి సందర్భంగా అంగన్వాడి కేంద్రంనాకు వచ్చే చిన్నారులతో శ్రీకృష్ణుడు గోపిక వేషధారణలతో కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో సంధ్య,స్వప్న, లావణ్య ,పుష్పలత, వరలక్ష్మి, రత్న చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల హామీల సాధనకు కృషి చేస్తా: ప్రభుత్వ విప్

ఆలేరు,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:



ఉద్యమకారుల హామీల సాధనకు కృషి చేస్తానని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉద్యమకారుల కోసం తప్పకుండా అసెంబ్లీలో స్వరమివ్వడంతోపాటు, హామీలు నెరవేర్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుల వేదిక కన్వీనర్ మొరిగాడి వెంకటేష్, కో కన్వీనర్ ఇక్కిరి శ్రీనివాస్, ఆడెపు బాలస్వామి, ఎలగందుల సురేష్, కుడికాల భాను, గుజ్జ అశోక్, సంఘీ నీలయ్య, బందెల సుభాష్, ఎంఏ ఎజాజ్, కట్టిగుమల సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయ ముట్టడి

రాజపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :



మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం వికలాంగులతో పోరాట సమితి చేయూత పింఛన్ దారుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఆధ్వర్యంలోరాజాపేట మండలం తహసీల్దార్ కార్యాలయం ముట్టడి నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వి ఎచ్ పి యస్ ఎంఎస్పీ జిల్లా ఇంచార్జ్ బీరు మహేందర్ మాదిగ మాట్లాడారు. ఈనెల 20వ తారీఖున గ్రామ గ్రామాన నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయం లో స్థానిక అధికారి గారిని కలిసి పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ,జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ,జెరిపోతుల కరుణాకర్ మాదిగ, వి హెచ్ పి యస్ మండల అధ్యక్షులు కలకుంట్ల రమేష్,భూపతి రమేష్ రజక, ఇంజ ప్రభాకర్ మాదిగ, దుబాసి నర్సింహ్మా,ఇటికలా మహేందర్, లక్ష్మీ, నర్సమ్మ,ఎల్లమ్మ దేవమ్మ ,మాదిగ, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల కు,చేయూత పెన్షన్ వెంటనే పెంచాలి

*తిరుమలగిరి సెప్టెంబర్ 15 ప్రభాత వార్త.*




కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6000/ మరియు చేయుత పెన్షన్ దారులకు 4000/ వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారుకార్యక్రమాన్ని ఉద్దేశించి వేముల వెంకన్న మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు 4000 /నుండి 6000,/మరియు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత కార్మికులు గీతా కార్మికులు బీడీ కార్మికులు చేయూత పెన్షన్ దారులకు 2000/ నుండి 4000 /ఇస్తానని ఎన్నికలో హామీ ఇచ్చి ఇప్పటికి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారం లోకి వచ్చి 22 నెలలు గడిచిపోయిన ఇప్పటివరకు వారికి పెన్షన్ పెంచలేదని నూతనంగా పెన్షన్ దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని విమర్శించారు అదేవిధంగా కండరాల క్షీ ణత కలిగిన వారికి 15000 ఇవ్వాలని డిమాండ్ చేశారు .పెన్షన్ పెంచకుండా నిరక్ష్య్ల చేస్తున్న రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగ సోమవారం నాడు వికలాంగుల హక్కుల పోరాట సమితి (జుబీశిళీ) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (లీళిశిళీ) ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు పెన్షన్ దారులతో మహాధర్న నిర్వహించారు . అనంతరం తిరుమలగిరి మండల తాసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెన్షన్ పెంచాలని అనేక రకాలుగా పోరాటం చేస్తూనే ఉన్నాము.పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలని తమరు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని మండల తహసీల్దార్ కు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలోచేయూత పెన్షన్ దారుల తిరుమలగిరి మండల కన్వీనర్ చింతకాయల సత్తయ్య ఒంగాల సాయిలు వేలుకుల కొండ బోండ్ల జ్యోతి మల్లెపాక ఎల్లమ్మ .వేల్పుగొండ లక్ష్మి ్మ నిమ్మల రమేష్ కొమ్ము లక్ష్మి ్మ దొంతగాని స్వరూప నారాయణ కత్తి భద్రమ్మ బండి యాదమ్మ పాలెపు రాములమ్మ కప్పల సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత పట్ల పోలీసు శాఖ పటిష్టంగా పని చేస్తున్నది

*సూర్యాపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:*

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్ గారు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్టపరిదిలో,పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని,పోలీస్అధికారులనుఎస్పీఆదేశించారు.మహిళల భద్రత పట్ల పోలీసు శాఖ పటిష్టంగా పని చేస్తున్నది అన్నారు, ఎవరైనా



ఆకతాయిలు విద్యార్థినులలను, మహిళలను వేదింపులకు గిరిచేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు అన్నారు. కుటుంబ తగాదాలు, భూమి సంభందించిన తగాదాలు ఉంటే సామరస్యంగా,పరిష్కరించుకోవాలి, భౌతిక దాడులకు పాల్పడి కేసులపాలు కావద్దు అని కోరారు. అత్యవసర సమయంలో డయల్100,పోలీస్ కంట్రోల్ రూం 8712686057 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసు సేవలు పొందాలని అన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



*సూర్యాపేట, సెప్టెంబర్15, ప్రభాతవార్త:*

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట మండలం యండ్లపల్లి గ్రామంలో దండి అంతయ్య జ్ఞాపకార్థం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సూర్యాపేట నియోజకవర్గ స్థాయి వాలీబాల్ క్రీడోత్సవాలు టోర్నమెంట్ సెలక్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే కెరీర్ ఉజ్వలంగా ఉంటుందని అన్నారు.క్రీడల్లో పాల్గొనడం వలన మానసిక ఉత్తేజం కలిగి జీవితంలో క్రమశిక్షణతో మెలిగిఉంటారన్నారు. క్రీడలతో మనస్సుకు ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దండి రమేష్,యం ఈ ఓ శేషాగాని శ్రీనివాస్ గౌడ్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి ,డీసీసీ ఉపాధ్యక్షుడు కుంట్ల వెంకట నాగిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ దాసరి తిరుమల్ రావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి అంజద్ అలి, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ళ రమేష్,ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ మందాడి కిరణ్,ఎస్ యం సి చైర్మన్ తాటిపాముల లక్ష్మీ ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంచార్జ్ నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, జిల్లా పరిషత్ పాఠశాల సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్లు, ఫిజికల్ ట్రైనర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారి,సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య మహిళా,కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

*సెప్టెంబర్15, ప్రభాతవార్త*

:శాఖల సమన్వయం తో స్వస్త్ నారి,సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్యమహిళా,కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలోవైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయిటాస్క్ ఫోర్స్ ,సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తేదీ 17.09.2025 నుండి 02.10.2025 వరకు ఈ కార్యక్రమం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అన్నీ ఆరోగ్య కేంద్రాల యందు ప్రత్యేక మహిళా ఆరోగ్య వైద్య శిభిరాలను, ప్రత్యేక వైద్య నిపుణులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడుతాయని జిల్లా అధికారులందరు తమ శాఖ ద్వారా భాగస్వామ్యమై సహాయ సహకారాలు అందించాలని సూచించారు.స్వస్త్ నారి, సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య మహిళా, శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో లైన్ డిపార్ట్మెంట్ వారి సమన్వయంతో కుటుంబ సంక్షేమ కార్యక్రమాలను, ప్రత్యేక వైద్య నిపుణులచే అన్నీ ఆరోగ్య కేంద్రాలజనరల్ ఆసుపత్రి లలో మహిళా ఆరోగ్య వైద్య శిభిరాలు ఏర్పాటు చేయబడుతాయనీ అన్నారు.ఈ కార్యక్రమం ద్వారాఅధిక రక్తపోటు, మధుమేహం, నోటి కేన్సర్, బ్రెస్ట్ కేన్సర్, క్షయరక్త హీనత,గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు కంటి, చెవి, ముక్కు, గొంతు, దంతాలు, చర్మ సంబంధిత,



మానసిక సంబంధమైన,గర్భిణీ పరీక్షలు, రక్త హీనత పరీక్షలు, యం సి పి కార్డ్, వ్యాధినిరోధక టీకాలునిక్షయ మిత్ర, టి బి పేషెంట్ సపోర్ట్ ,ఆభా కార్డ్ నమోదు,కిశోరబాలికలు యువతులకు రుతుస్రావ సంబంధ పరీక్షలు,పోషణ ఆహార పదార్థాలలో 10!! వంట నూనెలు, చక్కెర తగ్గించటం,రక్తదానశిభిరాలు,నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఇట్టి కార్యక్రమాన్ని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ , విద్యా శాఖ, యువజన, పంచాయతీ రాజ్ సంస్థలు, గ్రామీణాభివృద్ధి, గిరిజనాభివృద్ధి మరియు సామాజిక సంస్థల భాగస్వామ్యంతో మన జిల్లాలో అమలు పరిచి విజయవంతం చేస్తామని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.చంద్రశేఖర్ తెలిపారు.ఈ సమావేశంకు అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డి ఆర్ డి ఏ పిడి వివి అప్పారావు,అన్నీ శాఖల జిల్లా అధికారులు, వైద్య మరియు ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారులు హాజరైనారు.




## బదిలీపై వెళ్లిన వారికి సన్మానం

*తిరుమలగిరి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త.*



తిరుమలగిరి తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు పదోన్నతి పై నిజామాబాద్ డిస్ట్రిక్ట్ బదిలీ అయ్యారు బదిలీ అయిన వారికి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు ప్రతి ఉద్యోగి ట్రాన్స్ఫర్లు తప్పవని ఎక్కడికి వెళ్లినా ఉద్యోగరీత్యా మంచి పనులు చేసి ప్రజల నుండి మంచి మన్ననలు పొందాలన్నారు పదోన్నతి అనేది వ్యక్తి అదనపు భారం పడుతుందని అయినా వెనుకడుగు వేయకుండా ముందుకు సాగుతూ అందరితో కలుపుగా ఉండాలని ఆయన అన్నారు బదిలీపై వెళ్తున్న చందు వినోద్ అజయ్ లకు సన్మానించటం జరిగినది తాసిల్దార్ కార్యాల సిబ్బంది ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జానీ మహ్మద్ ఆర్ ఐ సుజిత్ జార్జి రెడ్డి కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అర్వపల్లి పి ఎచ్ సిలో గర్భిణీ స్త్రీ లకు అవగాహన కార్యక్రమం

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 15:(ప్రభాత వార్త)*




జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు డాక్టర్ భూక్యా నాయక్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ భూక్య నగేష్ నాయక్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గర్భిణీ స్త్రీలు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళ వ్యాయామం చేయాలని,ఏ రకమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలి అలాగే తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సహజ కాన్పు ద్వారా కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది.ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయితే వారికి అందే లబ్ధి గురించి వివరించడం జరిగింది,క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత పరీక్షలు, ఉచిత మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎపిడమజిస్ట్ డాక్టర్ ఆకుల సతీష్,సామాజిక అరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్ సూపర్ వైజర్, ఆరోగ్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు, గర్భిణీలు, పాల్గొన్నారు..

## వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

*మోతె, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)*



పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని బుర్కచర్ల గ్రామంలో జెండా గద్దె ఆవిష్కరణలో మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో వాగ్దానం చేసిన పెన్షన్ ..6000, ఉచిత రవాణా, బ్యాక్లాగ్ ఉద్యోగాలు, వంటి హామీలు అమలు కాలేదని విమర్శించారు. వెంటనే హామీలు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోగుల శేఖర్ రెడ్డి, ఉప్పునూతల నరసయ్య, జంజీరాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పుల మల్సూర్ కుటుంబ వారసులకు అండగా ఉంటాం

...ఎమ్మెల్యేలు పద్మావతి ,సామెల్

మోతె..సెప్టెంబరు15 ప్రభాత వార్త..

కామ్రేడ్ ఉప్పుల మల్సూర్ కుటుంబ సభ్యులకు ,వారసులకు కాంగ్రెస్ ప్రభుత్వం తరపున అండగా ఉంటామని కోదాడ నియోజకవర్గం శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి. తుంగతుర్తి నియోజకవర్గం శాసన సభ్యులు మందుల సామేల్ హామీ ఇచ్చారు. సోమవారం మోతె మండల పరిధిలోని సిరికొండ గ్రామాన్ని సందర్శించి ఉప్పుల మల్సూర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పద్మావతి. సామేల్ ఉప్పుల మల్సూర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పలుకరించి వారి కుటుంబ నేపద్యాన్ని ఆర్థిక పరిస్థితులను అడిగితెలుసుకున్నారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ పక్షాన సూర్యాపేట నియోజకవర్గంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగాఒకసారి సర్పంచ్ గా గెలుపొంది కనీసం ఇల్లు కూడా కట్టుకోలేని నిస్వార్థపరుడని కొనియాడారు. కామ్రేడ్ ఉప్పుల మల్సూర్ జీవితం నేటి సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు.ఉప్పుల మల్సూర్ కుటుంబ సభ్యులకు, వారసులకు ప్రభుత్వం పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. వారి కుటుంబ సభ్యులకు ముందుగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తామన్నారు.



ఆర్థికంగా ఎదుగుదలకు ప్రభుత్వ పరంగా లోన్లు మంజూరి చేస్తామని హామీ ఇచ్చారు. ఉప్పుల మల్సూర్ విగ్రహాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఉప్పుల మల్సూర్ విగ్రహం ను ఏర్పాటు చేసిన ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డిని, గ్రామస్తులను అభినందించారు .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మీ నారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి పి. పుల్లారావు ,నాయకులు మైనంపాటి గుర్వారెడ్డి, సతీష్ బాబు, మాతృనాయక్, వేలుగు వీరన్న, పులి ఈదయ్య గౌడ్ ,మామిడి వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, అరవపల్లి గణేష్ ,సామ చిన్న వెంకటరెడ్డి, రామాచారి, తదితరులు పాల్గొన్నారు.




## పారిశుద్ధం కోసం రూ. 5 లక్షల విలువైన బ్లీచింగ్ పంపిణీ

చౌటుప్పల్, సెప్టెంబర్ 15 ప్రభాత వార్త




.. చౌటుప్పల్ మండలంలోని 26 గ్రామ పంచాయతీలో పారిశుద్ధం, దోమలు, ఈగెల నివారణ కోసం అవసరమైన సుమారు 5 లక్షల విలువైన ఒక వెయ్యి బస్తాల బ్లీచింగ్ పౌడర్ ను స్థానిక దివిస్ పరిశ్రమ యాజమాన్యం ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో సందీప్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఉట్కూరు అంజిరెడ్డి, సూపరిటెండెంట్ విజయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, దివిస్ అధికారులు బి గోపి, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి

యాదాద్రి డిసిపి ఆకాంక్ష యాదవ్

చౌటుప్పల్, సెప్టెంబర్ 15 ప్రభాత వార్త

. విద్యార్థులు పట్టుదలతో చదివి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని యాదాద్రి భువనగిరి డిసిపి ఆకాంక్ష యాదవ్ తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టంగుటూరి ప్రకాశం అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెల్లని యూనిఫార్మ్ దుస్తులను డిసిపి చేతుల మీదుగా పంపిణీ చేశారు. డీసీపీ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఒ కె సత్యనారాయణ, చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి, టంగుటూరి ప్రకాశం అధ్యాయన సంస్థ చైర్మన్ మోహన్



రావ్, ప్రధాన కార్యదర్శి టంగుటూరి శ్రీరామ్, మండల విద్యాధికారి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ గుర్వా రావ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.నర్సింహా రెడ్డి, హైస్కూల్ చైర్మన్ ప్రియాంక, ఎంపీపీఎస్ డి నాగారం ఏపీసీ చైర్మన్ సుగుణమ్మ, ట్రస్ట్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పెన్షన్ల పెంపు కోసం ఎమ్మార్పీఎస్ ధర్నా

చౌటుప్పల్, సెప్టెంబర్ 1515 ప్రభాత వార్త.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు రూ. 6వేలు పెన్షన్, ఇతరులకు రూ. 4వేలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్ పట్టణంలోని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు తాము పోరాటం నీ కొనసాగిస్తామని లింగస్వామి మాదిగ హెచ్చరించారు. ఈ మేరకు ఒక వినతిపత్రం మండల తాసిల్దార్ వీరాబాయ్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బర్రె శంకర్, ఎర్ర వీరయ్య, బొడ్డు శ్రావణ్ కుమార్, చీమకుర్తి శ్రీనివాస్, ఎర్ర శంకర్, గౌతమ్, దొనకొండ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ కమ్యూనిస్టు నాయకుడు ఎల్లంకి శ్రీనివాస్

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 15 ప్రభాత వార్త.

సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవి చెరువు గ్రామంలో సీపీఐ మండల నాయకుడు మాజీ ఎంపీపీ ఎల్లంకి శ్రీనివాస్ 10 వ వర్ధంతి ని ఆయన స్థూపం వద్ద పూలమాలలు వేసి జోహార్లు అర్పించి ఘనంగా నిర్వహించారు.ఈ వర్ధంతి సభలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ శ్రీనివాస్ నిస్వార్థ గల కమ్యూనిస్టు నాయకుడు అని మాట్లాడారు.సాధారణ కుటుంబంలో పుట్టినా, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రాంత అభివృద్ధి కి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన జీవితం యువత కు ఆదర్శమని సమాజానికి వెలుగు పంచేదిశగా శ్రీనివాస్ ఆశయాలు కొనసాగించాలని తెలిపారు. ఈ గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గుండు కిష్టయ్య, కురుమిద్ద లింగయ్య లతో కలిసి భూ పోరాటాలు నిర్వహించి అప్పటి ఎమ్మెల్యే ఉజ్జిని నారాయణరావు చొరవతో అల్లందేవి చెరువు గ్రామంలో ఇంటి నిర్మాణాలు చేయించారని గుర్తు



చేశారు.ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య,ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్,సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, సీపీఐ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి,నురవి నరసింహా, గుండు నరసింహా, పొట్ట శంకరయ్య, పల్లె మల్లారెడ్డి, ముత్యాల అంజయ్య, ఎర్రోళ్ల లింగస్వామి, బద్దుల పెంటయ్య, ఈద మల్లయ్య, గద్దం యాదగిరి, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రెయిన్ సిమెంట్ కు జాతీయ స్థాయి ఉత్తమ అవార్డు

మేళ్లచెరువు ప్రభాతవార్త

భారతీయ పరిశ్రమ విభాగంగా పూణేలో జరిగిన జాతీయ సదస్సులో మండలంలోని రామాపురం గ్రామపంచాయతీ పరిధిలో గల రెయిన్ ప్రియ సిమెంట్ లిమిటెడ్ కు పర్యావరణ అభివృద్ధిపై జాతీయస్థాయి ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రాన్ని అధికారులు చేతుల మీదుగా అధికారులు హరిబాబు విద్యాసాగర్ ధర్మ రావులు అందుకున్నారు సీనియర్ జనరల్ మేనేజర్ ఆవుల సీతారామరెడ్డి వెంకటేశ్వరరావు ఉద్యోగులను కార్యకర్తలను అభినందించారు ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు



## శ్రీ స్వయంభు శివలింగమునకు రుద్రాభిషేకం

మేళ్లచెరువు ప్రభాతవార్త



స్థానిక శ్రీ కామేశ్వరీ సమేత స్వయంభు లింగేశ్వర స్వామి ఆలయంలో వెంచేసి ఉన్న శివలింగమునకు సోమవారం ఏకాదశ రుద్రభిషేకములు అర్చనలు మంగళవారం హారతులు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో అధికారులు శివ విష్ణువర్ధనాలు శర్మ తదితరులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నార

## దరఖాస్తులకు ఆహ్వానం

మాడుగులపల్లి, సెప్టెంబర్ 15ప్రభాత వార్త



తెలంగాణ ఓపెన్ స్కూల్లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో,అడ్మిషన్ పొందేందుకు ప్రభుత్వం ఈనెల 18వ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు ఆగామోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఏలేటి వినోద్ కుమార్ సహాయ కోఆర్డినేటర్ నిమ్మనగోటి జనార్దన్ ప్రకటనలో తెలిపారు, 10వ తరగతి అడ్మిషన్ కోసం, రికార్డ్ షీట్,ఆధార్ కార్డు రెండు పాస్ ఫోటోలు కుల ధ్రువీకరణ పత్రం, ఇంటర్ అడ్మిషన్ కోసం పదవతరగతి పాస్ మెమో, టిసి,ఆధార్ కార్డ్ కుల ధ్రువీకరణ పత్రం,రెండు పాస్ ఫోటోలతో రావాలన్నారు ఓపెన్ స్కూల్ అడ్మిషన్ పొందాలనుకునే వారు ఆగామోత్కూర్ ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని, పూర్తి వివరాలకు,కింది నంబర్లను 9849262067, 9293738998 సంప్రదించాలని తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

తిరుమలగిరి సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త).

తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తుంగతుర్తి నియోజకవర్గస్థాయి అండర్ 14 అండర్ 17 బాలుర మరియు బాలికల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కబడ్డీ సెలక్షన్స్ అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు హాజరై ఆటల పోటీలను ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని పాఠశాలల్లో విద్యతో పాటు క్రీడలకు కూడా సంపూర్ణంగా ప్రోత్సహిస్తారని క్రీడలకు అవసరమైన దుస్తులు మరి ఇతర అవసరాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు తిరుమలగిరిలో నూతన ప్రభుత్వం జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం కళాశాలలో అడ్మిషన్ చేరడం ఆనందంగా ఉందని త్వరలో నూతన భవనాన్ని ఐదు కోట్లకూడా 75 లక్షలు మంజూరయ్యాయని త్వరలోనే బిల్డింగు కట్టిస్తానని హామీ ఇచ్చారు జడ్పిహెచ్ఎస్ తిరుమలగిరి ఫలితాల్లో మరియు విద్యార్థుల సంఖ్యలో రాష్ట్రంలోనే పేరొందినదని రాబోయే రోజుల్లో మరింత ఉత్తమ ర్యాంకులు సాధించాలని కోరారు. కార్యక్రమంలోమండల విద్యాశాఖాధికారి ఐ శాంతయ్య



, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాసులు, డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ మూల అశోక్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యెల్సొజు నరేష్, ఏ ఏ పి సి చైర్మన్ కొంపెల్లి ఉమ పాల్గొన్నారు, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కె యాకయ్య, పాఠశాల పీ.డీ చింతకుంట్లఅంబేద్కర్ సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు మల్లేష్, యాకయ్య , యాదయ్య , రమేష్, మహేష్, సామెత కల్పన మరియు వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లయితే లక్ష రూపాయలు నగదు బహుమతి

తిరుమలగిరి సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త).

తుంగతుర్తి నియోజకవర్గ పాఠశాల స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను స్థానిక తిరుమలగిరి ప్రభుత్వ పాఠశాలలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు క్రీడల ప్రారంభోత్సవ సందర్భంగా తిరుమలగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు విచ్చేసి కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించినట్లయితే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నగదు లక్ష రూపాయలు విద్యార్థులకు ఇప్పిస్తానని ప్రకటించారు.విద్యార్థులు ప్రతిరోజు కళాశాలకు వచ్చేసి క్రమశిక్షణతో చదువుకొని, ఉత్తీర్ణులు కావాలని



కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఓబీవీ శాంతయ్య , స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవ2025 కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.



సూర్యాపేట, సెప్టెంబర్ 15, (ప్రభాతవార్త):

స్వచ్ఛతా హి సేవ2025 కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు స్వచ్ఛతా హి సేవ2025 పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛతతో పల్లెలు మెరవాలని పకడ్బందీగా ఈ కార్యక్రమం జరగాలని, స్వచ్ఛోత్సవ్ థీమ్‌తో ఈ కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ఈ 15 రోజులు గ్రామాలు, మున్సిపాలిటీలో నిర్వహించాల్సి ఉంటుందని, అందులో ముఖ్యంగా చెత్త పేరుకుపోయిన ప్రదేశాలను గుర్తించి శుభ్రపరచడం, అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు ఇతర ప్రాంతాలను శుభ్రపరచడం, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం, సఫాయి మిత్ర సురక్షా శిబిర్ కార్యక్రమం, శ్రమదాన కార్యక్రమాలు, వేస్ట్ నుండి ఆర్ట్ క్రియేట్ చేయడం, ఫుడ్ స్ట్రీట్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ కార్యక్రమాలు అన్ని శాఖలు భాగస్వామ్యంతో చేపట్టాలని!!ఆదేశించారు. ఇట్టి కార్యక్రమాన్ని అన్ని గ్రామ పంచాయతీలలో యువత, ఎస్ హెచ్ జి లు, గ్రామ పెద్దలు, ఎన్జీవో ఎస్ భాగస్వామ్యం తో చేపట్టి సంబంధిత పంచాయతీ కార్యదర్శులచే కార్యక్రమంలో ప్రారంభానికి ముందు మరియు ఆ తరువాత ఫోటోలను తీసి మండల కంప్యూటరు ఆపరేటర్స్ ద్వారా జి ఓ ఐ వారి స్వచ్ఛత హి సేవ2025 పోర్టల్ నందు నమోదు చేయవలెనని, మండల స్థాయిలో ఎంపీడీవోలు !! ఎం పి ఓ ఎస్ లు పర్యవేక్షి ంచాలని!!ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, డి ఆర్ డి ఎ పి డి వి. వి. అప్పారావు, డీపీవో యాదగిరి, డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. జారీ చేసిన వారు.

## డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలను నిషేధించాలి

కొత్తపల్లి రేణుక పిఒడబ్ల్యు జిల్లా కార్యదర్శి

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 15, (ప్రభాతవార్త

:రాష్ట్రంలో జిల్లాలో డ్రగ్స్, గంజాయి, మత్తుపదార్థాలను నిషేధించాలని కోరుతూ ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఆఫీస్ సూపరిండెంట్ గారలాల్ ప్రతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ పి ఓ డబ్ల్యు, పి డి ఎస్ యు, పిఒఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రంలో రోజురోజుకు విచ్చలవిడిగా తయారవుతున్న డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలను నిషేధించాలని ప్రభుత్వాన్ని కోరారు డ్రగ్స్ గంజాయి మత్తుపార్థాలను యువత తీసుకోవడం వల్ల వారి బంగారు భవిష్యత్తు చీకటిపాలై తల్లిదండ్రులు మనోవేదనకు గురయ్యేలా చేస్తుందని అన్నారు యువతను సక్రమమైన దారిలో నడిపించవలసిన ప్రభుత్వాలు యువతను చెడగొట్టే పెడదారిలో నడిపిస్తూ మత్తు పదార్థాలను విచ్చలవిడిగా స్కూళ్లలో, కాలేజీల్లో, యూనివర్సిటీలో గ్రామాల్లో అమ్మడానికి మార్గాలను సూచించారు ఈ విష సంస్కృతి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ వికృత విధానం దాల్చింది దాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టడి చేయలేక పోతుంది ఇకనైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు డ్రగ్స్ ,గంజాయి మత్తు పదార్థాల తయారీ కంపెనీలను సంస్థలను సీజ్ చేసి వాటిని తయారు చేస్తున్న వారిపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షి ంచాలి వాటిని సేవిస్తున్న యువత విద్యార్థులకు మానసిక శిక్షణ కేంద్రాలలో చేర్పించి కౌన్సిలింగ్ ఇప్పించి వారి బంగారు భవిష్యత్తును కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో పిఒడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, పి ఓ డబ్ల్యు సహాయ కార్యదర్శి ఒంటికొమ్ము సంతోషి, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు హైతరాజు పద్మ ,రాధా, మీనాక్షి హైమతి వెలగవారు పాల్గొన్నారు



## వేకువనే మేల్కొని క్యూలో నిలబడ్డా దొరకని యూరియా బస్తాలు

నూతనకల్.. సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త).

.దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు ఎందుకు ఇంత చిన్నచూపు చూస్తున్నారని, రైతుల గోసను ఎందుకు పట్టించుకోవడంలేదని,పంటను పండించడం కోసం రైతులు తమ తమ చెమటోడ్చి పనిచేయడమే గాక పెట్టుబడి కోసం అప్పులు తెచ్చి పంట రాక కోసం ఎదురుచూస్తున్న రైతులకు అసలు పంట పండడానికి కావలసిన, పొట్ట దశలో వేయవలసిన యూరియా బస్తాలు అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవడమే కాకుండా లభించిన కొద్ది మాత్రం యూరియా బస్తాలను రైతులకు పంపిణీ చేయడంలో కూడా విఫలమవడంతో రైతులు ఆగ్రహించి రోడ్డుపై ధర్నా రాస్తారోకో చేపట్టిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది.రైతులకు సరిపడా యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ యూరియా కోసం పంట పొలాలను వదిలేసి రైతులందరము యూరియా కోసం వేకువజామున నాలుగు గంటలకే మండల కేంద్రానికి వచ్చి యూరియా బస్తాల కోసం క్యూలో నిలబడి ఉన్నప్పటికీ యూరియా పంపిణీ చేసే కేంద్రం వద్ద టోకెన్లను పంపిణీ చేయక పోవడంతో ఆగ్రహంతో మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించినట్లు వారు తెలిపారు.ధర్నా జరుగుతున్న ప్రదేశానికి మండల తహసిల్దార్ శ్రీనివాసరావు ఇంచార్జ్ ఏవో మల్లారెడ్డి చేరుకొని రైతులతో, మాట్లాడి, రైతులకు టోకెన్లను ఇప్పించే ఏర్పాటు చేయడంతో పాటు రైతులందరికీ సరిపడా యూరియాను అందించడానికి అధికారులతో మాట్లాడి అందరికీ త్వరితగతిన యూరియా అందేలా చొరవ తీసుకుంటామని చెప్పడంతో రైతులు ధర్నా విరమించారు.ఈ ధర్నాలో మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులందరూ పాల్గొన్నారు.

## ఉన్నత విద్యా సంస్థల నిరవధిక బంద్ కి తెలంగాణ యువజన సంఘము మద్దతు

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 15, (ప్రభాతవార్త

:పెండింగ్ స్కాలర్ షిప్ లు, ఫిజు రియాంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలనీ గత కొంత కాలంగా తెలంగాణ ఉన్నత విద్యా సంస్థ ల సంఘాల సమాఖ్య ( ఫాతి ) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా ప్రభుత్వం సమస్య పరిష్కారం పట్ల చొరవ చూపకపోవడం తో నేటి నుండి సోమవారం (15092025) నుండి ఉన్నత విద్యా సంస్థల నిరవధిక బంద్ కి పిలుపునిచ్చారాని,విద్యార్థుల మరియు యాజమాన్యల న్యాయమైన డిమాండ్ కి తెలంగాణ యువజన సంఘము మద్దత్తు తెలియజేస్తుంది అని ప్రకటించారు.గత ఎన్నికల సందర్భంగా పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్ మెంట్ విడుదల చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల హామీ ఇచ్చినప్పటికి, ప్రభుత్వం ఏర్పడి సుమారు 20 నెలలు అవుతున్న విద్యార్థుల మరియు, ఉన్నత విద్యా సంస్థల యాజమాన్యల ఆవేదన అరణ్య రోదన గానే మిగిలి పోయిందని అన్నారు.ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్ లు, ఫీజు రియాంబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం తో విద్యా సంస్థ ల నిర్వహణ కై మరింత అప్పుల ఊబిలోకి దిగారని, ఉన్నత విద్యా సంస్థల నిరవధిక బంద్ వలన రాష్ట్ర వ్యాప్తంగా 14లక్షల మంది విద్యార్థులు చదువు కి దూరం అయ్యే పరిస్థితి ఉన్నదని,విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో కి నెట్టవద్దని ప్రభుత్వాన్ని కోరారు.2లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో విద్యార్థుల భవిష్యత్తు ని ద్రుష్టి లో ఉంచుకొని, ఇచ్చిన ఎన్ని కల హామీ గుర్తు చేసుకొని దసరా లోపు 1200 కోట్లు విడుదల చేయాలనీ మరియు పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్ మెంట్ 8000కోట్లు విడుదల చేయాలనీ తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, రాష్ట్ర నాయకులు భాషిపంగు సునీల్ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు దాసరి శశంకర్,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పొరెళ్ల విప్లవ్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగు సంతోష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి మజహార్, శివ నాయక్, నగేష్ , సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటంలో తుంగతుర్తి కీలకపాత్ర పోషించింది

తుంగతుర్తి . సెప్టెంబర్ 15 .(ప్రభాతవార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తుంగతుర్తి ప్రాంతం కీలక పాత్ర పోషించిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి అన్నారు.. సోమవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో కామ్రేడ్ దాయం రాజిరెడ్డి, దొంగరి ముత్తిలింగయ్య ల విగ్రహాలకుపూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి నా అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కామ్రేడ్ దాయం రాజిరెడ్డి ,పోరాటం మరువలేనిదని అన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో నిజాం రజాకార్ల కు వ్యతిరేకంగా గెరిల్లా పోరాటాలు నడిపి రాష్ట్రంలో కీలకపాత్ర పోషించిన చరిత్ర రాజిరెడ్డికి ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దాయం యూస్సీ రాజిరెడ్డి బోరా వెంకటేశ్వర్లు రాజారాం కోట రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*బీబీనగర్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

మండలంలోని అన్నంపట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సోమవారం జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు పరిశీలించారుగ్రామంలో ఎన్ని ఇండ్లు స్లాబ్ దశలో ఉన్నాయనీ, ఎన్ని ఇండ్లు లెంటల్ లెవల్ లో ఉన్నాయి అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.బేస్మెంట్ లెవల్, లెంటల్ లెవల్, స్లాబ్ లెవల్ వరకు పనులు పూర్తి అయిన 24 గంటల్లో హౌసింగ్ ఏ ఈ లు ఫోటో కాప్చర్ పూర్తి చేయాలని అన్నారు.కొన్ని చోట్ల ఫోటో కాప్చర్ లెట్ చేయడం జరుగుతుంది అలా జరగకూడదు అని అన్నారు.గ్రామంలో సోమవారం స్లాబ్ వేసిన ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. ఇంటి పనులు ప్రారంభించి ఎన్ని రోజులు అవుతుందని లబ్దిదారుడిని అడిగారు. మేస్త్రీ కి ఎంత ఇస్తున్నావ్ , ఇటుక ఎంత కి కొనుగోలు వేశావు అని ఆరా తీశారు. ఇప్పటివరకు బేస్మెంట్ లెవల్, లెంటల్ లెవల్ బిల్లు లు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. స్లాబ్ వరకు వచ్చిన వాటిని ఫోటో తీసి అప్లోడ్ చేస్తారని వారం రోజుల్లో బిల్లులు వస్తాయని లబ్ధిదారులకి తెలిపారు. మిగిలిన పనులు కూడా వేగంగా పూర్తి చేసుకోవాలి అని లబ్దిదారుడితో అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



*రామన్నపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవా*

ప్రభుత్వ వసతి గృహాలలో ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను కల్పించిందని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక హాస్టల్ వెల్ఫేర్ అధికారి సుధాకర్ సూచించారు. స్థానిక ఎస్సీ బారుర వసతి గృహంలో తల్లిదండ్రులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు తదితర విషయాలను విద్యార్థులతోపాటు తల్లిదండ్రులకు వివరించారు. హాస్టల్లోని మెనూ వివరాలను, పౌష్టిక ఆహారం యొక్క వివరాలను వసతి గృహ సంక్షేమ అధికారి వివరించారు. నేడు ఉన్నత స్థానంలో ఉన్న అనేకమంది ప్రభుత్వ వసతి గృహంలోనే ఉండి చదువుకున్న వారేనని వారు తెలిపారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు తరచూ విద్యార్థులు యొక్క వివరాలను తెలుసుకుంటూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మల్లేశం, స్వామి, జమ్మయ్య, సైదులు, కృష్ణ, చారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లింగ బసవేశ్వర ఆలయంలో తలనీలాల సేకరణ

*బీబీనగర్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

మండలం పరిధిలోని పడమటి సోమారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయం లో సోమవారం తలనీలాలు సేకరణ, కొబ్బరికాయలు కిరాణం టెంట్ హౌస్ కిరాయి ఇచ్చుట కోసం వేలంపాటలు నిర్వహించారు. గురజాల కు చెందిన శ్రీరాం జాన్ 10 లక్షల ఇరవై ఆరు వేలకు తలనీలాలు సేకరించే కొను పొందారు. వలిగొండ అరూరు కు చెందిన ఏ. శ్రీకాంత్ రెడ్డి 3 లక్షల 76 వేలకు కొబ్బరికాయలు, కిరాణం, టెంట్ హౌస్ కిరాయికి ఇచ్చుకునే హక్కును పొందారు.2025 అక్టోబర్ 1 వ తేదీ నుండి 30 సెప్టెంబర్ 2027 వరకు రెండు సంవత్సరాల కాలం హక్కు కలిగి ఉంటారని దేవాదాయ కార్యనిర్వహణాధికారి ఎన్. నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎన్. నిఖిల్, దేవాలయ చైర్మన్ సంధి గారి బస్వయ్య, ధర్మకర్తలు ఏ. గోపాల్ రెడ్డి ఎ. బలరాం మాజీ చైర్మన్ ఆల్వ వీరారెడ్డి, రామకృష్ణారెడ్డి, గండు ఆంజనేయులు, రామ్ కొండల్, ఝురుపుల రాం సింగ్, పోతుల వీరయ్య, కైతి వాణి, నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.



## ఎన్.ఎస్.ఎస్ విద్యార్థుల ఇంటింటి సర్వే

*బీబీనగర్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

మండలంలోని వెంకిర్యాల పడమటి సోమారం గ్రామాలలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని తెలంగాణ సామాజిక సంక్షేమ ఆర్మీ మహిళా కళాశాల ప్రత్యేక శిబిరాలు కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు సోమవారం గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సర్వే ద్వారా గ్రామ ప్రజల విద్య, ఉపాధి ఉద్యోగానికి సంబంధించిన వివరాలను సేకరించారు. గ్రామంలోని కొన్ని జనావాసాలలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు.సర్వేకు గ్రామ ప్రజలంతా ఎంతో మంచి సహకారం అందించారని, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీలత తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కె. శ్రవంతి, డాక్టర్ ఎన్. పవని, ముస్తఫా, మధు, రాము మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



## ఎస్ ఐ ఆర్ నిర్వాహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

*భువనగిరి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

ఓటరు జాబితా శుద్ధి ప్రక్రియలో భాగంగా ప్రత్యేక ప్రోత్సాహక పునర్విమర్శకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు.సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించిన ఆయన 2002లో నిర్వహించిన ఎస్.ఐ.ఆర్ డేటాను ప్రస్తుత 2025 ఓటరు జాబితాతో పోల్చి పరిశీలించాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, 20-25 సంవత్సరాలకు ఒకసారి ఓటరు జాబితాలో డూప్లికేట్, దొంగ ఓట్లను తొలగించే లక్ష్యంతో ఎస్.ఐ.ఆర్ చేపడతారని గుర్తుచేశారు. తెలంగాణలో గతంలో 2002లో ఈ ప్రక్రియ జరిగిందని, తాజాగా బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో కూడా అమలు చేసినట్లు తెలిపారు.ఎస్.ఐ.ఆర్ సమర్థవంతంగా నిర్వహించాలంటే మాస్టర్ ట్రైనర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి పూర్తి స్థాయి శిక్షణ, అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ప్రతి బి.ఎల్.ఓ దగ్గర 2002 ఎస్.ఐ.ఆర్ , 2025 ఎస్.ఎస్.ఆర్ జాబితాల హార్డ్ కాపీలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.2002 జాబితాలో ఉన్న పేర్లను 2025 జాబితాతో పోల్చి, రెండు జాబితాల్లో కామన్‌గా ఉన్నవారిని మినహాయించి, కొత్తగా నమోదు అయిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరల ధృవీకరించాల్సి ఉంటుందని సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారులు, ఏఈఆర్ఓలు, డిప్యూటీ తహసిల్దార్లు, బి.ఎల్.ఓలు, సూపర్ వైజర్లతో రెగ్యులర్ సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్ణయించుకుని ఆచరణాత్మక కార్యాచరణను సిద్ధం చేయాలని ఆయన సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు జిల్లా కలెక్టర్ (రెవిన్యూ) జి.వీరారెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, ఎన్నికల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్తా ప్రభావం

## అవకతవకలపై నిష్పక్షపాతంగా విచారణ జరుపుతాం

జిల్లా సహకార అధికారి ఎన్. శ్రీధర్

*భువనగిరి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

నిబంధనలకు విరుద్ధంగా సహకార సంఘాల్లో నిధులు ఖర్చు చేసి దుర్వినియోగం పాల్పడుతున్నారని వచ్చిన ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా ఎటువంటి ఒత్తిళ్లకు తావివ్వకుండా విచారణ జరుపుతామని జిల్లా సహకార అధికారి ఎన్ .శ్రీధర్ తెలిపారు .సోమవారం వార్తలో దినపత్రికలో డీలు కుదిరినట్లేనా..! అప్పుడు అక్రమం, ఇప్పుడు సక్రమం అనే శీర్షికతో వార్తలో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి ఆయన స్పందించారు. సహకార సంఘంలో ఎన్నికైన పాలకవర్గ సభ్యులు ఎవరైనా ఎటువంటి కాంట్రాక్టు పనులు చేయవద్దని స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని, ఇటీవల కొన్ని సహకార సంఘాల్లో నిబంధనలకు విరుద్ధంగా పాలకవర్గ సభ్యుల పేర్ల మీదనే తీర్మానాలు చేసి వివిధ అభివృద్ధి పనుల పేరిట చెక్కుల లావాదేవీలు జరిపారని ఫిర్యాదులు వచ్చిన మాట వాస్తవమేనని, వాటిపై సమగ్రమైన విచారణ నివేదిక తెప్పించేందుకు అసిస్టెంట్ రిజిస్ట్రార్ స్థాయి అధికారులను నియమించడం జరిగిందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఒక సహకార సంఘంలో నిధుల దుర్వినియోగం జరిగిందని వచ్చిన ఆరోపణలు ,ఫిర్యాదులపై సహకార చట్టం సెక్షన్ 51 కింద ప్రత్యేక విచారణకు ఆదేశించిన విషయం వాస్తవమేనని, విచారణ నివేదిక ఇచ్చే సందర్భంలో అందుకు సంబంధించిన వివరాల పేపర్లు లేనందున కొంత జాప్యం జరిగిందని, ఇందుకు సంబంధించిన విచారణ నివేదిక తమకు అందిందని, ఇందులో ఎటువంటి అక్రమాలు జరిగినట్లు నివేదికలో వెల్లడైనట్లయితే అందుకు బాధ్యులైన వారిపై ఎటువంటి ఒత్తిళ్లకు తావివ్వకుండా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిబంధనలను పాటించకుండా తప్పుడు రికార్డులు సృష్టించి చెయ్యని పనులు చేసినట్లు బిల్లులు తయారు చేసినట్లు విచారణలో వెల్లడైతే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డి సి ఓ పేర్కొన్నారు.

## ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా వారం రోజుల్లో నివేదిక అందజేస్తామని తాసిల్దార్ హామీ

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :*

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ700 సర్వే నెంబర్ లో పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి 20 ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఇళ్ల స్థలాలు కేటాయించలేదని అనేక మార్లు కార్యాలయాలు చుట్టూ తిరిగినప్పటికీ అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని అన్నారు. ఇండ్ల స్థలాలు కేటాయించే వరకు పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. రెండు నెలల క్రితం 700 సర్వే నెంబర్ లో పేదలు గుడిసెలు వేసుకుంటే అధికారులు నెల రోజులలో సమస్య పరిష్కరిస్తామని మూడు నెలలు గడుస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో శుక్రవారం తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించగా తాసిల్దార్ అంజిరెడ్డి మాట్లాడుతూ వారం రోజులలో సర్వేను పూర్తిచేసి పై అధికారులకు ఇస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,పట్టణ కార్యవర్గ సభ్యులు వనం రాజు, కల్లూరి నాగమణి, పట్టణ కమిటీ నాయకులు బర్ల వెంకటేష్, వల్లా దాస్ అంజయ్య, దండు గిరి,ఈర్ల రాహుల్,కొత్త లలిత, మాటూరి కవిత,,కొత్త లక్ష్మయ్య,నరాల నరసింహా, గుడిసెల పోరాట నాయకులు దొడ్డి శంకర్,పిట్టల చంద్రశేఖర్, కన్యబోయిన కృష్ణవేణి, కన్నబోయినా అరుణ,గుండె గళ్ళ భారతమ్మ, కళావతి, స్వరూప, వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## రవాణా కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

### ఏఐఆర్ టిడబ్ల్యూ ఎఫ్ జిల్లా కార్యదర్శి రాంబాబు

**మునగాల, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**

ట్రాన్స్పోర్ట్ రవాణాకార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని రవాణరంగంలో కార్మికులు కీలకపాత్ర పోషిస్తున్నావారి సమస్యలను పరిష్కరించాలని ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రాంబాబు ప్రభుత్వం డిమాండ్ చేశారు.సోమవారం ఆల్ రోడ్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్సిఐటియు అనుబంధ సంఘం మండల ప్రథమ మహా సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నటువంటి కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సుల వలన స్వయం ఉపాధి పొందుతున్న ఆటో కార్మికుల ఉపాధి కోల్పోయారన్నారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగ



కార్మికుల సమస్యలను పరిష్కరించాలన ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులకు బచ్చల కూర స్వరాజ్యం, ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ జిల్లా కోశాధికారి జె కిషోర్ కమిటీ సభ్యులు జీ వెంకటేశ్వర్లు జి శ్రీను, జబ్బారు పాల్గొన్నారు.అనంతరం ఏఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా సుంకరి. అంజయ్య,అధ్యక్షులుగా జె కిషోర్కుమార్,ఉపాధ్యక్షులు కె బాలకృష్ణ, విజయ్కుమార్,ఎన్ గోపి,కార్యదర్శిగా జే నరేష్,సహాయం కార్యదర్శులు జి వెంకటేశ్వర్లు,నాగేశ్వరరావు, పి ప్రసాద్, కోశాధికారి కె ఈదయ్య, నూతన కమిటీని ఎన్నుకున్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**కోదాడ, సెప్టెంబర్ 15,ప్రభాతవార్త:**



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించవచ్చని వసతి గృహ సంక్షేమ అధికారి వంగపల్లి పద్మ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని బాలాజీనగర్ లో గల ప్రభుత్వ గిరిజనబాలికల కళాశాల వసతిగృహ విద్యార్థులు ఖమ్మంలో జరిగిన రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ ను సాధించారు. 45 కేజీల విభాగంలో గౌతమి సిల్వర్ మెడల్ సాధించగా 48 కేజీల విభాగంలో లక్ష్మీ ప్రసన్న బ్రాంజ్ మేడం సాధించారు. కాగా వీరి ఇరువురిని వసతి గృహంలో తోటి విద్యార్థుల మధ్య శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని తోటి విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ దారులకు తక్షణమే పెన్షన్ పెంచాలి

**మునగాల ,సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :**



వికలాంగుల,వృద్ధుల చేయూత పెన్షన్ దారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చినమాట ప్రకారం వికలాంగులకు హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మునగాల తహసీల్దార్ సరిత కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా విహెచ్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి,ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని వృద్దులు వితంతువులు వికలాంగులకు పెన్షన్లను పెంచి, కాండరాల క్షీనత గలవారికి 15000 పెన్షన్ ఇవ్వాలని లేని పక్షంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీఎత్తున నిరసన ధర్నాకార్యక్రమాలు నిర్వహించి సెక్రటేరిట్ ముట్టడిస్తామని హేచ్చరించారు.తొలుత కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ,ఎం.ఎస్.పి. మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, చేయూత పెన్షన్ దారులు,కొత్తపల్లి గోపయ్య,పంది గోపమ్మ,లంజపల్లి లింగమ్మ,రామలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట స్ఫూర్తి అజరామరం

**మునగాల, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**




తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తి అజరామరమని సీపీఎం జిల్లా సీనియర్ నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధులు కామ్రేడ్ పోటు పుల్లయ్య ని పూలమాల శాలువతో ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు,రేఖ లింగయ్య ,మాజీ సర్పంచ్ రావుల పెంట వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, పార్టీ సభ్యులు,ములకలపల్లి సైదులు,ములకలపల్లి నాగరాజు,వట్టెపు చిన్న సైదులు,మామిడి గురుమూర్తి, పార్టీ సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదుడుగా జర్నలిస్టులు

## అక్రమ కేసులు ఎత్తివేయాలి

***కారేపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:***

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదుగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని, అటువంటి వారిపై అక్రమ కేసులు పెట్టడం సరైనది కాదని ఖమ్మం జిల్లా సింగరేణి(కారేపల్లి)మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన మండల ప్రెస్ క్లబ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం విలేకరుల బాధ్యత అన్నారు.ఇటీవల కొనిజర్లలో యూరియా కోసం



రైతులు పడుతున్న ఇబ్బందులను న్యూస్ కవరేజ్ చేసేందుకు వెళ్లిన ఉమ్మడి ఖమ్మం జిల్లా టీ న్యూస్ ప్రతినిధి వెన్నబోయిన సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజు,లైవ్ టెక్నీషియన్ లపై పోలీసులు అడ్డుకొని అక్రమ కేసులు పెట్టడం బాధాకరమన్నారు.ప్రజా సమస్యలను అధికారులు,ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం విలేకరుల బాధ్యత అన్నారు. జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వ్యక్తివేయాలని డిమాండ్ చేశారు.అనంతరం స్థానిక శివాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఏపూరి లక్ష్మీ నారాయణ,కొండపల్లి వెంకటేశ్వర్లు, అనంతారపు వెంకటాచారి,పాలిక శ్రీనివాస్,తేళ్ల శ్రీనివాసరావు,భానోత్ బాలు నాయక్, పగడాల నాగేశ్వరరావు,బాదావత్ రాము నాయక్,కందుల ప్రసాద్, జంగా నరేష్,కేతిమల్ల సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారుల సమస్యలపై తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

**అనంతగిరి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:**



వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పెన్షన్స్ పెంచాలని మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు తహశీల్దార్ కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ హిమబిందుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వికలాంగుల పెన్షన్ 6 వేల రూపాయలకు పెంచాలని పెండింగ్ పెన్షన్లు మంజూరు చేయాలని,స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని మూసివేసిన టీసీపీసీ సెంటర్లను తిరిగి తెరవాలని కొత్త టీసీపీసీ సెంటర్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పురుష వికలాంగులకు ఉచితబస్సు ప్రయాణం సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండపల్లి సూరి,ఎంఎస్పి మండల అధ్యక్షులు ఆకారపు కొండలు,కొండపల్లి,కొండపల్లి జాను,కొండపల్లి అఖిల్,కోటి తదితరులు పాల్గొన్నారు.

# 17న ఖమ్మంలో జరుగు సభను జయప్రదం చేయండి

***!వైరా సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:***

ఆనాడు తెలంగాణ ప్రాంతంలో నిజాం సర్కార్ నియంతృత్వానికి వ్యతిరేకంగా భూమికోసం,భుక్తి కోసం, ప్రజల విముక్తి కొరకు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో చారిత్రాత్మక పోరాటం జరిగిందని,ఆ పోరాట స్ఫూర్తితో నేడు ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ ప్రజలను విభజిస్తూ పరిపాలిస్తున్న పాలకులపై పోరాడాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. సోమవారం సిపిఎం వైరా మండల కమిటీ,శాఖ కార్యదర్శుల సమావేశం వైరా బోడపూడి భవనంలో పార్టీ మండల నాయకులు బాజోజి రమణ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పీడిత ప్రజల పక్షాన జరిగిన సాయుధ రైతాంగ పోరాటాన్ని బిజెపి హిందూ, ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తుందని విభజించు పాలించు సిద్ధాంతం అమలు చేస్తూ ప్రజలను విభజించి చీల్చి రాజకీయంగా లబ్ధి పొందాలని కుట్ర చేస్తుందని విమర్శించారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలు ముగింపు సందర్భంగా ఈనెల 17వ తేదీన సాయంత్రం 5 గంటలకు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో



భారీ సభ జరుగుతుందని, పార్టీ శ్రేణులు,వామపక్ష, ప్రజాస్వామ్యక వాదులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలు ముగింపు సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం అఖిల భారత కార్యదర్శి ఎం.ఏ బేబీ,కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం తదితర నాయకులు పాల్గొంటారని తెలిపారు.రైతులకు సరిపడా యూరియాను సకాలంలో అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని, వెంటనే అధికారులు ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొన్న స్థానిక సమస్యలపై సిపిఎం గ్రామ శాఖల ఆధ్వర్యంలో అధ్యయనం చేసి పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్,మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు,డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు, కిలారు శ్రీనివాసరావు,ద్రోణాదుల నాగేశ్వరరావు,మేడా షరాబంది, చిత్తారు నాగరాజు,చిత్తారు లక్ష్మణ్, వేంపటి రాజా,కారుమంచి జయరాజు,నర్వనేని చిన్న సత్యనారాయణ,షేక్ ఖాసిం, రామాల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

## మార్కెట్కు భారీగా ధాన్యం రాక

*తిరుమలగిరి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మార్కెట్ కు సోమవారం నాడు ధాన్యం భారీగా వచ్చింది ఈ సంవత్సరం ఇంత ధాన్యం రావడం ఇదే మొదటిసారి గతంలో సీజనల్ విధంగా మార్కెట్కు రైతులు ధాన్యం తీసుకొస్తారు కానీ రైతులు కత్తెర కార్తిలో పెట్టిన నాట్లకు ఈ నెలలో ధాన్యాన్ని మార్కెట్ కు తీసుకొచ్చారు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఈ నెలలో ఇప్పటివరకు కత్తెర వడ్లు ఎక్కువగా వచ్చాయని వ్యాపారస్తులు తెలిపారు. ఈ ఓట్లకు ధర మాత్రం మద్దతు ధర రావడంలేదని రైతులు వాపోతున్నారు. మద్దతు ధర 2360 రూపాయలు ఉండగా రూపాయలు 1900 నుండి 1800 వరకు పడుతుందని రైతులు తెలియజేశారు.

## ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ సోమిరెడ్డి మృతికి నివాళి



*నాగారం సెప్టెంబర్ 15 ప్రభాత వార్త.*

తుంగతుర్తి మండల కేంద్రంలో ఉన్న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న ఏలేటి సోమిరెడ్డి ఇటీవల కాలంలో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడ్డారు ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల నాగారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల ఎంపీడీవో మారయ్య ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో ఏపీవో రవి ఈసీ ముక్కంటి టెక్నికల్ అసిస్టెంట్లు కంప్యూటర్ ఆపరేటర్ సిహెచ్ సురేష్ తదితరులు ఉన్నారు.

## పాఠశాలముందు మురుగు నీటి నిల్వ

*మాడుగులపల్లి, సెప్టెంబర్ 15ప్రభాత వార్త*



పాఠశాల ముందు నిలిచిన మురుగు నీటిని తొలగించాని, పాఠశాల ఉపాధ్యాయులుకుక్కడం పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకుపోయినా చర్యలు తీసుకోలేదని గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలకు పాఠశాల ముందు డ్రైనేజి మొత్తం పూడి పొగ, రోడ్డుపై గుంతలలో నిలిచిన నీరు,మురుగు వాసన రావడంతో పాటు,దోమలు, వాళుతున్నాయని, పాఠశాలకు వచ్చి పోయే విద్యార్థులు,చిన్న పిల్లల రాపోకలకు ఇబ్బందిగా ఉందని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు వాపోతున్నారు.

## బీ ఆర్ ఎస్ నాయకుల పరామర్శ

*. మిర్యాలగూడ. సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

గుండె పోటుతో మృతి చెందిన టీవీ 5 రిపోర్టర్ దండ భాస్కర్ చిత్ర పటం వద్ద బీ ఆర్ ఎస్ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువనేత మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు తనయుడు నల్లమోతు సిద్దార్థ మాట్లాడుతూ భాస్కర్ సేవలు స్ఫూర్తి దాయకం అని బాధిత కుటుంబానికి తమ వంతు సహాయ సహకారం అందిస్తామని అన్నారు. కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహ రెడ్డి,చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి. చిట్టిబాబు నాయక్. పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్. ఎర్రమళ్ళ దినేష్.ఐల వెంకన్న గౌడ్. గంట శ్రావణ్ రెడ్డి. గంగుల బిక్షం యాదవ్. తిరందాసు విష్ణు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ బిజెపి శాఖ ఆధ్వర్యంలో భాస్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం బిజెపి నియోజకవర్గ బాధ్యులు సాదినేని శ్రీనివాసరావు 50 వేల రూపాయల ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సజ్జల నాగిరెడ్డి.చిలుకూరి శ్యాము.జానకి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా టిడిపి రాష్ట్ర నాయకులు బంటు వెంకటేశ్వర్లు భాస్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట వడ్డెబోయిన శ్రీనివాస్. చిలక వెంకన్న యాదవ్. రమేష్ నాయక్ ఉన్నారు.

## ఫిర్యాదులను జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలి

*సూర్యాపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:*

ఫిర్యాదులను జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టరెట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు తో కలసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలను సమీక్షి స్తూ జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్న శాఖల అధికారులు పెండింగ్ ఫిర్యాదులపై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అధికారి తమ శాఖ సిబ్బందితో రేపు, ఎల్లుండి స్టాఫ్ మీటింగ్ పెట్టాలని, క్షేత్రస్థాయి సిబ్బందికి ఫీల్డ్ మీటింగ్ లేదా వెబ్ ఎక్స్ మీటింగ్ పెట్టి సిబ్బందికి సూచనలు జారీ చేయాలని, ఎలాంటి పెండింగ్ పనులు లేకుండ పూర్తి చేయాలని అన్నారు.కాగా ఈ సోమవారం భూములకు సంబంధించి 10 ఫిర్యాదులు, ఎంపీడీవోలకు 9 ,వైద్య ఆరోగ్య శాఖ కి 2, డి పి ఓ కి 2, ఇతర



అధికారులకు 18 ఫిర్యాదులు ,మొత్తం 41 ఫిర్యాదులు వచ్చాయని వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని, జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించెందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పిడి వివి అప్పారావు, డిపి ఓ యాదగిరి, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డి సీ ఓ పద్మ, డి ఈ ఓ అశోక్, డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్ నాయక్, కలెక్టరేట్ పరిపాలనాధికారి సుదర్శన్ రెడ్డి, సూపర్టీడెంట్లు,అధికారులు, సిబ్బంది తదితరులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరుయ్యారు.

## దేవాలయ పునర్నిర్మానానికి భారీ విరాళం

*పెన్ పహాడ్ సెప్టెంబర్ 15 ( ప్రభాత వార్త ):*

మండలంలోని లింగాల గ్రామంలో గత కొన్ని సంవత్సరాల క్రితం కొలువై ఉన్న శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర, భక్తాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణానికి గ్రామస్తులు, భక్తులు,దాతల సహకారాన్ని ఆలయ నిర్మాణ కర్త పురోహితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ,ఆలయ చైర్మన్ దాచేపల్లి సుధాకర్ కోరుతుండగా అందులో భాగంగా గ్రామానికి చెందిన పురగిరి క్షత్రియ కులానికి చెందిన పెద్దలు ముందస్తుగా అనుకున్న దాని ప్రకారం ఎకరానికి మూడు వేల రూపాయలు చొప్పున ఆ సంఘం గ్రామ అధ్యక్షులు మల్లెపల్లి దుర్గారావు ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా గ్రామంలో ఇంటింటికి తిరిగి వారికి ఉన్నటువంటి వ్యవసాయ భూముల ఆధారంగా ఎకరానికి మూడు వేల రూపాయలు చొప్పున విరాళాన్ని సేకరించి మొదటి విడుతలో భాగంగా 12 లక్షల 50 వేల రూపాయలను ఆలయ నిర్మాణ కర్త ఇరువంటి సత్యనారాయణ శర్మ, ఆలయ చైర్మన్ దాచేపల్లి సుధాకర్ కు సోమవారం అందించారు ఈ సందర్భంగా విరాళాన్ని స్వీకరించిన అనంతరం వారు మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణానికి దాతలుగా ముందుకు వచ్చి ఇలాంటి చేయూతను అందించడం ఎంతో గర్వకారణమని దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు తనపై నమ్మకం ఉంచి అనుకున్న దాని ప్రకారం విరాళాన్ని అందించిన పురగిరి క్షత్రియ కులస్తుల కుటుంబాల అందరికీ ఆ సంఘం అధ్యక్షులు మల్లెపల్లి దుర్గారావు ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా ఇదే తరహాలో ఆలయ పునర్ నిర్మాణానికి విరాళాన్ని అందించి ఆలయం పూర్తి కావడానికి సహకరించాలని గ్రామస్తులే కాకుండా పరిసర ప్రాంతాల



ప్రజలతో పాటు,భక్తులు, ఎవరైనా విరాళాన్ని అందించాలనుకుంటే అందుకు ఆలయ నిర్మాణ కర్త, చైర్మన్ అందుబాటులో ఉంటారని వారికి తమ విరాళాన్ని అందించాలని తెలిపారు భక్తులు దాతలు అంతా నగదు, వస్తురూపేనా విరివిగా విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు... అనంతరం ఆలయ నిర్మాణ కర్త పురోహితులు ఇరువంటి సత్యనారాయణ శర్మను పురగిరి క్షత్రియుల ఆధ్వర్యంలో శాలువాను కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న,గ్రామపుర ప్రముఖులు దాచేపల్లి అరవింద్,జూకూరి అంజయ్య,జూకూరి గాంధీ, నల్లపు శ్రీనివాస్, నల్లపు వెంకటేశ్వర్లు, మామిడి శ్రీనివాస్, ముదిగొండ లక్షీ ్మ నరసయ్య, దాచేపల్లి నాగేష్, నల్లపు రామకృష్ణ, నల్లపు అంజయ్య, దొంగరి కర్ణాకర్, నల్లపు సైదులు, ఇంజమూరి సోమయ్య, దాచేపల్లి జనార్ధన్, సుంకర వీరభద్రయ్య, లొడంగి రవి, సుంకరి నాగభూషణం, బట్టిపల్లి సైదులు, జూకూరి సైదులు, జూకూరి గురవయ్య, సుంకరి గురవయ్య, మామిడి బిక్షం, జుట్టుకొండ సునీల్,మల్లేపల్లి ఉత్తేజ్, మల్లేపల్లి ఏకాన్ష,తదితరులు, పాల్గొన్నారు....

## రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

*తుంగతుర్తి. సెప్టెంబర్ 15. ప్రభాత వార్త*

బారాసోసియేషన్ విజ్ఞప్తికి ప్రభుత్వం స్పందించి పనులు ప్రారంభించగా హర్షించదగ్గ విషయమని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు . రాష్ట్రకాంగ్రెస్ పార్టీ నాయకుడుఅనపర్తి జ్ఞాన సుందర్ అన్నారు తుంగతుర్తి కోర్టు ముందు భారీ గుంతలు బడి కోర్టుకు వచ్చే కచ్చిదారులకు ఇతర గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని బార్ అసోసియేషన్ ద్వారా రాష్ట్ర హైకోర్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి ఆర్ అండ్ బి అధికారులకు విన్నవించగా స్పందించి సోమవారం పనులు ప్రారంభించడం అర్శించదగ్గ విషయమని అన్నారు జరుగుతున్న పనులను న్యాయవాదులతోపరిశీలించి మాట్లాడుతూ రోడ్డు పనులు సత్వరమే నాణ్యమైన విధంగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తేవాలని కోరారు అదే విధంగా వెలుగు పెల్లి నుండి రావుల పెల్లికి వెళ్లే రహదారి పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని అధికారులను



కోరారుఅలాగే కోర్టు నిర్మాణ పనులకు కూడా త్వరలో ప్రారంభమయ్యే విధంగా అధికారులు దృష్టి సారించాలని కోరారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే సామేలుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కారింగుల వెంకటేశ్వర్లు, న్యాయవాదులు భాషబోయిన వేణురాజ్, మల్లెపాక రవికుమార్, వంగాల నాగరాజు, సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దబోయిన అజయ్, శ్రీకాంత్, బత్తుల జలేందర్, బొంకూరి నాగయ్య, కోట రామస్వామి, దేవేందర్, రమేష్, పులుసు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందించి ఆదుకోవాలి

*వేములపల్లి, సెప్టెంబర్ 15ప్రభాత వా*

వేములపల్లి మండల పరిధిలోని గ్రామాలలో యూరియా మొదటి దఫ ఫైర్ కు వేసేటందుకు సమయం దాటిపోయిన ఆలస్యం అవుతున్న గాని దిగుబడులు రావని రైతులకు తెలిసిన చేసేదేం లేక నిస్సహాయ స్థితిలో ఉన్న పరిస్థితి ఈపాటికి రెండోసారి కూడా యూరియా వేసే పరిస్థితి దాటిపోతున్న మొదటిసారి వేసేటందుకే దిక్కులేని పరిస్థితి ప్రతి గ్రామానికి ప్రభుత్వం వ్యవసాయ అధికారుల అంచనాల ప్రకారం 90!! భూములకుపైగా భూములు సేవియం అవుతున్న పరిస్థితి కానీ యూరియాని అందించడంలో వ్యవసాయ అధికారులు ప్రభుత్వం ఘోరంగా విఫలమైనారు రెండోవైపు గ్రామాలలో మాత్రం అధికార పార్టీ వారు ఊరికో కోడి మనిషికో ఈక అన్నట్టుగా మండలం మొత్తం కూడా పట్టుమని 100 బస్తాలు పంచే పరిస్థితి లేదు. అధికార పార్టీ వారు మేము కూడా పంచుతామని జోక్యం చేసుకొని వారు కూడా రైతాంగానికి యూరియా అందించడంలో విఫలమైనారు పది రోజుల నుండి నామమాత్రంగా ఒకటి రెండు గ్రామాలలో యూరియాని ఇచ్చినట్లు చేసి చేతులు దులిపేసుకున్న పరిస్థితి కనిపిస్తుంది వేలాది ఎకరాలలో పొలాలు మీరిచ్చేదేమో 5,10, సంచులలో ఇచ్చినారు దీనికి కొండంతలు గోరంతలుగా చేస్తున్నారు మరోవైపు కొంత మంది అధికార పార్టీ వారు మీమిస్తేనే యూరియా చల్లుకున్నట్టు చులకనగా చూడటం తగదన్నారు అందరికీ అందించడంలో విఫలమైనారు మీరిచ్చేదేదో అందరికీ పార్టీలకతీతంగా నిష్పక్షపాతంగా రైతుల అందరికీ సరిపడా అందించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాదూర్ శశిధర్ రెడ్డి ఈరోజు వేములపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కోడి రెక్క వెంకన్న చల్లబట్ల ప్రణీత్ రెడ్డి వడ్డగాని సైదులు బొమ్మగాని ఎల్లయ్య పాల్గొన్నారు

# రాష్ట్ర పోలీస్, రాష్ట్ర సేవలో అహర్నిశ జీవితం

**పోలీసులుకు కష్టాలు ఉంటాయి,కన్నీళ్లు ఉంటాయి ...వారికి మనలాగే కుటుంబాలు ఉంటాయి ...పోలీసులను గౌరవించాలి ...తెలంగాణ రాష్ట్ర పోలీస్‌శాఖకు సెల్యూట్**





*గట్టుప్పల్,15సెప్టెంబర్,(ప్రభాతవార్త):* భారత దేశంలోని ప్రతి రాష్ట్రం తన ప్రజల రక్షణకోసం అద్భుతమైన పోలీస్ వ్యవస్థను కలిగి ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర పోలీస్‌కూడా ఆ కుటుంబంలో ఒక ముఖ్య భాగం. ఈ స్టోరీలో మనం తెలంగాణ రాష్ట్ర పోలీస్ జీవితం ఎలా సాగుతుందో, వారి బాధ్యతలు, సవాళ్లు, వారి సమర్థత గురించి తెలుసుకుందాం...

ఒక కలనుండి వృత్తిగా మారడం, తెలంగాణ రాష్ట్ర పోలీస్‌కావాలనేది చాలామంది యువతకు కల. పిల్లలప్పుడు న్యాయవంతమైన సమాజం ,ప్రజలు రక్షణకోసం సేవ చేయాలని కలలు కనేవారు ఎంతో మందే ఉన్నారు. ప్రతి పోలీస్ అధికారి తమ జీవితంలో నిబద్ధత, కష్టపడి చదువు, శిక్షణ తీసుకుని ప్రభుత్వం నిర్వహించే పోలీస్ ఆన్‌లైన్ పరీక్షలు, ఫిజికల్ టెస్టులు, ఇంటర్వ్యూల ద్వారా ఈ పొజిషన్ సాధిస్తారు. ఉదాహరణకు ఒక సాధారణ గ్రామీణ యువకుడు చిన్న వయసులోనే ప్రజల సేవలో ముందజం కావాలని సంకల్పిస్తాడు. స్కూల్ చదువు పూర్తిచేసి జిల్లా స్థాయిలో పోలీస్ ఉద్యోగం పోటీపరీక్షలు ఇస్తాడు. సగటు పోలీస్ ఉద్యోగానికి మినిమం విద్యార్హత, ఫిజికల్ స్టాండర్డ్స్ ఉంటాయి. కఠిన శిక్షణ గడిపి ఫీల్డ్‌లో పనిచేయడం ప్రారంభిస్తాడు. పట్టింపు, కష్టపాటు, ప్రజల రక్షణ అంటే పోలీస్ ఉద్యోగ జీవితం. పోలీస్ ఉద్యోగంఅంటే రోజూ ప్రజలకోసం సమర్పణతో పని చేయడం, రోజువారి విధులు పోలీస్‌వారి బాధ్యతలతో ఉంటాయి. ప్రజల రక్షణ అంటే మోసం, దొంగతనం, హింస, అక్రమ కార్యకలాపాలనుండి ప్రజలను రక్షించడం, చర్యలు తీసుకోవడం, కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టం.

**ప్రాంత పర్యవేక్షణ:** పోలీస్ స్టేషన్‌ల ద్వారా పోలీస్ ఆఫీసర్లు తమ నియంత్రణ ప్రాంతాల్లో శాంతి క్రమాన్ని కాపాడటం, అత్యవసర సేవలు అంటే ప్రమాదాలు, దుర్ఘటనలు జరిగే సమయంలో ప్రజలకు అత్యవసర సహాయం అందించడం.

**కమ్యూనిటీ పోలీసింగ్:** అంటే ప్రజలతో స్నేహపూర్వకంగా సంబంధాలుపెంచి సమస్యలు ముందుగానే తెలుసుకుని పరిష్కరించడం, పోలీసులు సవాళ్లు, సమస్యలు ఎదుర్కొంటారు.

తెలంగాణ పోలీస్ ఉద్యోగంలో ఎంతో కష్టతరం ఉంటుంది. సమయానికి బయటికివెళ్లడం, ప్రజల సమస్యలు వేగంగా పరిష్కరించడం, తప్పులులేని న్యాయవిధానం పాటించడం, పనిభారం, రాత్రి గార్డులు, ఉష్ణోగ్రతలు, ప్రమాదకరఘటనలు ఎదుర్కోవడం ఈ ఉద్యోగంలో భాగమే. అదేవిధంగా కొన్నిసార్లు ప్రజలనుండి ఆపేక్షలు కూడా ఎదురవుతాయి. అయినప్పటికీ ఒక నిజమైన పోలీస్ తన ధైర్యంతో నిబద్ధతతో ముందుకు సాగుతాడు.

**పోలీస్ ఆఫీసర్ ఘనతలు:** తెలంగాణ పోలీస్‌శాఖలో పోలీస్ అధికారి గౌరవనీయంగా సేవ చేశారు. అవార్డులు, సర్టిఫికెట్, మెరిట్ ప్రమోషన్లు అందుకుని తమ సేవను ప్రజల జీవితాల్లో ఒక వెలుగుమాదిరిగా నిలబెట్టారు. ఉదాహరణకు ఒక పోలీస్ అధికారి మెరిట్ అవార్డు లభించి అత్యంత ప్రమాదకరకేసును సాఫీగా పరిష్కరించడంద్వారా రాష్ట్రస్థాయిలో ప్రశంస పొందడం జరుగుతుంది. జీవితాన్ని రాష్ట్ర సేవకు అంకితం చేయడం తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఉద్యోగం వలన వ్యక్తిగత జీవితం కొన్ని పరిమితమవుతుంది. కుటుంబ సమయానికి తక్కువ అవకాశం, ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్ లేదా ఫీల్డ్‌లో ఉండటం, సమస్యల పరిష్కారానికి శాశ్వత సిద్ధత. అయితే ప్రతి పోలీస్ అధికారి రాష్ట్ర సేవలకు ప్రజల శాంతికి, న్యాయాన్ని పరిరక్షించడానికి తన జీవితాన్ని అంకితం చేసుకుంటాడు.

సబ్ ఇన్‌స్పెక్టర్ తెలంగాణ సబ్ ఇన్‌స్పెక్టర్(ఎస్ఐ) పోలీస్‌శాఖలో ఒక కీలక స్థానం. ఎస్ఐ ఒక పోలీస్ స్టేషన్‌లో ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, క్రమశిక్షణ అధికార, మరియు ప్రజా రక్షకుడు. ఆయన కింద కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ పనిచేస్తారు.

కనీసం డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. తెలంగాణ రాష్ట్ర లెవెల్ టిఎస్ఎల్‌పిఆర్‌బి నిర్వహించే ఎస్ఐ రిక్రూట్‌మెంట్ పరీక్ష రాయాలి. రాత పరీక్ష, ఫిజికల్ ఎఫిషెన్సీ టెస్ట్ ,పేట్ మెడికల్ టెస్ట్ తర్వాత మాత్రమే ఎంపిక అవుతారు.

**ఎస్ఐ బాధ్యతలు:** పోలీస్ స్టేషన్‌లో కేసులునమోదు, దర్యాప్తు, విచారణ చేయడం, చట్టం, శాంతి కాపాడటం, నేరస్తులను పట్టుకోవడం, ట్రాఫిక్ నియంత్రణ, విఐపి బందోబస్త్ నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో రక్షణ చర్యలు తీసుకోవడం.

**ఎస్ఐ ఉద్యోగ జీవితం:** రోజువారి 12-14 గంటల పని ఉంటుంది. ఎప్పటికప్పుడు ఫోన్ కాల్‌మీద ఉండాలి. ప్రజలతో నేరుగా మమేకం అవ్వాలి. సమస్యలు పరిష్కరించడంలో తెలివి, సహనం అవసరం. ఒక ఎస్ఐ నేరాలను అరికట్టి, సమాజంలో శాంతి నెలకొల్పుతాడు. సమాజానికి ఆదర్శంగా నిలుస్తాడు. నిజాయితీ, ధైర్యంవల్ల ఉన్నత పదవులకు ఎదగవచ్చు. డిఎస్‌పి, ఎస్పీ వరకు ప్రమోషన్ సాధ్యమే. ఎస్ఐ ఉద్యోగంలో వ్యక్తిగత జీవితం తక్కువే. కుటుంబంతో సమయం గడిపే అవకాశం తగ్గుతుంది. అయినా ప్రజల భద్రతకోసం తమ జీవితాన్ని అంకితం చేస్తారు.

## శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 15, (ప్రభాత వార్త) :* హుజూర్ నగర్ పట్టణంలో వేంచేసియున్న శ్రీ వేణు గోపాల సీతారామచంద్ర స్వామి దేవ స్థానంలో సోమవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు వైష్ణవ సంప్రదాయం ప్రకారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం మంగళ నీరాజన మంత్ర పుష్పం తీర్థప్రసాద వినియోగం జరిపారు. సాయంత్రం 6 గంటలకు దేవాలయ ఆవరణ లో ఉట్టు కొట్టు ఉత్సవము కన్నుల పండు గ గా, వైభవంగా జరిగినది. అనంతరం స్వామిని పల్లకిలో పట్టణ పురవీధులలో ఊరేగించా రు. ఈ ఉత్సవ కార్యక్రమం లో ఈవో కొండారెడ్డి ఆలయ స్థానాచార్యులు, అర్చకులు భక్తులు, యాదవ సోదరులు పాల్గొన్నారు.



## దేశ భవిష్యత్తుకు "యువత "శక్తి భాగస్వాములు కావాలి...

*కొణిజర్ల సెప్టెంబర్ 15(ప్రభాత వార్త):* దేశ భవిష్యత్తు బంగారు బాటలు వేయాలంటే యువత ఉన్నత చదువులతో పాటు, అన్ని రంగాల్లో సృజనాత్మకతతో కూడిన ఆవిష్కర ణలతో ముందుకు పయనించి గొప్ప శక్తి భాగస్వాములు కావాలని సిపిఎం జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ బండారు రమేష్ ఆకాంక్షి ంచారు. చిన్న మునగాల గ్రామంలో మాట్లాడుతూ యువత సృజనాత్మకతకు పునాది వంటి వారని, దాన్ని సాకారం చేసుకోవాలంటే, విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో కూడిన ఉన్నత చదువులు చదివి, ఉన్నత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవడంతోపాటు, సమాజ ప్రగతి శక్తి చోద కాలైన సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య వైద్య రంగాల్లో ప్రవేశించి, విప్లవాత్మకమైన, సృజనాత్మ కతతో కూడిన ఆవిష్కరణలను ఆవిష్కరించి, దేశ భవిష్యత్ తరాలకు అందించే శక్తి భాగస్వా ములుగా ఎదగాలని ఆకాంక్షి ంచడంతోపాటు, యువతకు దిశా నిర్దేశం చేశారు. నాటి స్వతంత్ర పోరాట సాధనలో ఆంగ్లేయుల చేతిలో మొట్టమొదటిగా ఉరి తీయబడ్డ కర్తార్ శరబ్ సింగ్,తో పాటు భగత్ సింగ్, అల్లూరి సీతారామ రాజు లు వంటి యువకుల ప్రాణ త్యాగాల ఫలితమే స్వాతంత్ర పోరాటానికి దేశ ప్రజలను సంఘటితం చేసిన వీరవనిత వారిదని కొనియాడారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణను అవలంబించకమత్తు, వ్యసనాలకు బానిసల వడమే కాక కొందరు ఉన్మాదులుగా మారి హత్యలు, అత్యాచారాలు, దోపిడి దొంగతనాలు వంటి నేరమయ జీవితానికి అలవాటు పడి, సంఘ విద్రోహ శక్తులుగా మారుతూ, ఉండడం దురదృష్టకరం అన్నారు, విద్యార్థి దశ నుండే వారికి ఉన్నత విద్య అందేలా పటిష్టమైన చర్యలు చేపట్టి దేశ భవిష్యత్ తరాలకు యువత పునాదిగా ఉండేలావారిని

## బూరుగడ్డ దేవాలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు..



*హుజూర్ నగర్ రూరల్, సెప్టెంబర్ 15 ప్రభాతవా* మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోనిశ్రీ ఆది వరహా లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం లో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అభిషేకములు, పూజ కార్యక్రమాలు ఘనంగా జరిపించారు. అదేవిధంగా దేవాలయం లో సాయంత్రం ఉట్లు కొట్టే కార్యక్రమం అత్యంత వైభవంగా కన్నుల పండువగా చేశారు. తదుపరి స్వామి వారి తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు తిపిరిశెట్టి హరీష్, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, గంధం అంజయ్య, పెనుబెల్లి హనుమంతరావు, మేరిగా కవిత, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, పి శ్రీనివాసచార్యులు, రఘుమోహనాచార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, మంత్రి ప్రగడ వెంకటేశ్వరరావు, పెద్ద గొల్ల పోదిల నరసింహారావు, లక్ష్మి, ఉషారాణి, అరుణమ్మ, అంజమ్మ, ఆలయ సిబ్బంది ,భక్తులు పాల్గొన్నారు.



## పింఛన్లు పెంచాలంటూ ధర్నా

*గరిడేపల్లి, సెప్టెంబర్ 15, (ప్రభాతవార్త) :* మండల కేంద్రమైన గరిడేపల్లి తహసిల్దార్ కార్యాలయం లో పింఛన్లు పెంచాలంటూ సోమవారం ధర్నా నిర్వహించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి బి వి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ప్రకారం పింఛన్లు పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర దాటినప్పటికీ పింఛన్లు పెంచడం లేదని ఆరోపించారు. వికలాంగులకు 6000 వృద్ధులు వితంతువులకు 4000 రూపాయల పెన్షన్ అందిస్తామని చెప్పి ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పింఛన్లు పెంచి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వారు కోరారు. అనంతరం తహసిల్దార్ బండ కవితకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బి వి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం నరేష్ రెడ్డి, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి, ఎంఆర్పిఎస్ ఎంఎస్పి మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న, ఎంఎస్పి మండల అధ్యక్షులు పోలంపల్లి రాంబాబు, ఎం జె ఎఫ్ మండల అధ్యక్షుడు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి

*రాజాపేట, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)* తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు రేణిగుంట గ్రామంలో చింతలపూడి రామ్ రెడ్డి విగ్రహం వద్ద ,రెడ్డి బేగంపేట గ్రామంలో బద్దం నర్సిరెడ్డి జిట్టా రామచంద్రారెడ్డి చిగుళ్ల మల్లయ్య జంగం శంకరయ్య ల బాలయ్య బలిజ వీరయ్య గారలస్తూపం లావద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రైతాంగ సాయుధ పోరాట చరిత్రను బిజెపి వక్రీకరిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగ, సిపిఐ మండల శాఖ కార్యదర్శి ఇంజ హేమలత, మండల సహాయ కార్యదర్శి మూలపోవయ్య ఒగ్గు కరుణాకర్ మూల హరినాథ్ దేవి సత్తయ్య ఆకుల బాల నరసయ్య దొంతి సారవు లక్ష్మీ మ్మపతి గంధ మల్ల రాజయ్య పుట్ట గణేష్ మంగా

## అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేయాలి..



*హుజూర్ నగర్ రూరల్, సెప్టెంబర్ 15,ప్రభాత వా*

హుజూర్ నగర్ మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలోని అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సోమవారం సిపిఎం మండల కమిటీ వారి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ మాట్లాడుతు గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్నాయని , వెంటనే పూర్తి చేసి అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని అన్నారు .గత ఎనిమిది సంవత్సరాలుగా ఇండ్లు అసంపూర్తిగా ఉన్నాయని, కాంట్రాక్టర్లు మారిన ఇండ్లు నిర్మాణం పూర్తి చేయకపోవడంతో కంపచట్లతో నిండి శిధిలావస్థకు చేరాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఊసే లేదన్నారు. సీతారాంపురంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి పేదలకు ఇవ్వాలి, లేదంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చే వరకు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు చందాల భిక్షం, బండి గోపి, షేక్ ఖాసిం , భాస్కర్, సరిత, లచ్చయ్య, మహేష్, సాయి ,దుర్గమ్మ, ప్రశాంత్ ,మల్లమ్మ , మార్త, సైదులు ,కార్తీక్ ,ఏసు,వెంకటేష్ ,యాదమ్మ ,సరోజన,బజార్ ,ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

*నేరేడుచర్ల సెప్టెంబర్ 15 ప్రభాతవా*

స్తహకార సంఘం అందించే రుణాలను రైతులు చేసుకోవాలని డిసిసిబి డైరెక్టర్ నేరేడుచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి అన్నారు, సోమవారం స్థానిక సహకార సంఘంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక రుణాలు, పంట రుణాలు అందించడానికి ప్రస్తుతఖరీఫ్ సీజన్ కు నిధులు ఉన్నందున రైతులు వినియోగించుకోవాలని కోరారు, మరో పది రోజుల్లో ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నందున అవసరమైన రైతులు రుణాలు తీసుకోవాలన్నారు,!!! సహకారపరపతిసంఘంలో!!!యూరియా సప్లై వచ్చినంత వరకు!!!రైతులకు అందించడం జరుగుతుందనీ!!సహకార సంఘానికి యూరియా అలాట్మెంట్ చేయాలి ని అధికారులు స్పందించి యూరియాను సహకార సంఘానికి!!!వచ్చేలా చూడాలని ప్రభుత్వ అధికారులకు కొరతామని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కొప్పుల రాంరెడ్డి, డైరెక్టర్లు తాళ్ల రామకృష్ణారెడ్డి, దేవులపల్లి శంకరాచారి, తాళ్ల సురేష్ రెడ్డి, నూకల వెంకట్ రెడ్డి, చందమల్ల వెంకన్న, గోలి సైదులు, శేఖర్ రెడ్డి, సపావత్ భుక్య, సహకార సంఘం సీఈవో శ్రీనివాస్, సిబ్బంది రామచంద్రారెడ్డి, !!వెంకటరెడ్డి, నగేష్, వెంకట్, నరేష్,!!!పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పది

*చింతలపాలెం (ప్రభాత వార్త) సెప్టెంబర్ 15 :*



సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సన్మాన సమావేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 12 మంది సెకండరీ గ్రేడ్ టీచర్ (లీబిగి) లో చింతలపాలెం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (లీశిశిలీ) ఉపాధ్యాయురాలు నకిరేకంటి అనసూర్య కు చోటు దక్కడం చాలా గర్వకారణమన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం వారి కృషి ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, ఎంపీపీఎస్ హెడ్ మాస్టర్ మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ లెజెండరీ పురస్కార అవార్డు పొందిన నరసింహ చారి

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 16, ప్రభాత వార్త :*



శ్రీ విరాట్ విశ్వకర్మ ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ ఆధ్వర్యం లో శ్రీ విరాట్ విశ్వకర్మ మహోత్సవం 2025ను పురస్కరించుకొని ఆదివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో రాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాలు లో నిర్వహించిన శ్రీ విశ్వ కర్మ జాతీయ పురస్కారాల కార్య క్రమం లో పట్టణానికి చెందిన చేపూరి నరసింహచారికి వివిధ సమాజ సేవ రంగంలో కృషిని గుర్తించి విశ్వకర్మ ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ వారు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి పీఠం సిద్దిపేట పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ స్వామి గిన్నిస్ బుక్ వర ల్డ్ అవార్డు గ్రహీత, బతుకమ్మ తల్లి గ్రంథకర్త డాక్టర్ వంగల శాంతి కృష్ణ ఆచార్య విశ్వకర్మ ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్తు చైర్మన్ పోలోజు రాజకుమార్ అయోధ్య బాల రాముడి బంగా రు పాదుకలు రూపొందించిన పిట్టంపల్లి రామలింగ చార్యులు చేతుల మీదుగా శ్రీ విశ్వకర్మ స్ఫూర్తి లెజెండరీ జాతీయ పు రస్కారం పొందారు. ఈ కార్య క్రమంలో పొన్నగం టి శ్రీనివాస్ ఆచారి అద్దంకి నాగరాజు, ఆచా ర్య చెన్ను పల్లి శ్రీనివాసచారి తంగెళ్ల పల్లి అరవింద స్వామి, పోకూరి లక్ష్మణాచారి మాజోజు నరసింహచారి నారాయణ దాసు జ్యోతి కొమరవెల్లి దేవస్థానం ఒగ్గు పూజారి ముక్కపెల్లి రాజ మల్లు యాదవ్, వెంకట కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.



## ప్రణాళిక బద్ధంగా విద్యనుభ్యసిస్తే ఉజ్వలభవిష్యత్తు

*నేరేడు చర్ల సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసిస్తే ఉజ్వల భవిష్యత్తుని పొందవచ్చని నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్, ఇంపాక్ట్ ట్రైనర్ యాంటీ నార్కోటిక్ సోల్జర్ హరివిల్లు క్లబ్ అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలత, ఇంపాక్ట్ ట్రైనర్ సరికొప్పుల నాగేశ్వరరావు అన్నారు, సోమవారం నేరేడుచర్ల లోని పినాకిల్ స్కూల్లో మాదకద్రవ్యాల నిర్మూలనకు నిర్వహించిన అవగాహన సదస్సులో విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు,విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికా బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని అన్నారు. సమయం చాలా విలువైనదని రోజులో ఉండే 24 గంటలలో 7 గంటలు అమ్మ నాన్నలతో, ఆటపాటలతో గడపాలని, 8 గంటలు నిద్రపోవాలని మిగతా 9 గంటలు చదువుకు కేటాయించాలని సూచించారు. ఉత్తమ నడవడిక గల విద్యార్థులుగా, బావి భారత పౌరులుగా ఉన్నత స్థానంలో ఉంటే సమాజం లో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులచే డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పినాకిల్ విద్యాసంస్థ చైర్మన్ షేక్ మధార్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## అమరులకు ఘన నివాళులు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామానికి చెందినవీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరులకు సోమవారం ఘనంగా నివాళులర్పించారు.సాయిద తెలంగాణ పోరాట అమరవీరులు దేవబత్తినేని వెంకటేశ్వరరావు, వల్లభనేని సీతారా మయ్య, నందమూరి నారాయణ, పెండెం రాములు, వాసిరెడ్డి నరసయ్య ,అరిబండి లక్ష్మీనారాయణ, అరిబండి ఓంకార్, కొంజేటి నారాయణ, కొంజేటి సత్యవతి, అరిబండి నారాయణ, కోడి సర్వయ్య లకు పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను,మండల కమిటీ సభ్యులు మర్రి నాగేశ్వరరావు, అల్వాల శ్రీధర్, పాలకూరి రాములమ్మ, బొప్పన రానమ్మ, అరి బండి ప్రసాదరావు, నందమూరి బాబురావు, వల్లంశెట్ల నారాయణ, మర్రి వెంకటయ్య, మడ్డి సైదులు, దుబాసి శ్రీను, జీడిమెట్ల లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 16, ప్రభాత వార్త :*

హుజూర్ నగర్ పట్టణంలో వేంచేసియున్న శ్రీ వేణు గోపాల సీతారామచంద్ర స్వామి దేవ స్థానంలో సోమవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు వైష్ణవ సంప్రదాయం ప్రకారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం మంగళ నీరాజన మంత్ర పుష్పం తీర్థప్రసాద వినియోగం జరిపా రు. సాయంత్రం 6 గంటలకు దేవాలయ ఆవరణ లో ఉట్లు కొట్టు ఉత్సవము కన్నుల పండు గ గా, వైభవంగా జరిగినది. అనంతరం స్వామి ని పల్లకిలో పట్టణ పురవీధులలో ఊరేగించా రు. ఈ ఉత్సవ కార్యక్రమం లో ఈవో కొండారెడ్డి ఆలయ స్థానాచార్యులు, అర్చకులు భక్తులు, యాదవ సోదరులు పాల్గొన్నారు.

## నేడు కోదాడ పట్టణంలో సురవరం సంతాప సభ



*గరిడేపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :*

కోదాడ పట్టణంలో మంగళవారం స్వర్గీయ సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభను నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు తెలిపారు. గరిడేపల్లి లో ఆయన సోమవారం మాట్లాడుతూ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని కాశీనాదం ఫంక్షన్ హాల్ లో సురవరం సంతాప సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు సిపిఐ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సంతాప సభకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. సురవరం సుధాకర్ రెడ్డి కమ్యూనిస్టు పార్టీకి చేసిన సేవలు త్యాగాలు మరువలేనివని ఆయన తెలిపారు. ఈ సంతాప సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మాత్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్ల వెంకటరెడ్డి, కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, కన్నా చంద్రశేఖర్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం లాంటి పెద్దలు పాల్గొంటున్నారని పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంతాప సభను దిగ్విజయం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి, రవి నాయక్, ధరావత్ హుస్సేన్, నాయని సైదులు, కుక్కడపు సైదులు, కుక్కునూరి నాగయ్య, ముస్తఫా, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేకుండా చూడాలి



*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 16, ప్రభాత వార్త :*

హుజూర్ నగర్ నియోజకవర్గంలో రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని ఉమేష్ చంద్ర ఫౌండే షన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్ సోమవారం ఆర్డీఓ తహసిల్దార్, వ్యవసాయ అధికారులకు వినతి పత్రం అందించి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ హుజూర్ నగర్ నియోజక వర్గం లో డిమాండ్ కు సరిపడా యూరియా అందించేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకొని అగ్రిస్ సెంటర్లకు, ప్రాథమిక సహ కార సంఘాలకు యూరియా నిల్వలు ఉండేలా చర్యలు తీసు కోవాలన్నారు. యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలకుండా చర్య లు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యు లు రాకేష్ సతీష్, మట్టపల్లి, వినయ్ రాంబాబు, శ్రీను వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహణ

### డిఆర్డీఓ అడిషనల్ ఆఫీసర్ నవీన్ కుమార్

మాడుగులపల్లి, సెప్టెంబర్ 15(ప్రభాత వార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, 4 విడత సామాజిక తనికీలోభాగంగా,సోమవారం మండల కేంద్రం లోని రైతు వేదికనందు ఏప్రిల్ 01, 2024 నుంచి 31మార్చి 2025 వరకు సంవత్సర కాలంలో చేపట్టిన 265 పనులకు గాను కూలీలకు వేతనంగా 3,81,09,879 చెల్లించిన రూపాయలు, సామాగ్రి కి ఖర్చు చేసిన 970293 మొత్తంను కలిపి 3,90,80,172 రూపాయలను,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, సీసీ రోడ్, జీపీ బిల్డింగ్ లకు, 72 పనులకుగాను 3,46,87,348 రూపాయలు ఖర్చు చేసిన పనులకు సామాజిక తనిఖీ, 01.సెప్టెంబర్ 2025 నుండి 14 సెప్టెంబర్ 2025 వరకు గ్రామలలో తనిఖీ నిర్వహించి వచ్చిన అంశాలపై, ప్రజా వేదిక నిర్వహించడం జరిగిందని కొందరు రిజిస్టర్ల నమోదులో అలసత్వం వహిస్తే సహించేది లేదని,రిజిస్టర్ లు ఎప్పటికప్పుడు అప్డేట్ ఉండాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ అడిషనల్ డిఆర్డిఓ నవీన్ కుమార్ తెలిపారు. వారి వెంట అధికారులు డిస్ట్రిక్ విజిలెన్స్ ఆఫీసర్ చకిలం వేణుగోపాల్ రావు,ఫసియోద్దిన్,ఇంచార్జి ఎంపిడిఓ సంగీత,ఎపిఓ నంద్యాల. శ్రీనివాస్ రెడ్డి,ఎస్ఆర్పి చెన్న కేశవులు, ఈసీ బాలునాయక్, టెక్నికల్ అసిస్టెంట్ లు యాదగిరి, శ్రీను, సత్యనారాయణ, శోభ, సౌజన్య, సీ ఓ హరీష్, పీఎస్ కాషీమ్, సతీష్,నాగేందర్, ఇశ్రత్, ఎఫ్ ఎ రాజేశ్వరి, సాలయ్య, శ్రీనివాస్ రెడ్డి,సైదులు,రవీందర్,సుకన్య,, డిఆర్పి లు మొదలగు వారు పాల్గొన్నారు.




## కొండమడుగు సర్వే నెం 756 ఎండోమెంట్ రికార్డు నుండి తొలగించాలని కలెక్టర్ కు వినతి

బీబీనగర్, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త:

మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలోగల సర్వేనెంబర్ 756 ఎండోమెంట్ రికార్డు నుండి తొలగించాలని కోరుతూ గ్రామానికి చెందిన అ ఖిలపక్ష నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. గ్రామ పరిధిలోని 756 సర్వేనెంబర్ లో గల భూమి దేవస్థాన భూమిగా ప్రభుత్వ రికార్డుల్లో ఉన్నదని, భూమిలో గత 30 సంవత్సరాల క్రితం నుండి ఇల్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. పంచాయతీ అన్ని వసతులు కల్పించింది. కొత్తగా నిర్మించుకునేవారు బ్యాంకులోన్ కోసం వెళ్లగా ప్రభుత్వ భూమి మీద ఉన్న దానిపై లోన్ ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. పేద ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. 756 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిని



ఎండోమెంట్ రికార్డుల నుండి తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతల సుదర్శన్ రెడ్డి, భుషపాక మల్లేష్, కనక బోయిన రాజ మల్లేష్, కాడిగళ్ళ బాబురావు, కడెం సాయి ప్రసాద్, కురుమిళ్ళ భాస్కర్, భానుచందర్ తదితరులు ఉన్నారు.

## కురుమ సంఘం మండల కమిటీ ఎన్నిక

ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త:

కురుమలు ఐక్యంగా ఉండాలని కురుమ సంఘం జిల్లా నాయకులు కోరే బిక్షపతి, జెట్ట యాదగిరి సమక్షంలో ఆత్మకూరు(ఎం) మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోరే లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా కోరే బీరప్ప, ప్రధానకార్యదర్శి మజ్జిగ అశోక్, కమిటీ సభ్యులు కోశాధికారిగా మజ్జిగ రవీందర్, కార్యదర్శిగా మజ్జిగ శ్రీశైలం, కార్యవర్గ సభ్యులుగా కోరే శ్రీశైలం, మజ్జిగ రామ నర్సయ్య, కక్షేరబోయిన మల్లేశం, మజ్జిగ ఎలందర్, కోరే అశోక్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమములో గౌరవ అధ్యక్షులు మజ్జిగ రాంబాబు,మాజీ అధ్యక్షులు కోరే బీరయ్య, కోరే కనకయ్య, కురుమ సంఘము కుల సభ్యులు, యువజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు గోల్డ్ మెడల్స్ తో సత్తా చాటిన జాగృతి విద్యార్థులు

భువనగిరి రూరల్ సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త:




భువనగిరి పట్టణ కేంద్రంలో జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు 4 కపర్లుగా నిలిచి గోల్డ్ మెడల్స్ సాధించి సత్తా చాటారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ నాల్గవ స్నాతకోత్సవం సందర్భంగా యూనివర్సిటీ ప్రాంగణంలో సోమవారం జాగృతి విద్యార్థులు నాలుగు గోల్డ్ మెడల్స్ సాధించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా యూనివర్సిటీ ఛాన్సలర్ విష్ణుదేవ్ వర్మ ,గవర్నర్ తెలంగాణ, ప్రొఫెసర్ బి ఎస్ మూర్తి,డైరెక్టర్ ఐఐటి హైదరాబాద్ హాజరై స్నాతకోత్సవంలో భాగంగా యూనివర్సిటీ టాపర్లుగా నిలిచిన తీ.హారిక బీదివీలీ ,రీ. భవాని తీతీతీ దితి , వి.రమ్యశ్రీ (తీతీతీ) , శ. యామిని (తీదివీలీదితి) విద్యార్థినిలకు గోల్డ్ మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, పాల్గొని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు

## మండల జాతీయ మానవ హక్కుల సంఘం చైర్మన్‌గా నియామకం

### నోముల రవిందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త:



జాతీయ మానవ హక్కుల సంఘం చైర్మన్‌గా మండల పరిధిలోని తిమ్మాపూరం గ్రామానికి చెందిన నోముల రవిందర్ రెడ్డిని జాతీయ మానవ హక్కుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల చైర్మన్ గా నియమిస్తూ జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి ఆత్మకూరు(ఎం) లో నియామక పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా నోముల రవిందర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు ఎండి యాసీన్ కి,రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగా శ్రీనివాస్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భారత దేశంలో మానవ హక్కులను పరిరక్షి ంచడానికి ఏర్పాటైన సంఘమే మానవ హక్కుల సంఘం అని అన్నారు. ప్రజలకు సంపూర్ణ రక్షణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని కోరారు. జిల్లాలో మానవ హక్కుల సంఘం బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ మన్నె పద్మారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, రామన్నపేట మండల చైర్మన్ దాసరి బుచ్చిరెడ్డి, జిల్లా నాయకులు వల్ల జితేందర్ రెడ్డి, దేవిరెడ్డి సత్తిరెడ్డి, గుర్రం మల్లేష్, నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం:

ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త: మండలంలోని మోదుగుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ గ్రామ శాఖ అధ్యక్షులు బొక్క శ్రీకాంత్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. వారి కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.10,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి తల్లి బొక్క అంజమ్మకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మోదుగుంట గ్రామ శాఖ అధ్యక్షులు సోలిపురం తిరుమల్ రెడ్డి, మండల సెక్రెటరీ జనరల్ మామిడి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు సోలిపురం ఎల్లారెడ్డి, మామిడి అంజిరెడ్డి, సోలిపురం దేవేందర్ రెడ్డి, కావటి మహేష్, మామిడి చెన్నారెడ్డి, నిమ్మల సతీష్, మల్లెపూల మల్లయ్య, ఏనుగు అంజిరెడ్డి, బెజ్జరబోయిన సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మిక సంఘం అధ్యక్ష,కార్యదర్శులుగా కూనూరు మల్లేశం,ఎర్ర రవీందర్ ఎన్నిక

రామన్నపేట, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త:





గీతా కార్మిక సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా కూనూరు మల్లేశం, ఎర్ర రవీందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రామన్నపేట మండల కల్లుగీత కార్మిక సంఘం మూడో మహాసభ రెండవ రోజైనా సోమవారం బోగారం గ్రామంలో బావండ్లపల్లి బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు . ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు, జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణయ్య హాజరై నూతన కమిటీ ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా బావండ్లపల్లి బాలరాజు, అధ్యక్షులుగా అలాగే ఉపాధ్యక్షులుగా తాళ్లపల్లి జితేందర్, ఎర్ర కాటమయ్య, కోశాధికారిగా మునికుంట్ల లెనిన్, సహాయ కార్యదర్శులుగా తూర్పునూరు శ్రీనివాస్, తాటిపాముల నవీన్, గుండాల ప్రసాద్, సోషల్ కమిటీ కన్వీనర్లుగా బైరు రామకృష్ణ, ఆకటి శ్రీను,కమిటీ సభ్యులుగా పబ్బతి ఆంజనేయులు, గంగాదేవి అంజయ్య, కొమ్మగాని అశోక్, పల్సం కనకయ్య, బొడిగే సుదర్శన్, పులిపలుపుల వీరస్వామి, సుర్వి సత్యం, కూనూరి గణేష్, సుర్వి నవీన్, కమ్మంపాటి శ్రీకాంత్, నాతి రమేష్, పబ్బతి జహంగీర్, పబ్బు గంగాధర్, అంతటి నరసింహ, బైరు రమేష్, నోముల శివ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు కూనూరు మల్లేశం, ఎర్ర రవీందర్ లు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మిక కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్‌ గ్రేషియా ఇవ్వాలని, ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి కేటాయించాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి సొసైటీ సభ్యునికి 4000 రూపాయలు పెన్షన్ పెంచి ఇవ్వాలని, గీత కార్మికుల వృత్తిని దెబ్బతీస్తున్న బెల్టు షాపులను అరికట్టాలని డిమాండ్ చేశారు.

## అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలి

బీబీనగర్, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త:



సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి 9 ఏళ్ల క్రితం కొండమడుగు గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు కరెంటు, నీళ్లు, డ్రైనేజీ తదితర మౌళిక సదుపాయాలను కల్పించాలని, ఎమ్మెల్యే మాటలకే పరిమితం కాకుండా పనులు చేపట్టుటకు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం కొండమడుగు గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద కంప చెట్లు తొలగించే తాళాలు లేని నాలుగు నాలుగిండ్లు స్వాధీనం చేసుకొని ప్రతి ఇంటికి ఎర్రజెండా కట్టి నిరసన తెలిపారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన 30 మంది లబ్ధిదారుల లిస్టు పారదర్శకంగా ఉండాలని, అర్హులైన నిరుపేదలకు మాత్రమే కేటాయించాలని అన్నారు. గ్రామసభలో పేదల సమక్షంలో లిస్ట్ ఫైనల్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ సభలో దరఖాస్తు పెట్టుకున్న మిగతా 100 మందికి పైగా ఉన్న నిరుపేదలకు గ్రామంలోని సర్వేనెం. 120 లోని 7 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండ్ల స్థలాలకు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ సీనియర్ నాయకులు ఎరుకలి బిక్షపతి, శివగళ్ల పాండు, సుధ అరుణ జ్యోతి, మీసాల వరలక్ష్మి, చొప్పరి లావణ్య, మందమంగమ్మ, పాశం బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.